

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-12-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 318, పేజీలు : 10+4 వెల : 8.00



నందకుమార్ మళ్లీ పోలీసు కస్టడీకి 3లో

గుజరాత్ ఫలితాలపై బిజెపిలో అసమ్మతి 5లో


## ఇడి నోటీసులపై 'స్టే'కు యత్నం

### డ్రగ్స్ కేసుతో తనకు సంబంధం లేదని సిఎం కెసిఆర్‌కు విన్నవించిన రోహిత్ రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు 17:** డ్రగ్స్ కేసుకు సంబంధించి ఈడీ నుంచి నోటీసులు అందుకున్న టిఆర్ఎస్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి శనివారంనాడు ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును కలిసినట్లు సమాచారం. తనను కావాలనే ఇందులో ఇరికించారని సిఎంకు తెలియజేసినట్లు తెలిసింది. డ్రగ్స్ కేసు ఎఫ్ఐఆర్‌లో తన పేరు ఎక్కడా లేదని, కర్ణాటక పోలీసుల నుంచి కూడా తనకు ఎలాంటి నోటీసులు రాలేదని తెలిపారు. ఈ కేసు నుంచి బయటపడేందుకు సిఎం కెసిఆర్ సహాయం కోరినట్లు తెలిసింది.

ఎమ్మెల్యేల కొనుగోలు కేసు వ్యవహారంలో కీలకంగా వ్యవహరించి... ట్రాప్ చేసి బిజెపిని ఇరుకున పెట్టిన రోహిత్‌రెడ్డికి కర్ణాటక డ్రగ్స్ కేసులో రెండు రోజుల కిందట ఈడీ నోటీసులు జారీ చేసింది. తనకు వచ్చిన ఈడీ నోటీసుల విషయాన్ని రోహిత్‌రెడ్డి సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లినట్లుగా తెలుస్తోంది.

సిఎం కెసిఆర్ కూడా రోహిత్‌రెడ్డికి ఇచ్చిన ఈడీ నోటీసులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లుగా తెలుస్తోంది. శుక్రవారం ఢిల్లీ నుంచి వచ్చిన సిఎం కెసిఆర్ శనివారం రోహిత్‌రెడ్డికి సమయం ఇచ్చారు. ప్రగతి భవన్ నుంచే ఆ నోటీసుల విషయంలో న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపినట్లుగా తెలుస్తోంది.

ఈడీ ఎదుట హాజరు కావాలా.. చట్ట విరుద్ధంగా నోటీసులు ఉన్నాయన్న కారణంగా హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోవాలా అన్న అంశంపై ప్రస్తుతం రోహిత్‌రెడ్డి న్యాయనిపుణులతో సంప్ర దింపులు జరుపుతున్నట్లుగా తెలుస్తోంది. అంతకు ముందు చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని తనపై ఆరోపణలు చేస్తున్న బండి సంజయ్‌పై మండిపడ్డారు.

## అసలు.. వలస.. సలసల

# అధిష్ఠానంతో తాడో, పేడో!

### 'ఒరిజినల్' కాంగ్రెస్ నేతల నిర్ణయం

### భట్టి నివాసంలో సీనియర్ల భేటీ

### ఢిల్లీకి రావాలని అధిష్ఠానం పిలుపు

### సీనియర్లకు వెంకట్‌రెడ్డి మద్దతు

### కమిటీల్లో సామాజిక న్యాయం

### పాటించామని రేవంత్ వర్గం కౌంటర్



శనివారం మీడియాతో భట్టి. చిత్రంలో దామోదర, మధుయాష్కీ, కోదండరెడ్డి తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు17:** తెలంగాణ కాంగ్రెస్‌లో విభేధాలు తారా స్థాయికి చేరాయి. నివురుగప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి లావలా పెల్లుబుకుతోంది. ఇటీవల వేసిన పిసిసి జంబో కమిటీలు అసంతృప్తిని తీవ్రతరం చేశాయి. దీంతో రాష్ట్ర కాంగ్రెస్ నేతలు రెండుగాచీలిపోయారు. ఒరిజినల్(అసలు) కాంగ్రెస్‌నేతలు, వలస కాంగ్రెస్ అన్న స్థాయికి నేతల మధ్య విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో తాజా పరిస్థితులు చూస్తుంటే తిరుగుబాటు గ్రూప్ సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. తాము ఒరిజినల్ కాంగ్రెస్ నేతలం అంటూ శనివారం సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క నివాసంలో భేటి అయ్యారు. మూడు గంటలకుపైగా ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై సీనియర్ నేతలు చర్చించారు. అసంతృప్తివాదులంతా ఏకమై కమిటీలు వేయడంలో జరిగిన అన్యాయాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లాలని యోచిస్తున్నారు. వారంతా రేవంత్‌ను బాయ్‌కాట్ చేయాలని నిర్ణయించారు. 'సేవ్ కాంగ్రెస్' నినాదంతో ముందుకు వెళ్లనున్నట్లు కమిటీలపై అసంతృప్తివాదులు వెల్లడించారు. ఈ సమావేశంలో ≫7

## కొన్నిటిపై జిఎస్‌టి మినహాయించండి

### చిన్ననీటి వనరుల మరమ్మతు, పిడిఎస్ సంబంధిత సేవలు, బీడీ ఆకులపై పన్ను వద్దు..

### జిఎస్‌టి మండలి సమావేశంలో ఆర్థిక మంత్రి హరీష్‌రావు

### ఫిట్‌మెంట్ కమిటీకి సిఫారసు చేసిన మండలి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు 17:** చిన్ననీటి వనరుల నిర్వహణ, మరమ్మతుల పనులతో పాటు పేదలకు అందించే సేవలైన ప్రజా పంపిణీ వ్యవస్థ కస్టమ్ మిల్లింగ్,రవాణా సేవలను జీఎస్టీ నుంచి మినహాయించాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు 48వ జీఎస్టీ మండలి సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం పలు అంశాలను ప్రతిపాదించింది. శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జీఎస్టీ కౌన్సిల్ సమావేశం వర్చువల్ విధానంలో జరిగింది. రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, వాణిజ్యపన్నుల శాఖ కమిషనర్ నీతూ ప్రసాద్, వాణిజ్య శాఖ అధికారులు బిఆర్కేఆర్ భవన్ నుంచి సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున పలు విజ్ఞప్తులను కౌన్సిల్‌దృష్టికి తీసుకొచ్చారు. జీఎస్టీ నుంచి మినహాయింపులు ఇవ్వాలని కోరారు.

తెలంగాణలో మైనర్ ఇరిగేషన్ కింద 46వేల జలాశయాలు ఉన్నాయని తెలిపారు. వీటి ద్వారా 25లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని మంత్రి హరీశ్‌రావు కోరారు. ప్రతి ఏడాది నీటి నిర్వహణ చేయడం ఎంతో ముఖ్యం, ఈ పనులు తెలంగాణ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చేస్తున్నదన్నారు. నీటి నిర్వహణ, మరమ్మతుల పనులను జీఎస్టీ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆయన కేంద్రాన్ని డిమాండ్ చేశారు. పిడిఎస్(ప్రజాపంపిణీ వ్యవస్థ) సంబంధిత సేవలైన కస్టమ్ మిల్లింగ్, ట్రాన్స్‌పోర్ట్ సేవలపై జీఎస్టీతో రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడుతుందని... పేదలకు అందించే ఈ సేవలపై జీఎస్టీని మినహాయించాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి డిమాండ్ చేశారు.. బీడీ ఆకుపై పన్ను వేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని, గిరిజన, పేద, మారుమూల ప్రాంతాలకు ≫2

## నెరవేరుతున్న త్రీడీ మంత్రం

### పలు జిల్లాల్లో ఐటీ హాబ్‌లు: మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 17:** ఐటీ,ఐటీ అనుబంధ రంగాలను ద్వితీయ శ్రేణి పట్టణాలకు విస్తరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలు వాస్తవరూపం దాలుస్తున్నాయని ఐటీశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. వరంగల్, ఖమ్మం,కరీంనగర్‌లలో ఐటీ హబ్‌లు విజయవంతంగా పనిచేస్తున్నాయని, ఇతర ప్రాంతాల్లోని ఐటీ టవర్ల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని ఆయన శనివారంనాడు ట్వీట్ ద్వారా పేర్కొన్నారు. నిజామాబాద్, మహబూబ్‌నగర్ ఐటీ హబ్‌లు దాదాపు సిద్ధంగా ఉన్నాయని,త్వరలో ప్రారంభిస్తామని కెటిఆర్ పేర్కొన్నారు. ఆ తర్వాత సిద్దిపేట ఐటీ హబ్ ప్రారంభమవుతుందని, నల్లగొండ ఐటీ హబ్ నిర్మాణం కూడా మరో నాలుగైదు నెలల్లో పూర్తవుతుందని తెలిపారు. ఐటీ హబ్‌ల పూర్తి కోసం నిరంతరం కృషిచేస్తున్న ఆయా జిల్లాల ప్రజాప్రతినిధులనుఆయన అభినందించారు. ఐటీ, ≫2

## అర్ధరాత్రి సజీవదహనం

### ఇద్దరు చిన్నారులు సహా ఆరు నిండు ప్రాణాలు బలి

### చుట్టపుచూపుగా వచ్చి తల్లి, పిల్లలు మృత్యువాత

### వివాహేతర సంబంధమే ఘటనకు కారణం?

### దర్యాప్తు జరుపుతున్న పోలీసులు



దగ్ధమైన ఇల్లు

**ప్రభాతవార్త, ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో:** వివాహేతర సంబంధం కారణంగా ఆరు నిండు ప్రాణాలు సజీవ దహనం అయ్యాయి. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మందమర్రి మండలం గుడిపల్లిలోని వెంకటాపూర్‌లో నివాసముంటున్న మాను శివయ్య(50), అతని భార్య రాజ్యలక్ష్మి పద్మ(45),ఆర్కే5 గనిలో మైనింగ్ సర్దార్‌గా పని చేస్తున్న శనిగారపు శాంతయ్య, పద్మ అక్క కూతురు మౌనిక(25), మౌనిక ఇద్దరు కుమార్తెలు ప్రశాంతి (4), హిమబిందు (1), మంటల్లో చిక్కుకొని అక్కడికక్కడే సజీవ దహనమయ్యారు. శివయ్య భార్య పద్మకు, సింగరేణి కార్మికుడు శనిగారపు శాంతయ్యకు గత కొంత కాలంగా వివాహేతర సంబంధం ఉన్నట్లు స్థానికులుతెలిపారు. వారు ముగ్గురు కొంతకాలం ≫2



## చిక్కిన చిరుత

### హెటిరో పరిశ్రమలో కలకలం

### బోనులోపెట్టిన ఫారెస్ట్ అధికారులు

**జిన్నారం, డిసెంబరు 17, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామిక వాడలో గత కొద్దిరోజులుగా పులి సంచరిస్తుందన్న వార్తతో పారిశ్రామిక ప్రజలు, కార్మికులు భయాందోళన నడుమ బిక్కుబిక్కుమంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఎప్పుడు ఎటువైపు నుండి పులి దాడి చేస్తుందన్న భయాలతో ఉన్నారు. కాగా గతంలో హేటిరో పరిశ్రమలో ఒకమారు చిరుతపులి ప్రత్యక్ష్యమై అందరినీ హడలెత్తిచ్చింది. సేమ్ టు సేమ్ మరోసారి అదే పరిశ్రమలలోని చిరుత పులి కనిపించడంతో మరోసారి పారిశ్రామిక వాడ ప్రజలు భయాందోళన వ్యక్తం చేశారు. శనివారం తెల్లవారు జామున పరిశ్రమ ≫2

## బిల్కిస్ బానో రివ్యూ పిటిషన్ కొట్టివేత

**న్యూఢిల్లీ, డిసెంబరు 17 :** 2002 గుజరాత్ అల్లర్లలో సామూహిక అత్యాచారానికి గురైన బిల్కిస్‌బానో రివ్యూ పిటిషన్ ఒకదానిని సుప్రీంకోర్టు కొట్టి వేసింది. తనపై దారుణానికి పాల్పడిన నిందితులను శిక్ష పూర్తి కాకముందే విడుదల చేయడాన్ని ప్రశ్నిస్తూ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ సమాచారాన్ని బిల్కిస్ బానో తరఫు న్యాయవాదికి కోర్టు తెలియజేసింది. ఈ కేసులోని 11మంది దోషులను 1992 నాటి ≫2

### అమ్మాయిలపై అఘాయిత్యాలు జరిగితే..

## మేనేజ్‌మెంట్లపై కేసులు





ఎడిసి సమావేశంలో సిపి ఆనంద్

### కాలేజీలలో ఇక ఎడిసిలు తప్పనిసరి... త్వరలో పాఠశాలల్లోనూ వాటి విస్తరణ: కొత్వాల్ ఆనంద్

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** జంటనగరాలలోని అన్ని కాలేజీలలో ఇక ముందు తప్పనిసరిగా యాంటి డ్రగ్ కమిటీలు (ఎడిసి) వుండాల్సిందేనని సిటీ కొత్వాల్ ఆనంద్ అన్నారు. త్వరలో వీటిని పాఠశాలలకు కూడా విస్తరించనున్నామని ఆయన తెలిపారు. ఉస్మాయినా యూనివర్శిటీలోని ఠాగూరు ఆడిటోరియంలో తూర్పు మండల పరిధిలో గల 55 కాలేజీల్లో ఏర్పాటైన ఎడిసిలను శనివారం నాడు కమిషనర్ ఆనంద్ లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు సర్కారు నిర్ణయించిందని, ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో ఇందుకోసం ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేసి, మెరుగైన ఫలితాలను సాధించామని చెప్పారు. కాలేజిలలో ఎడిసిలు వుండవలసిన అవశ్యతక వుందని ఆయన అన్నారు. డ్రగ్స్ మాఫియా కాలేజిలను, పాఠశాలను కొంతకాలంగా టార్గెట్‌చేసిందని, మాఫియా ఉచ్చులో అనేక మంది విద్యార్థులు చిక్కుకుని తమ జీవితాలను నాశనం చేసుకుంటుండడం చూస్తున్నామని ఆయన తెలిపారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిలో వుందని, విద్యార్థులు మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా వుండాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలోనే అన్ని కాలేజిలలో ఎడిసిలనుఏర్పాటు చేస్తున్నామని, ఇందులోకాలేజిలకు చెందిన ≫2

## నకిలీ మద్యం భారీగా పట్టివేత



### బెల్ట్ షాపులు, వైన్‌షాపులకు సరఫరా

### మునుగోడు ఎన్నికలకూ అతడే

### విచారణ చేపట్టిన ఆబ్కారీశాఖ

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** హైదరాబాద్ శివార్లలో మరోసారి నకిలీ మద్యం భారీగా పట్టుబడింది. హాయత్‌నగర్, ఇబ్రహీంపట్నం, చౌటుప్పల్‌లో గల బెల్టు దుకాణాలతో పాటు 20కి పైగా మద్యం దుకాణాలలో నకిలీ మద్యం సీసాలు వున్నట్లు అబ్కారీ శాఖ గుర్తించింది. బాలరాజు అనే మద్యంవ్యాపారి ఈ గోల్‌మాల్‌కు సూత్రధారిగా తేలింది. గతంలో ఒకసారి నకిలీ మద్యం అమ్ముతూ దొరికిపోయిన సదరు వ్యాపారి రెండసారి కూడా పట్టుబడడం గమనార్హం. కాగా ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల వేళ ఇదే నకిలీ మద్యం సీసాలను సదరు వ్యాపారి భారీగా పంపిణీ చేసినట్లు అబ్కారీ శాఖ అధికారులు గుర్తించారు. దీనిపై దాడులు ఇంకా జరుగుతున్నాయి. కాగా నకిలీ మద్యం స్థానంలో కల్తీ మద్యం అమ్మకాలు జరిగి వుంటే బిహార్ తరహా దుర్ఘటన వెలుగు చూసి వుండేదని పలువురు ≫7






శనివారం పాటియాలాలో ఎస్ఎఐ పాటియాలా సెంటర్‌ను సందర్శించిన కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

# నెరవేరుతున్న త్రీడీ మంత్రం

ఐటీ అనుబంధ రంగాలకు జిల్లా కేంద్రాలను విస్తరించడం ద్వారా డిజిటైజ్, డీకార్బనైజ్, డీసెంట్రలైజ్ అన్న త్రీడీ మంత్ర నెరవేరుతుందని, ద్వితీయ శ్రేణి నగరాల్లో మెట్రో నగరాలతో పోలిస్తే గ్రామీణ యువతకు ఎక్కువ ఉపాధి అవకాశాలు లభిస్తాయని కెటిఆర్ అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దార్శనికత మేరకు ఐటీ రంగాన్ని రాష్ట్రం నలుమూలలకు విస్తరించేందుకు కృషి చేస్తున్నామని, రాష్ట్రంలోనే రెండో అతి పెద్ద ఐటీ హబ్‌గా మారిన వరంగల్ ఫలితాలే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో అనువైన వాతావరణం,ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించి ప్రపంచ స్థాయి కంపెనీలను ఆకర్శించామని, అదే తరహాలో సదుపాయాలు కల్పిస్తున్న తెలంగాణలోని ద్వితీయ శ్రేణి నగరాలకూ కార్యకలాపాలను విస్తరించాలని ఆయా కంపెనీల అధినేతలకు కెటిఆర్ విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రతిభావంతులైన యువత ద్వితీయశ్రేణి పట్టణాల్లో విద్యను అభ్యసిస్తున్నారని, వరంగల్ నిట్,బాసరలోని ట్రిపుల్ ఐటీలే ఇందుకు ఉదాహరణ అని ఆయన అన్నారు. విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా సిద్ధం చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యల తీసుకుంటోందన్నారు. టీ-హబ్,టీ-వర్క్‌ర్స్,వీ-హబ్ వంటి ప్రాంతాలకు విద్యార్థులను తీసుకెళ్లడం ద్వారా ఆవిష్కరణలపై ఆసక్తి కల్పిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులకు ఆరు నెలల పాటు పరిశ్రమల్లో అప్రెంటీస్‌షిప్ అవకాశాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.



శనివారం దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో అట్ట హాసంగా జరిగిన హెలికాప్టర్ విన్యాసాలు

# చిక్కిన చిరుత

లోని హెచ్‌బ్లాక్‌లో పులి ప్రవేశించిందన్న సమాచారంతో పరిశ్రమ యాజమాన్యం అప్రమత్తమై వెంటనే హెచ్ బ్లాక్ పూర్తిగా దిగ్బంధనం చేసింది. పులి వచ్చిందన్న సమచారాన్ని ఫారెస్ట్ అధికారులతో పాటు జూ అధికారులకు పరిశ్రమ యాజమాన్యం, స్థానిక పోలీసులు సమాచారం అందించారు. వెంటనే రంగంలోకి దిగిన ఫారెస్ట్ అధికారులు చిరుతపులిని పట్టుకునేందుకు మూడు బోన్లు వలలను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు పులిని బంధించేందుకు నానా ప్రయత్రాలు చేశారు. బ్లాక్‌లో తిరుగుతున్న చిరుతపులిని బయటకు రప్పించేందుకు వాటర్ పవర్‌గా కొట్టారు. వాటర్‌తో బయటకు రాగానే పులికి మత్తు సూది ఇవ్వడంతో పులి స్పృహతప్పి అధికారుల చేతికి చిక్కింది. ఎట్టకేలకు చిరుతపులిని బంధించడంతో పారిశ్రామిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కాగా పరిశ్రమలోని కార్మికులను అప్రమత్తం చేసి యాజమాన్యం అధికారుల అండతో పులిని బంధించింది. బంధించిన చిరుతపులిని అధికారులు నగరంలోని జూపార్కు తరలించనున్నట్లు అధికా రులు తెలిపారు. ఈ రెస్క్యూటీంలో సంగారెడ్డి జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీధర్‌రావు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వీరేంద్ర బాబు, అసిస్టెంట్ క్యూరేటర్ నెహ్రు, జూలాజీకల్ అధికారిణి శ్రీదేవి, సరస్వతీ, వెటర్నరీ రిటైర్డ్ డిడి నవీన్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# మినహాయించండి

చెందిన ప్రజలు ముఖ్యంగా మహిళలు ఎంతో మంది బీడీలు తయారీచేస్తూ ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే కేంద్రం బీడీలపై వేసిన 28శాతం జిఎస్టీని తీవ్రంగా వ్యతిరేకించామని ఆయన గుర్తుచేశారు. బీడీ ముడిసరుకు ఆయన ఆకులపై ఇప్పుడు 18శాతం జిఎస్టీ వేయడంతో పేదలు, గిరిజనుల ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. టాక్స్ ఇన్ వాయిస్ రూల్స్ సవరణ ప్రతిపాదనలను స్వాగతించిన హరీశ్‌రావు అందుకుసంబంధించిన కొన్ని సంశయాలను కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించారు. టెలికాం సేవలకు సంబంధించి, ట్రాయ్ రూల్స్ వల్ల వినియోగదారుల చిరునామా,పిన్ నెంబర్ పేటీఎం,మోబిక్విక్,బిల్ డెస్క్ తదితర ఆన్‌లైన్ వ్యాపార సంస్థల వద్ద ఉండే అవకాశం లేదని, దీంతో వినియోగదారులు ఉన్న రాష్ట్రాల ఆదాయం ఇతర రాష్ట్రాలకు వెళ్తుందని వివరించారు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని ప్రతిపాదనల్లో మార్పులు చేయాలని కోరారు. చిన్న నీటిపారుదల,పిడీఎస్ సంబంధిత సేవలైన కస్టమ్ మిల్లింగ్,రవాణా, బీడీ ఆకులపై జిఎస్టీ మినహాయింపులు ఇవ్వాలన్న తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తులను మండలి పూర్తి పరిశీలన నిమిత్తం ఫిట్‌మెంట్ కమిటీకి సిఫార్సు చేసింది. టాక్స్ ఇన్ వాయిస్ రూల్స్ సవరణ అంశంపై తెలంగాణ ప్రభుత్వం లేవనెత్తిన అంశాలను పరిష్కరిస్తామని కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శ తెలిపారు. ఇటీవల కేంద్రం పాల దగ్గర నుంచి నిత్యావసర వస్తువులపై జిఎస్టీ పెంచిన సంగతి తెలిసిందే, దీనిపై దేశ వ్యాప్తంగా వ్యతిరేకత వచ్చింది. రాష్ట్ర నేతలు సైతం దీనిని వ్యతిరేకించారు. దీనిపై బిజెపి నేతలు స్పందిస్తూ జిఎస్టీ సమావేశంలో తెలంగాణ మంత్రి సైతం ఉంటారని, అప్పుడు నోరు విప్పలేదని విమర్శలు చేశారు.

# కేంద్ర మంత్రిపై లోక్‌సభలో సభాహక్కుల ఉల్లంఘన తీర్మానం పెట్టాలి

## కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ పెద్ద అబద్ధం చెప్పారు: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు 17:** కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయపై తెలంగాణ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శనాస్త్రాలు సంధించారు. మన్సుఖ్ మాండవీయ పెద్ద అబద్ధం చెప్పాలరని కెటిఆర్ ఆరోపించారు. బల్క్‌డ్రగ్ పార్కును ఏపీకి కేటాయిస్తున్నట్లు లిఖితపూర్వకంగా చెప్పారని,తెలంగాణకు కేటాయించినట్లుగా నోటిమాటగా చెప్పారని విమర్శించారు. తద్వారా తెలంగాణ గుండెకు గాయం చేశారని తెలిపారు. అంతేగాక, మన్సుఖ్ మాండవీయ తన అబద్దాలతో పార్లమెంట్‌ను కూడా తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. బల్క్ డ్రగ్ పార్కు ఇవ్వకుండా తీరని అన్యాయం చేశారని, తెలంగాణ ప్రజలకు ఆయన క్షమాపణలు చెప్పాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. బిజెపికి జాతి ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని విమర్శించారు. దేశంలో మూడు బల్క్‌డ్రగ్ పార్కులు ఏర్పాటు చేసేందుకు కేంద్రం నిర్ణయించగా.,, తెలంగాణ,గుజరాత్,హిమాచల్‌ప్రదేశ్‌లలో వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు మన్సుఖ్ మాండవీయ పార్లమెంట్‌లో మౌఖికంగా తెలియజేశారు. కానీ లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాచారంలో మాత్రం బల్క్ డ్రగ్ పార్కులను ఏపీ,హిమాచల్‌ప్రదేశ్,గుజరాత్‌లకు కేటాయించినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే కెటిఆర్ పైవిధంగా స్పందించారు.

# చైనా పే చర్చ ఎప్పుడు?

## ప్రధాని మోడీకి ఖర్గే ప్రశ్న

**న్యూఢిల్లీ:** వాస్తవాధీన రేఖ వద్ద మరోసారి ఉద్రిక్తతలు తలెత్తిన నేపథ్యంలో 'చైనా పే చర్చ' ఎప్పుడు నిర్వహిస్తారంటూ ప్రధానిమోడీని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. 'డోక్లాం ప్రాంతంలో జంపేరీ పర్వత శ్రేణి వరకు చైనా నిర్మాణాలుచేపట్టింది. ఈశాన్య రాష్ట్రాలకు ముఖ ద్వారంగా నిలిచే సిలిగురి కారిడార్‌కు అది ముప్పుగా పరిణమించింది. మన జాతీయ భద్రతకు అత్యంత ఆందోళన కలిగించే అంశం ఇది. నరేంద్రమోడీజీ.. 'చైనా పే చర్చ' ఎప్పుడు అని ఖర్గే తాజాగా శనివారం ట్వీట్ చేశారు. డ్రాగన్ యుద్ధానికి సన్నద్ధమవుతుంటే మోడీ ప్రభుత్వం నిద్ర పోతోందని కాంగ్రెస్ అగ్రనేత శుక్రవారం ఆరోపించిన విషయం తెలిసిందే.

# రివ్యూ పిటిషన్ కొట్టివేత

రెమిషన్ పాలసీమేరకు విడుదల చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని గుజరాత్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఈ ఏడాది మే నెలలో అనుమతి ఇచ్చింది. సుప్రీంకోర్టు అనుమతి వల్లే గుజరాత్ ప్రభుత్వం దోషుల విడుదలకు నిర్ణయం తీసుకున్నందున బిల్కిస్‌బానో రివ్యూ పిటిషన్ వేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన అనుమతి విషయంలో వేసిన రివ్యూ పిటిషన్‌ను కొట్టివేసింది. అయితే, ఇదే అంశంలో గుజరాత్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడానికి గల చట్టబద్ధతను ప్రశ్నిస్తూ బిల్కిస్‌బానో సుప్రీంకోర్టులో వేసిన మరో పిటిషన్‌పై ఇంకా విచారించాల్సి ఉంది.

ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... 2002లో గోద్రా రైలును తగులబెట్టిన అనంతరం గుజరాత్‌లో అల్లర్లు చెలరేగాయి. ఆ సమయంలో బిల్కిస్‌బానో వయసు 21 ఏళ్లు. ఐదు నెలల గర్భవతి. ఆమె కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. చనిపోయినవారిలో బిల్కిస్ మూడేళ్ల కూతురు కూడా ఉంది. బిల్కిస్‌పై గ్యాంగ్ రేప్ జరిగింది. ఈ సంఘటన జరిగినపుడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రస్తుత ప్రధాని మోడీ ఉన్నారన్నది గమనార్హం. ఈ కేసులో 11మందికి సిబిఐ ప్రత్యేక కోర్టు 2008, జనవరి 21న జీవితఖైదు విధించింది. ఆ తీర్పును బాంబే హైకోర్టు సమర్థించింది. దోషులు 15 ఏళ్ల జైలులో గడిపారు. వారిలో ఒకడు తనను విడుదల చేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. అతడి విజ్ఞప్తిని పరిశీలించాలని గుజరాత్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీనిపై గుజరాత్ ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కేసులో దోషులందరికీ రెమిషన్ మంజూరు చేయాలని కమిటీ సిఫారసు చేసింది. ఆ సిఫారసును సుప్రీంకోర్టుకు సమర్పించగా.. దోషులకు 1992నాటి రెమిషన్ పాలసీని అమలు చేయడానికి గుజరాత్ ప్రభుత్వానికి అనుమతి ఇచ్చింది. దాంతో, ఈ ఏడాది ఆగస్టు 15న గుజరాత్ ప్రభుత్వం దోషులను విడుదల చేసింది. దోషుల విడుదలను కాంగ్రెస్‌సహా పలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాయి.

## వారం - వర్జ్యం

**18-12-2022 ఆదివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి మూల
దశమి రా.10-34; చిత్త పూర్తి
వర్జ్యం మ.02-27 ల 04-04
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:17/12/22

DAY - SINGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 236164
2nd Prize Rs.7000/- 15160
3rd Prize Rs.3500/-
00802 00908 13681 16372 34142
41187 56137 76564 80048 89062
4th Prize Rs.200/-
1378 1913 2063 2335 3204 5561 7970
8749 8874 9164
5th Prize Rs.100/-
0491 2145 2419 2536 2935 3049 7210
8000 8563 9367
6th Prize Rs.50/-
0169 1237 2908 3939 5455 6901 8768
0295 1328 2931 4089 5492 6982 8936
0460 1472 2988 4106 5517 7160 9359
0488 1544 3005 4244 5597 7199 9503
0539 1619 3109 4268 5741 7294 9539
0574 1676 3153 4524 5793 7349 9578
0652 1887 3164 4550 5837 7447 9620
0701 1903 3185 4868 5955 7793 9673
0734 1992 3212 4918 5991 7796 9898
0783 2001 3216 4993 6016 7931 9994
0799 2030 3223 5026 6153 8104
1020 2107 3276 5128 6160 8391
1129 2364 3312 5216 6632 8459
1165 2756 3673 5331 6679 8732
1202 2759 3726 5446 6755 8747

DAY - KUIL SERIES Dr No:165
1st Prize Rs.100000/- 886842
2nd Prize Rs.7000/- 78539
3rd Prize Rs.3500/-
12825 12915 32130 42566 50735
58135 79797 85821 86740 90520
4th Prize Rs.200/-
0923 1528 1602 2980 3435 3682 4183
4753 6245 6730
5th Prize Rs.100/-
0041 0322 1207 1442 2736 4496 4706
4807 5357 9509
6th Prize Rs.50/-
0407 1866 3413 4654 5989 7505 9174
0449 1958 3669 4722 6123 7583 9519
0599 1969 3766 4875 6171 7589 9595
0682 2174 3790 4931 6233 7590 9611
0718 2190 4045 5016 6257 7608 9619
0719 2250 4152 5050 6393 7892 9632
0732 2622 4198 5118 6463 7999 9699
0897 2679 4204 5206 6508 8008 9708
1134 2735 4240 5246 6779 8121 9907
1279 2813 4301 5358 6831 8275 9977
1403 3201 4379 5599 6935 8562
1489 3233 4457 5610 7017 8625
1525 3303 4471 5636 7332 9031
1553 3327 4487 5710 7361 9033
1784 3329 4527 5854 7473 9165

**ROSA DEER DIAMOND SATURDAY**
DrawDate on:17/12/22

DAY - ROSA SERIES Dr No:165
1st Prize Rs.100000/- 313798
2nd Prize Rs.7000/- 03799
3rd Prize Rs.3500/-
08833 24948 30440 42172 44142
54479 61247 65581 86055 95877
4th Prize Rs.200/-
2039 2230 3203 4802 5129 5546 6615
7415 9124 9930
5th Prize Rs.100/-
2060 2499 2558 3253 4390 6374 6806
6856 6939 7127
6th Prize Rs.50/-
0086 1442 2613 3860 5450 7156 9044
0157 1565 2659 3890 5534 7229 9244
0164 1571 3057 4052 5626 7829 9282
0389 1632 3098 4056 5729 7933 9319
0577 1715 3110 4378 5930 8041 9327
0612 1899 3234 4511 5983 8245 9526
0775 1952 3236 4567 6117 8322 9551
0866 1977 3275 4585 6156 8349 9617
1059 1986 3435 4666 6372 8428 9733
1167 2040 3483 4758 6501 8478 9834
1238 2093 3501 4916 6561 8654
1261 2206 3651 5091 6720 8703
1269 2208 3725 5252 6972 8704
1329 2344 3787 5297 7045 8896
1337 2353 3841 5435 7142 8901

DAY - DEER SERIES Dr No:165
1st Prize Rs.100000/- 783675
2nd Prize Rs.7000/- 48813
3rd Prize Rs.3500/-
06615 11561 23154 26444 34886
38935 62662 70821 90040 94549
4th Prize Rs.200/-
0187 0958 1102 1397 1870 2054 4408
4852 9065 9531
5th Prize Rs.100/-
1580 3673 3911 4434 6053 6493 7532
8859 9365 9720
6th Prize Rs.50/-
0049 1314 2062 3276 5071 7253 8818
0136 1377 2132 3434 5443 7256 8957
0357 1389 2310 3542 5835 7357 9140
0369 1564 2351 3823 5966 7358 9400
0490 1628 2386 3893 6001 7396 9517
0521 1683 2463 4005 6294 7398 9750
0696 1718 2599 4061 6453 7694 9776
0724 1732 2633 4097 6650 8200 9847
0817 1777 2691 4239 6683 8318 9856
0826 1853 2773 4313 6823 8406 9912
0851 1857 2951 4461 6826 8437
0854 1869 3045 4595 6829 8451
0893 1875 3086 4606 6888 8517
0901 1921 3193 4643 7185 8583
1195 1922 3207 4997 7200 8664

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:17/12/22

DAY - THANGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 499527
2nd Prize Rs.7000/- 28401
3rd Prize Rs.3500/-
04031 23761 47050 47720 48196
54479 57515 68480 70190 84322
4th Prize Rs.200/-
0176 0427 2742 3399 3904 5592 6324
6367 6499 8558
5th Prize Rs.100/-
1707 2410 3300 3983 4002 4438 5433
5700 8803 9494
6th Prize Rs.50/-
0175 2061 3184 5003 6599 7778 8577
0265 2069 3193 5156 6702 7792 8701
0355 2094 3284 5191 6713 7816 8735
0718 2217 3366 5240 6731 7826 8861
0788 2283 3486 5389 6841 7851 8898
0947 2334 3697 5541 6861 7864 8916
1161 2533 3816 5565 6903 7947 9369
1240 2604 4167 5756 6911 8148 9426
1337 2810 4297 5841 6933 8167 9619
1391 2841 4354 5861 6937 8229 9822
1416 2923 4498 6024 6976 8282
1579 3023 4580 6101 7239 8328
1831 3028 4725 6306 7345 8390
1878 3117 4745 6371 7524 8392
2031 3164 5000 6543 7728 8459

DAY - VAIRAM SERIES Dr No:24
1st Prize Rs.50000/- 176483
2nd Prize Rs.7000/- 20282
3rd Prize Rs.3500/-
27137 32448 37293 45543 47756
48200 78405 84781 89743 98432
4th Prize Rs.200/-
0634 1043 2461 3755 4706 4802 6749
7801 8596 9477
5th Prize Rs.100/-
1186 1722 2197 6725 7065 7683 8164
8183 8798 8946
6th Prize Rs.50/-
0005 1996 3579 5258 6563 8740 9198
0233 2029 3650 5360 6603 8781 9322
0345 2150 3854 5479 6859 8854 9535
0530 2287 3864 5653 7190 8922 9553
0559 2295 3882 5730 7405 8932 9610
0598 2760 4069 5759 7412 8940 9692
0724 2806 4087 5998 7579 8941 9806
1023 2932 4103 6036 7748 8968 9943
1211 2982 4202 6265 7799 9018 9947
1270 3008 4603 6285 7822 9043 9960
1357 3086 4716 6359 7887 9053
1468 3164 4828 6360 8320 9079
1922 3200 4935 6384 8415 9089
1951 3358 4956 6397 8680 9147
1967 3468 5181 6497 8684 9150

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:17/12/22

DAY - NALLANERAM SERIES Dr No:165
1st Prize Rs.50000/- 178581
2nd Prize Rs.7000/- 16709
3rd Prize Rs.3500/-
20426 33174 36544 56326 62403
71128 78460 91406 93412 98032
4th Prize Rs.200/-
1952 3003 3938 4088 5642 7025 7432
7764 8364 9196
5th Prize Rs.100/-
0039 0225 0619 1869 3252 5098 6626
6643 7357 9407
6th Prize Rs.50/-
0103 0980 2533 4181 5858 7269 9430
0283 0991 2559 4268 6001 7460 9483
0298 1099 2622 4375 6208 7655 9491
0310 1287 2626 4492 6241 7769 9499
0346 1343 2658 4776 6288 7787 9646
0406 1668 2709 4789 6368 7895 9685
0478 1729 2777 4917 6496 8258 9755
0483 1759 3276 4919 6550 8283 9794
0518 1835 3451 4977 6691 8295 9875
0719 1868 3549 5041 6692 8472 9940
0731 1915 3585 5128 6931 8713
0796 1930 3613 5258 6990 8747
0836 2058 3949 5432 7015 8825
0905 2079 4027 5518 7175 9275
0955 2400 4139 5616 7182 9405

DAY - MANI SERIES Dr No:24
1st Prize Rs.50000/- 256843
2nd Prize Rs.7000/- 53785
3rd Prize Rs.3500/-
10444 23634 29863 32407 50903
59187 75131 79293 87021 89165
4th Prize Rs.200/-
1056 2968 5987 6326 6607 6625 6706
9454 9695 9875
5th Prize Rs.100/-
1002 1663 2204 2920 3790 4184 4354
5977 8694 9443
6th Prize Rs.50/-
0292 1594 3048 5278 6429 7968 9106
0323 1598 3139 5280 6431 8147 9208
0412 1718 3290 5354 6575 8263 9239
0418 1807 3292 5398 6637 8297 9365
0489 1981 3338 5464 6702 8307 9578
0496 2018 3354 5523 6744 8340 9589
0564 2191 3383 5551 6768 8516 9760
0634 2230 3473 5569 6797 8543 9851
0662 2249 3483 5663 6844 8603 9916
1099 2251 3541 5729 6967 8822 9999
1138 2487 4148 5847 7089 8854
1292 2507 4398 5993 7226 8905
1320 2696 4455 6238 7271 9056
1417 2851 4981 6343 7366 9094
1561 3042 5073 6408 7419 9098

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:17/12/22

DAY - KUMARAN SERIES Dr No:165
1st Prize Rs.50000/- 934142
2nd Prize Rs.7000/- 45829
3rd Prize Rs.3500/-
03645 25503 25638 32812 41875
42600 58642 68851 69906 82775
4th Prize Rs.200/-
1516 5294 5767 6049 6071 7328 7428
7826 9353 9990
5th Prize Rs.100/-
0651 1958 2307 3626 4337 6220 7142
8700 9294 9508
6th Prize Rs.50/-
0042 1569 3004 4899 6370 7435 9314
0206 1579 3016 4978 6479 7476 9375
0466 1691 3076 5028 6564 7834 9379
0575 1909 3290 5224 6579 7928 9415
0596 1922 3663 5226 6716 8064 9539
0634 1926 3714 5256 6718 8195 9556
0669 1979 3739 5507 6827 8204 9567
0676 2378 3742 5513 6864 8316 9710
0821 2393 3759 5519 6873 8387 9856
0957 2465 3832 5784 6920 8459 9931
0970 2522 3836 6108 7055 8564
1140 2554 4404 6134 7164 8576
1202 2588 4817 6242 7186 8974
1270 2687 4854 6304 7376 8980
1398 2692 4872 6353 7400 9199

DAY - VISHNU SERIES Dr No:165
1st Prize Rs.50000/- 638413
2nd Prize Rs.7000/- 75718
3rd Prize Rs.3500/-
03052 13319 16660 23206 30886
38557 49182 63352 64316 88327
4th Prize Rs.200/-
0378 0678 1005 4744 5197 5954 6126
6739 8638 8912
5th Prize Rs.100/-
0782 4113 4711 6429 7116 7168 7188
7850 9065 9690
6th Prize Rs.50/-
0232 2226 2849 3980 5680 7401 8631
0544 2243 2891 4008 5805 7520 8769
0600 2287 3209 4285 5889 7643 8792
0870 2329 3378 4516 5918 7688 8807
1050 2388 3454 4527 5967 7798 8958
1078 2417 3499 4541 6088 7841 9001
1202 2450 3524 4850 6419 7947 9031
1247 2545 3599 4864 6450 8027 9502
1510 2649 3638 5094 6465 8111 9514
1647 2684 3721 5096 6649 8129 9823
1987 2703 3828 5119 6686 8240
2025 2731 3844 5125 6785 8398
2051 2748 3860 5331 6921 8424
2118 2759 3884 5501 6973 8466
2180 2790 3935 5565 7099 8478

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:17/12/22

SWARNALAXMI SERIES Dr No:165
1st Prize Rs.50000/- 514504
2nd Prize Rs.7000/- 82920
3rd Prize Rs.3500/-
14791 25574 25889 36724 47142
58549 69611 71347 82570 93534
4th Prize Rs.200/-
2826 2828 3017 3343 3478 3903 4267
4623 5964 6973
5th Prize Rs.100/-
0764 0786 0843 1814 5749 6357 8374
9121 9149 9666
6th Prize Rs.50/-
0056 1668 3092 4276 5352 7336 9069
0183 1678 3106 4490 5530 7344 9136
0217 1900 3107 4492 5837 7385 9144
0219 2043 3229 4518 5884 7424 9332
0345 2082 3245 4533 6168 7428 9336
0417 2211 3261 4539 6254 7640 9404
0644 2396 3368 4543 6269 7727 9437
0733 2410 3373 4589 6302 7782 9604
0958 2426 3382 4647 6434 7786 9756
1061 2501 3618 4706 6587 8407 9896
1079 2531 3865 4901 6659 8494
1120 2532 3963 4914 6683 8615
1123 2853 4097 5053 6900 8800
1278 2907 4174 5115 6975 8808
1649 2924 4208 5213 6992 8836

DAY - LION SERIES Dr No:24
1st Prize Rs.50000/- 946369
2nd Prize Rs.7000/- 24952
3rd Prize Rs.3500/-
13418 13992 24556 35624 46925
57664 68935 79628 81385 92151
4th Prize Rs.200/-
0054 0254 4148 5153 6007 6511 7026
7268 8649 9510
5th Prize Rs.100/-
0604 0876 1657 2067 2892 3310 5682
6869 8120 8757
6th Prize Rs.50/-
0018 1360 2703 4207 5370 7264 8844
0078 1398 2780 4215 5429 7501 9000
0089 1471 2956 4272 5565 7581 9222
0503 1513 3178 4373 5626 7835 9223
0593 1587 3201 4594 6045 7870 9285
0628 1618 3291 4623 6353 7948 9369
0649 1709 3474 4838 6488 7961 9558
0680 1710 3483 4972 6548 7984 9727
0803 1781 3533 5099 6581 8114 9733
0873 2036 3614 5141 6686 8231 9762
0922 2266 3659 5172 6716 8260
0927 2335 3688 5249 6780 8301
1158 2351 3749 5273 6832 8426
1214 2553 4000 5313 6983 8544
1260 2592 4133 5360 7200 8810

# అర్ధరాత్రి సజీవదహనం



ఇల్లు దగ్ధమైన ఘటనలో సజీవదహనమైన వ్యక్తులు (ఫైల్)

నుండి కలిసి ఉంటున్నారని, ఆ విషయంలోనే శాంతయ్యకు, అతని కొడుకులు మధ్య జరిగిన గొడవ అగ్ని ప్రమాదానికి దారితీసిందని పేర్కొన్నారు. వారంతా నిద్రిస్తున్న సమయంలో ఇంటి చుట్టూ పెట్రోల్‌పోసి, వారంతా బయటికి రాకుండా గడియ పెట్టి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటికి నిప్పంటించారు.

**అక్రమ సంబంధమే అసలు కారణామా..**

పద్మ, శాంతయ్యకు ఉన్న వివాహేతర సంబంధమే సజీవ దహనానికి అసలు కారణం. శాంతయ్య తన కుటుంబానికి దూరంగా ఉంటూ పద్మతోనే కలిసి ఉంటున్నాడు. తన తండ్రి ఇంటికి రాకపోవడం వల్లనే ఆవేశంతో తన కుమారులే ఈ పని చేసి ఉంటారని అనుమానిస్తున్నారు. శాంతయ్య ఆస్తిలో వాటా కావాలని పద్మ కోర్టుకు సైతం వెళ్లిందని బంధువులు చెప్తున్నారు.

**పదిపదిహేను రోజుల కిందటే హత్యాయత్నం........**

దీనికి సంబందించిన విషయంలో శాంతయ్య కుటుంబ సభ్యులు నిత్యం ఆయనను నిలదీశారు. శాంతయ్య భార్య ఆయన పనిచేస్తున్న గనిపైకి వెళ్లి అక్కడ కూడా గొడవ చేసింది. శాంతయ్యపై కొద్ది రోజుల కిందట హత్యాయత్నం చేయగా, దాని నుంచి కూడా తప్పించుకున్నట్లు సమాచారం. ఇలాంటి సందర్భాల్లో ఆ ఘటన విషయంలో పోలీసులు శాంతయ్య కుటుంబసభ్యులను అనుమానిస్తున్నారు. పద్మపై సైతం దాడి చేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఘటన స్థలంలో ఓఆటోలో కారంపొడి లభించింది.

**ఉద్యోగం, పొలాల కోసం జరిగిన గొడవలే కారణామా...**

సింగరేణిలో మైనింగ్ సర్దార్‌గా పనిచేస్తున్న శాంతయ్య మరో రెండేళ్లలో రిటైర్ కానున్నారు. ఆ ఉద్యోగం పద్మ సంబంధికులకు ఇస్తారని శాంతయ్య కొడుకు భావించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే వారు శాంతయ్యను నిలదీసినట్లు తెలుస్తుంది. శాంతయ్య స్వస్థలం అయినా లక్సెట్టిపేట మండలం ఊత్కూరులో పొలాలు ఉన్నాయి. అవి కుడా తమ పేరిట రాయాలని గొడవ పడినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే శాంతయ్య కుటుంబ సభ్యులే హత్య చేసి ఉంటారని అందరు భావిస్తున్నారు.

**చుట్టను చూపుగా వచ్చి తల్లి, పిల్లల మృత్యువాత..**

కోటపల్లి మండలంలోని కొండంపేట గ్రామానికి చెందిన మౌనిక భర్త గత సంవత్సరం కరోనాతో చనిపోయాడు. తనకు తల్లిదండ్రులు కూడా లేరు. ఈ నేపథ్యంలో కొండంపేటలో నానమ్మ గడ్డం పోసక్క, అన్నయ్య ప్రశాంత్‌లతో కలిసి ఉంటుంది. తన తల్లి సోదరి అయిన పద్మ ఇంటికి తరచూ వస్తూ వెళ్తుండేది. రెండు రోజులు కిందటే మౌనిక సోదరి స్వప్న వద్ద ఎన్టిపిసిలో ఉంది. పద్మ భర్త శివయ్య తన పిన్నికి ఆరోగ్యం బాగొలేందంటూ మౌనికను పద్మ ఇంటికి తీసుకువచ్చాడు. చుట్టం చూపుగా వచ్చిన పద్మతో పాటు ఆమె పిల్లలు ఇద్దరూ ఈ ఘటనలో మృత్యువాత పడ్డారు. దీంతో అటు తల్లిదండ్రులు లేక,భర్త లేకపోడంతో పాటు పద్మతోసహా చిన్నారులు మృత్యువాత పడటంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సంఘటన స్థలానికి మంచిర్యాల డిసిపి అఖిల్ మహజన్, మంచిర్యాల ఎసిపి తిరుపతిరెడ్డి, జైపూర్ ఎసిపి నరేందర్ చేరుకొని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. అనంతరం డీసీపి మాట్లాడుతూ 16 ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేస్తున్నామని, ఫోరెన్సిక్, అగ్నిమాపక, ఎలక్ట్రికల్ తదితర డిపార్ట్‌మెంట్ల అధికారులు వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. మృతుడు శాంతయ్యకు భార్య సుజన, కుమార్తె మౌనిక, ఇద్దరు కుమారులు రాజ్ కుమార్, దీపక్ ఉన్నారు. మృతురాలు పద్మకు కుమారుడు సందీప్,కుమార్తె స్వరూప ఉన్నారు. మంటల్లో కాలిపోయిన శవాలను ఒక్కొక్కటిగా బయటకు తీశారు. హాస్పిటల్‌కి తరలించే పరిస్థితి లేకపోవడంతో అక్కడికక్కడే సంఘటన స్థలంలోనే శవ పంచానామన్ని నిర్వహిస్తామని డాక్టర్లు తెలియజేశారు.

## వార్తాఫలం

**మేషం:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సాహితీ సభల్లో పాల్గొంటారు.

**వృషభం:** కోర్టు వ్యవహారాలు అనుకూలం. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**మిథునం:** ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి. ఓర్పుతో ఉండండి.

**కర్కాటకం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. అన్ని వ్యవహారాల్లో మీదే విజయం.

**సింహం:** ప్రారంభించిన పనులు అర్థాంతంగా వాయిదా పడతాయి. రుణాలు మంజూరు.

**కన్య:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**తుల:** శుభ కార్యాలకు హాజరవుతారు. చిరు వ్యాపారులకు బాగుంటుంది.

**వృశ్చికం:** కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**ధనుస్సు:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. శత్రువులు మిత్రులవుతారు. గృహ యోగం.

**మకరం:** పెట్టుబడులు లభిస్తాయి. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు.

**కుంభం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మీనం:** హోల్ సేల్ వ్యాపారులకు బాగుంటుంది. మిత్రులను కలుసుకుంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మేనేజ్‌మెంట్లపై కేసులు

ఫ్యాకల్టీలు, విద్యార్థులు, హాస్టళ్ల వార్డెన్లు వుండాలని ఆయన అన్నారు. తమ తమ కాలేజీలలో మాదకద్రవ్యాలను నిరోధించేందుకు ఈ ఎడిసిలు కట్టుదిట్టంగా పనిచేయాలని, ఇదే సమయంలో ఎడిసిలు పోలీసులతో సమన్వయంగా వుండాలని ఆయన కోరారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సమావేశాలు, సదస్సులు నిర్వహించాలని, వీటిలో పోలీసులతో పాటు ఆయా ప్రాంతాల ప్రముఖులు వుండేలా చూడాలని ఆయన తెలిపారు. నగరంలో ఇటీవల కాలంలో వెలుగుచూసిన మాదకద్రవ్యాల మాఫియా వ్యవహారంలో అనేక మంది నేరగాళ్లు పట్టుబడ్డారని, ఇందులో దేశ, విదేశాలకు చెందిన వారు కూడా వున్నారని ఆయన తెలిపారు. ఈ క్రమంలో సిటీ పోలీసులు డ్రగ్స్ మాఫియా నెట్ వర్క్‌ను చేధించారని, డార్క్ వెబ్‌సైట్ గుట్టు రట్టు చేశారని, ఇదంతా ఆషామాషీ వ్యవహారం కాదని, ఎంతో కష్టపడితే వచ్చిందని ఆయన తెలిపారు. ఉస్మానియా యూనివర్శిటీకి ఎంతో ఘన చరిత్ర వుందని, ఇక్కడ చదువుకున్న వారు ఎంతో ఉన్నతస్థానాలకు ఎదిగారని ఆయన తెలిపారు. కాలేజిలలో ఎడిసిల ఏర్పాటు పూర్తయిన తరువాత పాఠశాలలో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. దీనివల్ల మాదకద్రవ్యాల మాఫియాకు విద్యార్థులను దూరంగా వుంచాలన్న తమ లక్ష్యం నెరవేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**కాలేజీలు, పాఠశాలల్లో అమ్మాయిలపై అఘాయిత్యాలు జరిగితే యాజమాన్యాలపై చర్యలు**

కాలేజిలు, పాఠశాలల్లో అమ్మాయిలపై అఘాయిత్యాలు జరుగుతున్న ఘటనలపై సర్కారు తీవ్రంగా వ్యవహరించనుందని కొత్వాల్ తెలిపారు. జుబ్లీహిల్స్‌లోని డిఏపి పాఠశాలలో వెలుగుచూసిన అఘాయిత్యం తరువాత ఈ తరహా ఘటనలపై కొత్త చట్టం తేవాలని సర్కారు నిర్ణయించిందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి దారుణాలు కాలేజిలు, పాఠశాలల్లో జరిగితే యాజమాన్యాలను బాధ్యులను చేసేలా కొత్త చట్టం రానున్నదని ఆయన వెల్లడించారు. కొత్త చట్టం వల్ల మెరుగైన ఫలితాలు వుంటాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల ఉప కొత్వాల్ విక్రం సింగ్ మాన్, తూర్పు మండల డిసిపి సునీల్ దత్, టాస్క్‌ఫోర్స్ డిసిపి చక్రవర్తి, కాచిగూడ ఎసిపి ఆకుల శ్రీనివాస్, ఇన్ స్పెక్టర్ రమేష్ నాయక్, ఓయు రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 65.72 కోట్లు
మరణాలు-66.70 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 164
మరణాలు - 1

**తెలంగాణలో**
తాజా కేసులు- 5
మృతులు -0



# టెక్సాస్‌లో భూప్రకంపనలు

## రిక్టర్ స్కేలుపై 5.4 తీవ్రతతో వచ్చిందని వెల్లడి

**టెక్సాస్, డిసెంబరు 17:** అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం పశ్చిమప్రాంతంలో భూకంపం సంభవించింది. రిక్టర్‌స్కేలుపై 5.4 తీవ్రతతో ఈ ప్రకంపనలు వచ్చినట్లు అధికారులు గుర్తించారు. టెక్సాస్‌చరిత్రలోనే అత్యంత తీవ్రమైన భూకంపంగా కూడా నిర్ధారించారు. సరిగ్గా నెలక్రితం ఇదే తీవ్రతతో టెక్సాస్‌లో భూకంపం రావడంతో జనం భయాందోళనలకు గురయ్యారు. పశ్చిమటెక్సాస్‌లోశనివారం సంభవించిన భూకంపకేంద్రం 95 మైళ్ల దూరంలోని మిడ్‌ల్యాండ్‌లో ఉన్నట్లు తేలింది. స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం సాయంత్రం 5.35 గంటలకు ఈ ప్రకంపనలు వచ్చాయి. ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్ట ంజరగలేదని వెల్లడించారు భూకంపం భూమిలోపలి పొరల్లో తొమ్మిది కిలోమీటర్ల లోతున వచ్చిందని అమెరికా భూగర్భసర్వేశాఖ వెల్లడించింది. టెక్సాస్ చరిత్రలోనే ఇది నాలుగో అతి తీవ్ర భూకంపంగా యుఎస్ జియోలాజికల్ సర్వే అధికారులు గుర్తించారు. కొలరాడోలోని యుఎస్జీఎస్ జాతీయ భూకంపసమాచార కేంద్రంలోని జియోఫిజిస్ట్ జనాపర్స్ మాట్లాడుతూ ఏజెన్సీకి అందిన నివేదికలప్రకారం టెక్సాస్‌లోని అమరిల్లో, అబిలీన్‌నుంచి పశ్చిమాన కార్ల్స్‌బాడ్‌వరకూ 1500 మందికిపైగా ప్రజలకు భూకంప ప్రభావం కనిపించింది.

# పైలట్ రోహిత్‌రెడ్డిని అనర్హుడిగా ప్రకటించాలి

## బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు



**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అనర్హుడిగా ప్రకటించాలని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ రావు డిమాం డ్ చేశారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 2009 ఎన్నికల అఫిడవిట్‌లో విద్యార్హత ఒకరకంగా 2018 ఎన్నికల అఫిడవిట్‌లో మరో రకంగా చూపించారని ఆరోపించారు. దీనిపై భారత ఎన్నికల సంఘానికి లిఃతపూర్వకంగా ఫిర్యాదు చేస్తున్నామన్నారు. 2009 అఫిడవిట్‌లో రోహిత్‌రెడ్డి స్వీడన్ యూనివర్సిటీలో బిటెక్ ఎంఎస్ చదవినట్లు చూపించారన్నారు. 2018లో ఇంటర్మీడియట్ చదవినట్లు ఎందుకు చూపారో చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రజలను, తాండూరు వాసులను ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి మోసం చేశారని రఘునందన్ ఆరోపించారన్నారు. 1200 మంది అమరులైన త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం వచ్చిందనే విషయాన్ని రఘునందన్‌రావు గుర్తు చేశారు. ఇతర పార్టీ నుంచి గెలిచి టిఆర్ఎస్ పార్టీలోకి జంప్ అయిన ఎమ్మెల్యే తెలంగాణ గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. నందు, సింహయాజులతో ఎప్పటి నుంచి కాంటాక్ట్ ఉన్నారో రోహత్‌రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. సర్వన్ పల్లి ప్రాజెక్టు రిసార్టు, మొయిన్‌బాద్‌లో ఉన్న భూములు, ఎంఐఎంతో కలిసి విద్యావికాస్ సమితి పేరుతో రూ.200కోట్లు ఆస్తును కబ్జా చేసే ప్రయత్నాలను రఘునందన్‌రావు ప్రస్తావించారు. వీటికి సంబంధించిన నోటీసులకు కూడా రోహిత్‌రెడ్డి సమధానం చెప్పాల్సి ఉంటుందన్నారు.

# జగిత్యాల ఆర్టీసి డిపో పరిశీలించిన ఎండి సజ్జనార్

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ ఆర్టీసీ) జిల్లా కేంద్రం జగిత్యాలలోని కొత్త బస్టాండు, డిపోను ఆ సంస్థ ఎండి సజ్జనార్ పరిశీలించారు. ఆర్టీసీ కార్గో సెంటర్‌ను సందర్శించి కార్యకలపాలను గూర్చి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించి అక్కడ ఉన్న ప్రయాణీకులతో సౌకర్యాలను గూర్చి వివరాలను రాబట్టారు. కండక్టర్లను సైతం పలు వివరాలు, సమస్యలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రయోగాత్మకంగా ఆర్టీసీలో అమలు చేస్తున్న కార్గో, కొరియర్ సేవలు సత్ ఫలితాలు ఇస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా వినూత్న కార్యక్రమాలు, చర్యలను తీసుకుంటామని వెల్లడించారు.

# హైదరాబాద్, రంగారెడ్డి మినహా ఎక్కడ కరోనా కేసులు లేవు

## వ్యాక్సినేషన్ ప్రభావంతోనే సాధ్యమైందంటున్న అధికారులు

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కరోనా కేసులు 10 దాటడం లేదు. గత వారం రోజులుగా 7 కేసులకు మించి నమోదు కావడం లేదు. రాష్ట్రంలో శనివారం కేవలం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో మాత్రమే కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్‌లో 4 కేసులు.. రంగారెడ్డిలో ఒక కేసు నమోదయింది. ఇక శుక్రవారం అయితే కేవలం హైదరాబాద్‌లో మాత్రమే 4 కేసులు నమోదు కాగా మిగిలిన 32 జిల్లాలోలన ఎక్కడా ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. డిసెంబర్ 15న హైదరాబాద్‌లో 3 కేసులు నమోదు కాగా.. మహబూబాబాద్‌లో ఒక కేసు నమోదు అయింది.

గత వారం రోజులుగా రాష్ట్రంలో కేసులు 7 దాటడం లేదు. ప్రధానంగా హైదరాబాద్‌లో మినహా రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదు కావడం లేదు. అక్కడక్కడా.. అడపా దడపా కేసులు నమోదు అవుతున్నాయి తప్ప పెద్దగా కేసులు నమోదు కావడం లేదు. రాష్ట్రంలో కరోనా నిరోధక వ్యాక్సినేషన్ 100 శాతం ఇవ్వడం మూలంగానే కేసులు ఎక్కువగా నమోదు కావడం లేదని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే కరోనా నిరోధక వ్యాక్సినేషన్‌లో డోస్-1, డోస్-2 100 శాతం పూర్తి చేయగా.. 12 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లల్లో దాదాపు 80 శాతానికి మించి టీకా పంపిణీ చేసినట్టు అధికారులు ప్రకటించారు. ఇలా అన్ని రకాల వయస్సుల వారికి కరోనా నిరోధక టీకా వేసిన కారణంగానే కరోనా పాజిటివ్ కేసులు పెద్దగా నమోదు కావడం లేదని అధికారులు చెబుతున్నారు.

# బంగ్లాదేశ్ విముక్తిలో భారత్‌ది పెద్దన్న పాత్ర

- ఆ దేశ చీఫ్ ఆఫ్ ఎయిర్‌స్టాఫ్ షేక్ అబ్దుల్‌హానన్
- దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో అట్టహాసంగా గ్రాడ్యుయేషన్ పెరేడ్
- గర్జించిన సుఖోయ్ ఎంకెఐ

అలరించిన సూర్యకిరణ్ సారంగ్, ఆకాశ గంగ విన్యాసాలు

**హైదరాబాద్ (అల్వాల్), డిసెంబరు 17, ప్రభాతవార్త:** భారతదేశం, బంగ్లాదేశ్ మధ్య రాజకీయ, రక్షణపరంగా బలమైన అనుబంధం ఉందని బంగ్లాదేశ్ చీఫ్ ఆఫ్ ఎయిర్‌స్టాఫ్ షేక్ అబ్దుల్ హానన్ పేర్కొన్నారు. శనివారం నగర శివారు దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమిలో జరిగిన 210వ గ్రాడ్యుయేషన్ పెరేడ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఒక విదేశీ సైనికాధికారి భారతీయ వాయుసేన గ్రాడ్యుయేషన్ పెరేడ్‌కు హాజరై గౌరవవందనం స్వీకరించడం చరిత్రలో ఇదే మొదటిసారి కావడం విశేషం. శనివారం గ్రాడ్యుయేషన్ పెరేడ్ అట్టహాసంగా జరిగింది. శిక్షణ పూర్తి చేసుకున్న 168 మంది యువ అధికారులు జోష్ పెరేడ్‌లో కనిపించింది. వాయుసేనతో పాటుగా ఇండియన్ నేవి నుంచి ఆరురురు, కోస్ట్‌గార్డ్‌కు చెందిన తొమ్మిది మంది వియత్నాం ఎయిర్ ఫోర్స్‌కు చెందిన ఓ అధికారి పెరేడ్‌లో పాలుపంచుకున్నారు. పెరేడ్ సందర్భంగా జరిగిన ఆకాశ విన్యాసాలు అబ్బుర పరిచాయి. అంతకుముందు ముఖ్యఅతిథి చీఫ్ ఆఫ్ ఎయిర్‌స్టాఫ్ బంగ్లాదేశ్ పెరేడ్‌ను పర్యవేక్షించి యువ ఫ్లైయింగ్ అధికారులు నుంచి గౌరవ వందనం అందుకున్నారు.

శిక్షణ పూర్తిచేసిన వారికి వింగ్స్, ఉత్తములుగా నిలిచిన వారికి బహుమతులు అందచేశారు. ఫ్లైయింగ్ ఆఫీసర్ అసుతోష్ నారాయణ్ ఫ్లైయింగ్ విభాగంలో ఉత్తముడిగా నిలిచిన నేపథ్యంలో ఆయన ప్రెసిడెంట్ ఫ్లాగ్‌తోపాటుగా స్వోర్డ్ ఆఫ్ హానర్‌ను అందుకున్నారు. గ్రౌండ్ డ్యూటీనందు ఉత్తముడిగా ఫ్లైయింగ్ ఆఫీసర్ ఆకాన్స్ కర్ప్ నేవిగేషన్ నందు ప్రెసిడెంట్ ఫ్లాగ్‌ను ఫ్లైయింగ్ ఆఫీసర్ షేరల్ మయురేష్‌లు అందుకున్నారు. అనంతరం షేక్ అబ్దుల్ హానన్ మాట్లాడుతూ 1971లో బంగ్లాదేశ్ విముక్తి కోసం భారతదేశం నిర్వహించిన పాత్రను ఆయన వివరించారు. బంగ్లాదేశ్ వాయుసేన భారత గడ్డపై ఊపిరి పోసుకుందనే విషయాన్ని మరువరాదన్నారు. ఆసియా ప్రాంతంలో రెండు దేశాలు కీలకమైన పాత్రను పోషిస్తున్నాయని వివరించారు. సంయుక్త సైనిక విన్యాసాలు ద్వారా విశ్వాసాన్ని పెంపొందించుకుంటున్నాయని తెలిపారు. ఒక విదేశీ ఎయిర్ చీఫ్‌ను ముఖ్య అతిథిగా గ్రాడ్యుయేషన్ పరడ్ పర్యవేక్షణకు ఆహ్వానించడం రెండు దేశాలు మైత్రికి నిదర్శ నమని చెప్పారు. ప్రపంచంలో భారతీయ వాయుసేనకు ప్రత్యేకస్థానం ఉందని కొని యాడారు. శిక్షణ పూర్తి చేసిన అధికారులు వాయుసేన గౌరవ ప్రతిష్టలను ఇనుమడింప చేసే విధంగా విధులు నిర్వహించాలని ఆయన కోరారు.

### అలరించిన ఆకాశ విన్యాసాలు

గ్రాడ్యుయేషన్ పెరేడ్ సందర్భంగా నిర్వహించిన ఆకాశ విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారతీయ వాయుసేనలో అత్యాధుని యుద్ధ విమానాలులో ఒకటిగా ఉన్న సుఖోయ్ ఎంకెఐ ఆకాశ గర్జన అబ్బుర పరిచింది. భారీ విహంగం ఆకాశంలో దూసుకు పోతూ చేసిన విన్యాసాలు అకట్టుకున్నాయి. ప్రపంచ ప్రఖ్యాత గాంచిన సూర్యకిరణ్ ఎయిరోబెటిక్ టీమ్ మరోసారి తన జాదూను ప్రదర్శించింది. తొమ్మిది సూర్యకిరణ్‌లు సారంగ్ హెలికాప్టర్ ఎయిరోబెటిక్ టీమ్ వివిధ ఆకృతులను నీలాకాశంలో ప్రదర్శించాయి. తమ ఎయిర్‌షో ఆఖరిలో ఆకాశంలో హృదయం ఆకారాన్ని సృష్టించడం ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది. పదిహేను వేలు అడుగులు ఎత్తు నుంచి ఆకాశ గంగ పారాట్రూపర్లు నిర్ధేశిత పెరేడ్‌గ్రౌండ్ వద్ద ల్యాండ్ అవ్వడం హైలెట్‌గా చెప్పుకోవచ్చు పిలాట్ హాక్ విమానాలతోపాటుగా చేతక్ హెలికాప్టర్‌లు ప్రదర్శనలో పాలు పంచుకున్నాయి.



వింగ్స్ ప్రదానం చేస్తున్న బంగ్లాదేశ్ చీఫ్ ఆఫ్ ఎయిర్‌స్టాఫ్ షేక్‌అబ్దుల్ వాసన్

# విద్య ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తోన్న బిజెపి

- కేంద్ర బడ్జెట్‌లో విద్యకు 10 శాతం నిధులు కేటాయించాలి
- ఆలిండియా మహాసభలకు సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు
- ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు విపి సాను

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యను ప్రైవేటీ కరణ చేయడానికి కుట్ర చేస్తోందని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) జాతీయ అధ్యక్షులు విపి సాను విమర్శించారు. అందులో భాగంగానే జాతీయ విద్యా విధానం- 2020ని రూపొందించారని మండిపడ్డారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే లక్ష్యంగా ఎస్ఎఫ్ఐ పనిచేస్తోందని తెలిపారు. ఈ నెల 13 నుంచి 16 వరకు హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహాసభలు జరిగిన నేపథ్యంలో మహాసభల ముగింపు అనంతరం శనివారం ఆయన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. మీడియా సమావేశంలో ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, ఉపాధ్యక్షులు తాటికొండ రవి, హైదరాబాద్ నగర కార్యదర్శి అశోక్‌రెడ్డి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. మహాసభల్లో 83 మందితో కేంద్ర కమిటీని, 19 మందితో కార్యదర్శివర్గాన్ని ఎన్నుకున్నట్టు విపి సాను తెలిపారు. మహాసభల్లో 36 అంశాలపై చర్చించి తీర్మానాలు చేసినట్టు చెప్పారు. మేధావులు, ప్రొఫెసర్లు, అధ్యాపకులతో చర్చించి ప్రత్యామ్నాయ విద్యా విధానం ముసాయిదా రూపొందించినట్టు తెలిపారు. ఎన్ఈపీ-2020ని అమలు చేయకుండా ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని అమలు చేయాలని దేశంలో మిలిటెంట్ ఉద్యమాలు చేయాలని మహాసభలో నిర్ణయించినట్టు చెప్పారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కొఠారి కమిషనన సిఫారసుల మేరకు జీడీపీలో 6 శాతం, కేంద్ర బడ్జెట్‌లో 10 శాతం నిధులను విద్యకు కేటాయించాలన్నారు. కానీ మోడీ ప్రభుత్వం మాత్రం జీడీపీలో 2.8 శాతం నిధుల మాత్రమే కేటాయిస్తూ.. కేంద్ర బడ్జెట్‌లో 5 శాతం లోపు బడ్జెట్‌ను విద్యకు కేటాయిస్తోందన్నారు. పాఠశాల విద్యలో డ్రాపౌట్స్ 45 శాతం ఉంటుందన్నారు. అందులో ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన వారే ఎక్కువగా ఉంటారని ఆవేదన వ్యక్తం చేశారు. అందరికీ విద్యను అందించాలంటే ప్రభుత్వ విద్యా సంస్థలు పెరగాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులను కల్పించడంతో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను సైతం భర్తీచేయాలని సాను డిమాండ్ చేశారు. కేంద్రం రద్దు చేసిన మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్‌ను, ప్రాథమక పాఠశాలలోని ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌ను పున రుద్ధరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నైపుణ్యం పెంచడం కోసం.. అలాగే పరిశోధనలకు అవస రమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచడం కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయించాలని విపి సాను డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో 4 రోజులపాటు ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహాసభల నిర్వహణ కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి సాను ధన్యవాదాలు తెలిపారు.

# నేడు నేవీలోకి అధునాతన యుద్ధనౌక

## ఐఎన్ఎస్ మోర్ముగావ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 17 :** స్వదేశీ పరిజ్ఞానంతో రూ పొందిన గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్ యుద్ధనౌక ఐఎన్ఎస్ మోర్ముగావ్ ఆదివారం భారత నావికాదళంలో చేరనున్నది. ఈ యుద్ధ నౌకను ముంబయిలోని నేవల్ డాక్‌యార్డులో జరిగే కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నావికాదళానికి అందిస్తారు. హిందూ మహాసముద్రంలో చైనా కదలికలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ అధునాతన యుద్ధనౌక మన పోరాట సామర్థ్యాన్ని ఇనుమడింపజేయనున్నది. ఐఎన్ఎస్ మోర్ముగావ్‌లో ఆధునిక సెన్సర్లు, రాడార్, ఆయుధ వ్యవస్థలున్నాయి. ఉపరితలం నుంచి ఉపరితలంలోని లక్ష్యాలతోపాటు గగనతలంలోని లక్ష్యాలను ఛేదించగల క్షిపణులను ఈ నౌక మోసుకువెళ్తుంది. ఈ యుద్ధనౌక పొడవు 163 మీట ర్లు, వెడల్పు 17 మీటర్లు, బరువు 7400 టన్నులు. భారత్‌లో నిర్మించిన శక్తివంతమైన యుద్ధనౌకల్లో ఒకటిగా దీనిని భావిస్తున్నారు. విశాఖపట్నం శ్రేణికింద రూపొందించాలని తలపెట్టిన నాలుగు డిస్ట్రాయర్లలో ఇది రెండోది. ముంబయిలోని మజ్గావ్ డాక్ దీనిని నిర్మించింది. ఈ యుద్ధనౌకలో నాలుగు శక్తివంతమైన గ్యాస్ టర్బైన్లున్నాయి. వాటి వల్ల ఈ నౌక 30 నాటికల్ మైళ్లకుపైగా వేగాన్ని అందుకోగలదు. అణు,జీవ,రసాయన దాడుల మధ్య కూడా ఇది పని చేయగలదు. ఇందులోని అధునాతన నిఘా రాడార్.. లక్ష్యానికి సంబంధించిన డేటాను ఆయుధ వ్యవస్థలకు అందిస్తుంది. జలాంతర్గాములను వేటాడే సామర్థ్యం కూడా దీనికి ఉంది. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన రాకెట్, టార్పెడో లాంచర్లు కూడా ఇందులో ఉంటాయి.



# గ్రహాంతర వాసులొచ్చారా?

## ఆధారాలు లభించలేదంటున్న పెంటగాన్ అధికారులు

## అయినా ఉనికిని కొట్టివేయలేం : అమెరికా రక్షణ శాఖ



**వాషింగ్టన్, డిసెంబరు 17:** గ్రహాంతరవాసులు (ఏలియన్లు) భూమిని సందర్శించినట్లు ఇప్పటివరకూ ఎలాంటి ఆధారాలు లభించలేదని అమెరికా రక్షణశాఖ (పెంటగాన్) సీనియర్ అధికారులు ప్రకటించారు. అయితే, గ్రహాంతరవాసుల ఉనికిని కొట్టిపారేయలేమని కూడా వారు అన్నారు. గ్రహాంతర వాసులు ప్రయాణించే వాహనాలుగా భావించే ఫ్లయింగ్ సాసర్లు లేదా యుఎఫ్ఓలకు సంబంధించిన ఘటనలపై రూపొందించిన వందలాది నివేది కలను తాము జల్లెడ పడుతున్నామని వారు తెలిపారు. తమ పరిశోధనా వివరాలను రక్షణ శాఖ అండర్ సెక్రటరీ రోనాల్డ్ మౌల్ట్రీ, ఆల్‌డొమైన్ అనోమలీ రిజల్యూషన్ ఆఫీస్ (ఆరో) డైరెక్టర్ సీన్ కిర్క్‌ప్యాట్రిక్ వెల్లడించారు. తమ మిలిటరీ స్థావరాలు, నిషేధిత గగనతలంపై అనుమానిత వస్తువుల ఉనికిని పసిగట్టడం కోసం ఆరోను ఈ యేడాది జూలైలో పెంటగాన్ ఏర్పాటు చేసింది. ఆరో ఏర్పాటైన తర్వాత నిర్వహించిన మొదటి మీడియా సమావేశం ఇదే. 'గుర్తించని వైమానిక దృగ్విషయాలు' (యుఎపి) అంటూ అమెరికా రక్షణ శాఖ పేర్కొనే 140కిపైగా యుఎఫ్ఓ అనుమానిత ఘటనలను(2004 తర్వాత నమోదైనవి) గతేడాది ఓ నివేదికలో పొందుపర్చింది. ఆ తర్వాత కూడా వందల కేసులు నమోదయ్యా యని కిర్క్‌ప్యాట్రిక్ తెలిపారు. కచ్చితమైన సంఖ్యను త్వరలో వెల్లడిస్తామన్నారు. ఈ యేడాది మే నాటికే ఈ సంఖ్య 400కు చేరుకుందని నేవీ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. 1945ల నాటి నుంచి యుఎఫ్ఓలపై ప్రభుత్వ రికార్డులను పరిశీలించి ఓ నివేదికను రూపొందించాలని అమెరికా కాంగ్రెస్ ఇటీవల సూచించింది.

రెండో ప్రపంచ యుద్ధం(1945) తర్వాత అమెరికాసహా పలు దేశాల్లో తాము గ్రహాంతర వాసుల్ని కలిశామని, వారు ప్రయాణించే వాహనాలను (యుఎఫ్ఓలను) చూశామని పలు వురు వెల్లడించారు. అలాంటి ఘటనలు అమెరికాలోనే ఎక్కువగా నమోదు కావడం గమ నార్హం. అయితే, ఇప్పటివరకూ ఏ ఒక్కరూ గ్రహాంతరవాసుల ఉనికిని స్పష్టంగా నిర్ధారించ లేకపోయారు. కానీ, కోట్లాది గెలాక్సీలు(ఒక్కో గెలాక్సీలో వేలకోట్ల నక్షత్రాలుంటాయి), కోట్లకోట్ల నక్షత్రాలతో కూడిన ఈ మహావిశ్వంలో జీవుల ఉనికి భూమికే పరిమితమని అను కోలేమని ఎందరో మేధావులు, ఖగోళ శాస్త్రవేత్తలు పలు ఊహాగానాలు చేశారు. మానవుల కన్నా తెలివైన జీవులు ఇప్పటికే విశ్వంలోని ఇతర నక్షత్రగ్రహాలపై ఆవిర్భవించి ఉంటారని లెక్కలు వేసి అంచనాలు కట్టారు. అయితే, గ్రహాంతరవాసుల్ని ప్రత్యక్షంగా చూసినట్లు గానీ, వారికి సంబంధించిన ఆధారాల్ని కచ్చితంగా నిర్ధారించినట్లుగానీ ఎలాంటి సమాచా రమూ లేదు. దాంతో, గ్రహాంతరవాసుల ఉనికి ఇంకా ఓ ప్రశ్నగానే మిగిలి ఉంది.

# నందకుమార్‌ను మరోసారి కస్టడీలోకి తీసుకున్న పోలీసులు

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** ఫాంహౌస్ కుట్ర కేసులో అరెస్టయిన తరువాత వరుసగా అనేక కేసులు ఎదుర్కొంటున్న నందకుమార్‌ను బంజారాహిల్స్ పో లీసులు మరోసారి కస్టడీలోకి తీసుకున్నారు. ఫాం హౌస్ కేసుతో పాటు మూడు చీటింగ్ కేసులు ఎదుర్కొంటున్న నందకుమార్‌పై తాజాగా బంజారాహిల్స్‌లో మరో కేసు నమోదవడం తెలిసిందే. ఈ కేసు విచారణ నిమిత్తం కోర్టు అనుమతితో బంజారాహిల్స్ పోలీసులు నందకుమార్‌ను శనివారం నాడు విచారణ నిమిత్తం చంచల్‌గూడ జై లు నుంచి కస్టడీలోకి తీసుకున్నారు. ఆదివారం వరకు ఇతను పోలీసుల కస్టడీలో వుంటాడు. ఈ కేసు విచారణ తరువాత నందకుమార్‌ను పోలీసులు తిరిగి జైలుకు తర లిస్తారు. ఫాం హౌస్ కుట్ర కేసుతో పాటు బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో నమోదైన ఒక చీటింగ్ కేసులో ఇతనికి బెయిలు లభించగా మిగతా కేసుల్లో బెయిలు రాక పోవడంతో ఇంకా జైల్లోనే వుండడం విదితమే.

# దయనీయ స్థితిలోని రైతులకు అందితేనే రైతు బంధుకు అర్థం

## రిటైర్డ్ ఐఏఎస్ అధికారి మురళి

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** దిక్కుతోచని, దయనీయ స్థితిలో ఉన్న రైతులకు అందిస్తేనే రైతు బంధు పథకానికి అర్థం ఉంటుందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ టాలీవుడ్ స్టార్ హీరో అక్కినేని నాగార్జున కూడా రైతు బంధు పథకం వస్తుందని, ఆయనకు డబ్బులు అవసరమా అని ప్రశ్నించారు. వందలాది ఎకరాలు ఉన్న ధనవంతులకు కూడా రైతు బంధు పథకాన్ని వర్తింప చేయడం ఎంత వరకూ కరెక్ట్ అని వ్యాఖ్యానించారు. సినిమా యాక్టర్లు, ప్రవాస భారతీయులు రైతులా అని నిలదీశారు. అత్యంత సంపన్న వర్గాలకు రైతు బంధు పథకాన్ని అమలు చేయడంలో ఆంతర్యం ఏమిటన్నారు వందల ఎకరాలు ఉన్న వారు లక్షల రూపాయలు రెండు సార్లు ప్రభుత్వం నుండి పొందుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో 60 లక్షల మంది రైతులు, 22 లక్ష మంది కౌలు రైతులు ఉన్నారని వివరించారు. రైతు బంధు పెట్టుబడి సాయాన్ని కష్టకాలంలో అప్పుల ఊబిలో కూరుకుపోయిన దయనీయ స్థితిలో ఉన్న రైతులకు అందిస్తే పథకానికి అర్థం ఉంటుందని తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
టెండరు ప్రకటన

1) సూపరింటెండింగ్ ఇంజనీరు (R&B) సర్కిల్, ఖమ్మం వారి నిట్ నెం.28/SEK/2022-23, తేది: 14.12.2022 ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఖమ్మం సర్కిల్‌లో 1 నెం. రోడ్డు పనికి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. 2) టెండరు షెడ్యూళ్లను www.tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోగలరు. స్వీకరణకు చివరి తేది: 23.12.2022న మ.3.30 గం.ల వరకు.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీరు (R&B)
ఖమ్మం సర్కిల్ :: ఖమ్మం

DIPR.No.2717-DP/CL/Advt/1/2022-23, తేది: 17.12.2022


# ఢిల్లీ లిక్కర్ స్కాం.. శరత్‌చంద్రారెడ్డికి బెయిల్ ఇవ్వద్దు

## ఢిల్లీ కోర్టును కోరిన ఇడి

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయిన అరబిందో డైరక్టర్ శరత్‌చంద్రా రెడ్డికి బెయిలు ఇవ్వరాదని ఈడీ అధికారులు ఢిల్లీలోని సిబిఐ ప్రత్యేక కోర్టును కోరారు. ఈ కేసుకు సంబంధించిన వాదనలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా ఈడీ అధికారులు కోర్టుకు అనేక విషయాలను విన్నవించారు. ఈ కేసులో శరత్‌చంద్రా రెడ్డి పాత్ర కీలకంగా వుందని, దీనికి సంబంధించిన అన్ని వివరాలను తాము పరిశీలిస్తున్నామని, ఇది చివరి దశలో వున్నందున ఈ సమయంలో ఆయనకు బెయిలు ఇవ్వడం మంచిది కాదని, ఇది కేసు విచారణపై ప్రభావం చూపుతుందని ఈడీ అధికారులు తెలి పారు. ఈ స్కాంలో ముడుపుల రూపలో వందల కోట్ల రూపాయలు చేతులు మారాయని అధికారులు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. నిపుణుల కమిటీ చేసిన సిఫార్సులకు విరుద్ధంగా ఢిల్లీ సర్కారు నిర్ణయాలు తీసుకుందని వారు కోర్టుకు వివరించారు.

ఈ కేసులో ఇంకా ఛార్జిషీటు దాఖలు చేయలేదని ఈడీ అధికారులు తెలిపారు. దీనిపై వాదనలు విన్న ఢిల్లీ సిబిఐ ప్రత్యేక కోర్టు తదుపరి విచారణను జనవరి ఏడవ తేదీకి వాయిదా వేసింది.

# బాలిక మృతి కేసులో వీడని సస్పెన్స్



బాలిక కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి తదితరులు

**హైదరాబాద్ (తార్నాక), డిసెంబరు 17, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్ ప్రాంతంలోని ఎన్టీఆర్ నగర్‌లో చిన్నారి ఇందు మృతి ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీసింది. మరో వైపు చిన్నారి ఇందు మృతి కేసులో మిస్టరీ వీడలేదు. ఈ ఘటనతో దమ్మాయిగూడలో శనివారం కూడా ఉద్రిక్తతలు కొనసాగాయి. శుక్రవారం స్థానికులు ఆందోళనలు చేయడం, పోలీసుల వాహనంపై దాడికిపాల్పడిన నేపథ్యంలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు దమ్మాయిగూడ చౌరస్తాలో భారీగా పోలీసులు మోహరించారు. ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు చిన్నారి ఇందు అంత్యక్రియలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తసుకున్నారు. భారీ పోలీసుల బందోబస్తు మధ్య చిన్నారి ఇందు అంత్యక్రియలను మధ్నాహ్నం జవహర్‌నగర్ స్మశాన వాటికలో జరిపించారు.

అంతకు ముందు బాలిక తల్లితండ్రులను మంత్రి మల్లారెడ్డి పరామర్శించారు. పాప ఇంటికి చేరుకొని ఇందు తల్లిదండ్రులను కలుసుకొని ధైర్యం చెప్పారు. వారిని ఓదార్చి తక్షణ సాయంగా రూ. 1లక్షా 10 సాయం అందించారు. బాదిత కుటుంబంలోని మరో ఇద్దరు చిన్నారులను గురుకుల పాఠశాలలో చదివిస్తామని మంత్రి హామినిచ్చారు. ఇందు తండ్రికి తన ఆసుపత్రిలో పూర్తివైద్యం అందిస్తామని హామి ఇచ్చారు. సీఎం కేసీఆర్‌తో మాట్లాడి బాధితులకు న్యాయం జరిగేలా చూడటంతో పాటు తాను సొంతంగాను ఆర్థిక సహాయం చేస్తానన్నారు. రాచకొండ సీపీ మహేష్ భగవత్‌తో మాట్లాడి ఘటనపై పారదర్శకంగా విచారణ జరిపిస్తామని మంత్రి బరోసాఇచ్చారు. గంజాయి నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలని కమీషనర్‌తో మాట్లాడుతానని పేర్కొన్నారు. ఇందు తండ్రి నరేష్ మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి వచ్చి తమకు భరోసా కల్పించారని పోలీసులతో మాట్లాడి ఇందు మృతి కేసు గురించి వివరాలను తెలుసు కుంటానని తమకు చెప్పడం జరిగిందన్నారు. పోలీసులు తనతో పాటు భార్య ఫోన్ కూడా తీసుకున్నారని, తాము ఎవరిని సంప్రదించాలన్నా ఇబ్బంది కల్గిస్తున్నారని నరేష్ స్పష్టం చేశారు.


తెలంగాణ లిమిటెడ్ యొక్క సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ

టెండరు ప్రకటన నెం.E-01/22-23.

SE/OP/నల్గొండ యొక్క టెండరు ప్రకటన నెం.01/2022-23 మరియు E-03/22-23 యందు SPM టెండరు నిర్దేశిత నెం. E-01/22-23, E-02/22-23 ద్వారా నల్గొండ సర్కిల్, మునుగోడు SPM, వేములపల్లి SPM మరియు మిర్యాలగూడ-II SPM కేంద్రాల్లో ఫెయిలైన 1-ఫేజ్ మరియు 3-ఫేజ్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (సంప్రదాయ, CSP మరియు అమోర్ఫస్ తరహా)కు చెందిన అన్ని సామర్థ్యాలు గల వాటికి మరమ్మతులు చేసేందుకు టెండర్లు (రీకాల్). వివరములు www.tender.telangana.gov.in పై లభ్యంగా గలవు. ఫోన్ నెం.9440814343. చివరి తేది: 01.01.2023.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆపరేషన్ సర్కిల్, నల్గొండ

DIPR.No.10278-PP/CL/Advt/1/2022-23, తేది: 17.12.2022

రేషన్ కార్డులకు సంబంధించి కేంద్ర మార్గదర్శ కాలతో పాటు సుప్రీంకోర్టు ఆదేశాలు సైతం ఉన్నాయి. కానీ వాటి విషయంలో ప్రభుత్వం అశ్రద్ధ చూపి స్తుంది. ఇలాంటి పరిస్థితులు అర్హులైన వారిని రేషన్ ఇవ్వకపోవడంతో దారిద్య రేఖకు దిగువన ఉన్న వారి పరిస్థితి దయనీయంగా మారుతుంది. వారి స్థితిగతులు మారుస్తామంటూ ఆర్భాటపు ప్రకటనలు తప్ప,ఆచరణలో మాత్రం శూన్యం. సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్న రేషన్ కార్డులకు ఎప్పుడు మోక్షం వస్తుందో వేచిచూడాల్సి న పరిస్థితులు నెలకొన్నాయి.కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తే రాష్ట్రవ్యాప్తంగా బిపిఎల్ లబ్దిదారుల సంఖ్య రెండు కోట్లకు చేరే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో 564480 అంత్యోదయ అన్న యోజన కార్డులు ఉండగా, దీని ద్వారా 15,32,456 మంది లబ్ధిపొందుతున్నారు.



అదేవిధంగా ఆహార భద్రత కార్డులు 53,92,958 కార్డుల ద్వారా 1,91,29,691 మంది లబ్ధి పొందుతున్నారు. ఈ సంఖ్య కొత్త కార్డుల జారీ ద్వారా రెండుకోట్లు దాటే అవకాశం ఉంది. ఈ కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని సూచించింది. ఈక్రమంలో ఆధార్ నెంబర్ లేని వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వీరందరికి సరిపడ బియ్యాన్ని ప్రభుత్వమే సేకరించి ఇస్తుంది. కేంద్రం ఐదు కిలోల బియ్యం ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం దానికి మరోక కిలో కలిపి మొత్తం ఆరు కిలోల బియ్యాన్ని అందిస్తుంది. ఈ బియ్యాన్ని కూడా రూ.1కిలో చొప్పున అందిస్తున్నారు. కోవిడ్ సమయంలో ఈ బియ్యాన్ని అందరికి ఉచితంగా అందించింది.

# కొత్త రేషన్ కార్డులకు మోక్షం ఎప్పుడో?

**తిరుమలరావు**

రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులకు మోక్షం రావడం లేదు. ఎన్నికలు వస్తున్నాయంటే చాలు రేషన్ కార్డులు ఇస్తున్నామంటూ హాల్‌చల్ చేయడం తప్ప ఒరిగేది ఏమి కనిపించడం లేదు. రేషన్ కార్డులకు అర్హులైన వారు చాలా మంది ఉన్నారు. కానీ వారికి రేషన్ కార్డులు అందడం లేదు. అదేవిధంగా గతంలో రద్దయిన వాటిని పునరుద్ధరణ చేయాల్సి ఉండగా, అదీ కనిపించడం లేదు. రద్దయిన రేషన్ కార్డులతో పాటు, అర్హులకు రేషన్ కార్డులను అందిస్తామంటూ ప్రజాప్రతినిధులు ఆర్భాటంగా ప్రకటనలు జారీచేస్తూనే ఉన్నారు. కానీ ఒక్క అడుగు ముందుకు, పది అడుగులు వెనక్కు అన్నరీతిలో కార్డుల ప్రక్రియ సాగుతున్నాయి. హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో రేషన్ కార్డులకు సంబంధించి హాల్‌చల్ చేశారు. ఆ తరువాత ఆ సంగతే మరిచిపోయారు. రేషన్ కార్డులను జారీ చేస్తున్నామంటూ క్షేత్ర స్థాయిలో సర్వేలను సైతం నిర్వహించారు. కానీ కార్డులు ఇచ్చింది 10శాతానికి మించి లేకపోవడం గమనార్హం. 2014 లో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ నుంచి సుమారు 22 లక్షల రేషన్‌కార్డులను రద్దు చేసింది. దీనిపై సుప్రీంకోర్టులో పిల్ దాఖలు అయింది. దీనిపై విచారణ నిర్వహించిన సుప్రీంకోర్టు ప్రభుత్వం నుంచి వివరణ కోరింది. సుమారు 22 లక్షల మంది రేషన్ కార్డులను తొలగించడం మంచిది కాదు, దీనిపై సమగ్ర విచారణ నిర్వహించి అర్హులకు కార్డులు ఇవ్వాలని ఆదేశించింది. అయితే తెలంగాణ ప్రభుత్వం మాత్రం 2016నాటి కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా 17 అంశాల్లో పరిశీలన జరిపి, నోటీసులు నోటీసులు ఇచ్చినట్లు తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. కొందరు రేషన్ డీలర్ల వద్ద 200 నుంచి 300 కార్డులు ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా తొలగించడం సమంజసం కాదని సూచించింది. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో సర్వే చేసి, అర్హులను గురించి, రీ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించింది. ఆ తరువాత ఉప ఎన్నికలు రావడంతో ప్రభుత్వం రేషన్‌కార్డులకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేసింది. ఈక్రమంలో అర్హులైన వారిని గుర్తించాలని జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులకు సూచించింది. అధికారులు జారీ చేసిన నోటిఫికేషన్ సర్వే అంతా పూర్తి చేశారు. కానీ ఫలితం లేదు. ఇప్పటి వరకు దాదాపు 22లక్షల పాత రేషన్ కార్డులతో పాటు మరో 10లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న వారు ఎదురు చూస్తున్నారు. కొత్త రేషన్‌కార్డుల జారీ అటుంచి పాత రేషన్




కార్డులలో మార్పులు, చేర్పుల విషయంలో సైతం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నారు. రేషన్‌కార్డు మార్పుకోసం పోతే రేషన్‌కార్డు ఉంటుందా? పోతుందా అన్న అనుమానం ప్రజలను వెంటాడుతుంది. రేషన్ కార్డుకు సంబంధించి మార్పులు కొత్తగా పెళ్లయిన వారు వారి భార్య పేరుగానీ, పిల్లల పేర్లు గానీ చేర్చాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. రేషన్ కార్డులో మార్పు కావాలంటూ దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య మూడు నుంచి నాలుగు లక్షల వరకు ఉంది. సరాసరిగా ఒక్కో జిల్లాలో 11 వేల నుంచి 15వేల వరకు దరఖాస్తులు ఉన్నాయి. మరోవైపు రేషన్‌కార్డులు అర్హులైన వారికి అందివ్వాలంటూ సుప్రీంకోర్టు పలుసూచించింది. అయినప్పటికీ తెలంగాణలో మాత్రం రేషన్‌కార్డుల ప్రక్రియ సజావుగా సాగిన దాఖలాలులేవు రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకుని సంవత్సరాల తరబడి లక్షలాది మందిఎదురు చూస్తున్నారు. ఈ కార్డులకు ఎప్పుడు మోక్షం కలుగుతుందో తెలియడం లేదు. ఉప ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం మరిచిపోవడం ఆనవాయితీగా మారింది. లక్షలాది మంది అర్హులైన వారు ఉన్నప్పటికీ వారికి రేషన్ అందడం లేదు. రేషన్ కార్డులు లేకపోవడంతో ప్రధానంగా ప్రభుత్వం అందించే వివిధ రకాల ప్రయోజనాలను అందుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. రేషన్ దుకాణాల అందించే రేషన్ అందడం లేదు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఫలితం అందడం లేదు. అనర్హులు ఉన్నారని తీసేసిన కార్డులతో కొత్తగా ఎంతోమంది దరఖాస్తులు చేసుకున్నారు. వారికి కూడా రేషన్ కార్డులు ఇప్పటి వరకు అందలేదు. రేషన్ కార్డులు లేకపోవడంతో కోవిడ్ సమయంలో చాలా మంది నిరుపేదలకు ఇబ్బందులు అందలేదు. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందించిన వివిధ పథకాలను అందుకోలేకపోయారు. రేషన్ దుకాణాలలో ప్రభుత్వం అంది స్తున్న బియ్యం, ఇతర రేషన్ తీసుకోవడంలో విఫలమవుతు న్నారు. మరోవైపు ఎన్నికల సీజన్‌లో హాల్ చేయడం ఆ తరువాత రేషన్‌కార్డుల మరిచిపోవడం ఆనవాయితీగా మారింది. రేషన్ కార్డులకు సంబంధించి కేంద్ర మార్గదర్శ కాలతో పాటు సుప్రీంకోర్టు ఆదేశాలు సైతం ఉన్నాయి. కానీ వాటి విషయంలో ప్రభుత్వం అశ్రద్ధ చూపి స్తుంది. ఇలాంటి పరిస్థితులు అర్హులైన వారిని రేషన్ ఇవ్వకపోవడంతో దారిద్య రేఖకు దిగువన ఉన్న వారి పరిస్థితి దయనీయంగా మారుతుంది. వారి స్థితిగతులు మారుస్తామంటూ ఆర్భాటపు ప్రకటనలు తప్ప, ఆచరణలో మాత్రం శూన్యం. సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్న రేషన్ కార్డులకు ఎప్పుడు మోక్షం వస్తుందో వేచిచూడాల్సి న పరిస్థితులు నెలకొన్నాయి.కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తే రాష్ట్రవ్యాప్తంగా బిపిఎల్ లబ్దిదారుల సంఖ్య రెండు కోట్లకు చేరే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో 564480 అంత్యోదయ అన్న యోజన కార్డులు ఉండగా, దీని ద్వారా 15,32,456 మంది లబ్ధిపొందుతున్నారు. అదేవిధంగా ఆహార భద్రత కార్డులు 53,92,958 కార్డుల ద్వారా 1,91,29,691 మంది లబ్ధి పొందుతున్నారు. ఈ సంఖ్య కొత్తకార్డుల జారీ ద్వారా రెండుకోట్లు దాటే అవకాశం ఉంది. ఈ కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని సూచించింది. ఈక్రమంలో ఆధార్ నెంబర్ లేని వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వీరందరికి సరిపడ బియ్యాన్ని ప్రభుత్వమే సేకరించి ఇస్తుంది. కేంద్రం ఐదు కిలోల బియ్యం ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం దానికి మరోక కిలో కలిపి మొత్తం ఆరు కిలోల బియ్యాన్ని అందిస్తుంది. ఈ బియ్యాన్ని కూడా రూ.1కిలో చొప్పున అందిస్తున్నారు. కోవిడ్ సమయంలో ఈ బియ్యాన్ని అందరికి ఉచితంగా అందించింది.

# కత్తిమీద సాము!

హిమాచల్‌ప్రదేశ్

**ఎ.వి.వి ప్రసాద్**

చాలా కష్టపడి ఒక రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా, కాంగ్రెస్‌కు కష్టాలు తప్పే పరిస్థితి కనిపించడం లేదు. హిమాచల్ ప్రదేశ్‌లో బిజెపి అధికారంలో కొనసాగుతుందా? లేక రాష్ట్ర సంప్రదాయం ప్రకారం ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందా? అనే ప్రశ్నలకు ఎన్నికల ముందు ఎలాంటి సమాధానం వచ్చినా, ఫలితాల్లో కాంగ్రెస్‌కు అనుకూలత లభించడంతో ఓటర్లు సంప్రదాయాన్నే కొనసాగించారన్నది తేలిపోయింది. అయితే అందివచ్చిన అవకాశాన్ని కాంగ్రెస్ సమర్థవంతంగా ఉపయోగించుకోగలదా? అనే సందేహమే ఇప్పుడు అందరిలో కలుగుతోంది. ఎందుకంటే ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి ప్రమాణం చేసి, కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వారం రోజులు గడుస్తున్నా మిగిలిన మంత్రిమండలిని ఏర్పాటు చేయడంలో ఇంకా సందిగ్ధ వాతావరణమే నెలకొని ఉంది. కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకొనడంలో ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులను ఎదుర్కొనవలసి వచ్చిందో, అదే మళ్లీ మంత్రిమండలి ఏర్పాటులో కూడా కనిపిస్తోంది. ప్రతిభాసింగ్, ముఖేష్‌సింగ్, సుఖ్వీందర్ సింగ్ సుఖు ప్రధానంగా ముఖ్యమంత్రి పదవికోసం పోటీపడ్డారు. మరోఇద్దరు కూడా రేసులోకి రావడానికి ప్రయత్నించారుగానీ ప్రధానంగా ఆ ముగ్గురి మధ్యనే పోటీనడిచింది. అయితే ప్రియాంక గాంధీ జోక్యంచేసుకొని పార్టీలో వర్గపోరు పెల్లుబుకకుండా జాగ్రత్తపడడంతో సిఎం అభ్యర్థి సమస్య పరిష్కారమైందిగానీ లేకుంటే ముఖ్యమంత్రిఎంపిక కూడా మరింత ఆలస్యం జరిగిఉండేది.పార్టీ విజయం సాధించినా, ప్రధాన నేతలు పలువురు పరాజయం పాలవడంతో నాయకత్వ సమస్యను ఆరంభంలోనే ఎదుర్కోవలసి వచ్చింది. అయితే నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన సుఖ్విందర్ సింగ్‌కే మెజారిటీ సభ్యుల మద్దతు లభించడంతో పార్టీ అధిష్ఠానం ఆయనకే సిఎం అవకాశం ఇచ్చింది. హిమాచల్‌లో కాంగ్రెస్ అంటేనే వీరభద్రసింగ్‌గా చలామణి అయిన రోజులనుండిచాలా ముందుకు రావడం కూడా ఈ ఎన్నికలతో జరిగిందని చెప్పవచ్చు. పిసిసి చీఫ్‌గా ఉన్న ప్రతిభాసింగ్ సిఎం పదవిని ఆశించడమేగాక, నేరుగా వెళ్లి సోనియా గాంధీతో మాట్లాడి వచ్చారు. తనకు కాకపోతే, కుమారుడు విక్రమాదిత్యకైనా కేబినెట్‌లో స్థానం కల్పించాలని పట్టుపట్టారు. అయితే ఆమెని ఒప్పించడంలో కూడా ప్రియాంక గాంధి కీలకపాత్ర వహించడంతో సమస్య తుఫానుగా మారకుండా సద్దుమణిగింది. గత ఆదివారం( 11, డిసెంబరు) సుఖ్విందర్ ప్రమాణ కార్యక్రమానికి ప్రతిభాసింగ్ హాజరు కాకపోవచ్చనే అంతా భావించారు. కానీ ఆమెను కార్యక్రమానికి



సుఖ్వీందర్ సింగ్

రప్పించడంలో కూడా ప్రియాంకే చొరవ తీసుకొని ఒప్పించారు.గతంలో ఆరుసార్లు సిఎం పదవి అలంకరించిన వీరభద్ర సింగ్‌కు భార్య గానే గాక ఎంపిగా కూడా ప్రతిభా సింగ్‌కు పార్టీలో తగిన పట్టుఉంది. ఒక్క సారైనా సిఎం అవ్వాలనే ఆశతో ఈసారి పార్టీ నెగ్గడంతో ఆమె చాలాగట్టిగా ప్రయత్నించారు. ఆ అవకాశం జారిపోవడంతో, ఇప్పుడు తమ కుమారుడు విక్రమాదిత్యకు మంత్రిపదవి కోసం ఆమె ప్రయత్నిస్తున్నారు. ప్రియాంక నుంచి తగిన హామీ లభించినట్లుగానే తెలుస్తోందిగానీ, ఆమె మరికొన్ని డిమాండ్ల విషయంలో పార్టీ అధిష్ఠానం తేల్చకపోవడంతో మంత్రిమండలి ఏర్పాటుజాప్యానికి అది కూడా ఒకారణమని కూడా పరిశీలకులు భావిస్తున్నారు. విక్రమాదిత్యతోపాటు తన వర్గానికి చెందిన మరో నలుగురు ఎమ్మెల్యేలకు మంత్రిపదవులివ్వాలని కూడా ఆమె డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది.అయితే పార్టీ అధిష్ఠానంఅందుకు సుముఖంగా లేదనీ,ఆమెనుఒప్పించడానికి ప్రయత్నిస్తున్నారనీ చెబుతున్నారు. ప్రతిభా సింగ్ గ్రూపుతోసర్దుకుపోవడం సుఖ్విందర్‌కు ఇప్పుడు ప్రధాన సమస్య. ముఖ్యమంత్రి ఎంపిక సమయంలోనే ప్రతిభ మద్దతుదారులు పెద్ద ఎత్తున ఆందోళనలు జరిపారు.సిఎం పదవి తమకే దక్కాలనీ, తమ కుటుంబాన్ని పక్కన పెడితే ఉపద్రవమేనంటూ ప్రతిభ హెచ్చరిక కూడా చేశారు.కానీ పార్టీ అధిష్ఠానంమాత్రం రాజకుటుంబానికి చెందిన ప్రతిభాసింగ్‌కు గాక ఒక సాధారణ బస్‌డ్రైవర్ కుటుంబానికి చెందిన సుఖ్వీందర్‌ను సిఎం పదవికి ఎంపిక చేయడంతో అసమ్మతి జ్వాలలు మంత్రిమండలి ఏర్పడకుండానే వ్యాపించడం మొదలుపెట్టాయి.డిప్యూటీ సిఎంపదవి మరో ముఖ్య నేత ముఖేష్ అగ్నిహోత్రికి లభించడంతో విక్రమాదిత్యకు ఏపదవి ఇస్తారనే విషయంపైప్రస్తుతం తర్జనభర్జనలు జరుగుతున్నాయి.గెలిచిన 40మంది ఎమ్మెల్యేలలో 25మంది సుఖ్వీందర్‌కు మద్దతు పలుకగా,పదిమంది మద్దతు మాత్రమే ప్రతిభకు లభించింది. అయితే వీరభద్రసింగ్‌కు ఉన్న పెద్ద గ్రూపు మద్దతు ఆమెకే లభిస్తుండడంతో ఆమెనుంచి లేదా కుమారుని నుంచి గానీ ముందుముందు సుఖ్వీందర్‌కు సవాళ్లు ఎదురు కావచ్చనే అభిప్రాయమే వ్యక్తమవుతోంది. ఒక డిప్యూటీగా ముఖేష్‌ను నియమించినా, మరో డిప్యూటీగా విక్రమాదిత్యను నియమించే అవకాశం ఉన్నదనీ,ఆ విషయం తేలగానే మిగిలిన మంత్రులను కూడా భర్తీ చేయవచ్చనీ అంటున్నారు. ముఠాసంస్కృతిని ప్రోత్సహించకుండా అందరు నాయకులు,కార్యకర్తలతో కలిసి మెలసి పనిచేస్తారనే మంచిపేరు సుఖ్వీందర్‌కు ఉంది. అయితే పార్టీలో ఉన్న రెండుమూడు ప్రధాన గ్రూపులను ముఖ్యంగా ప్రతిభాసింగ్ గ్రూపును కలుపుకొని పోవడంపైనే ఆయన సామర్థ్యంఆధారపడి ఉంటుంది. దివంగత వీరభద్రసింగ్‌కు ప్రత్యర్థిగా నిలబడగలిగిన సామర్థ్యం సాధించినా,ఇప్పుడు అధికారంలోకి రావడం జరిగింది గనుక దానిని నిలబెట్టుకొనేందుకు చాలా సంయమనంతో ఆయన వ్యవహారించ వలసి ఉంటుంది.మంత్రిమండలి కూర్పులోఅది ప్రస్ఫుటమవుతుంది. కేబినెట్‌లో అసమతూకం కనిపిస్తే అది ఆయన పదవికి ప్రమాదం తెస్తుందనడంలో సందేహం లేదు. హిమాచల్ కాంగ్రెస్ రాజకీయాలు అటువంటివి మరి.

# ఈశాన్య భారత్‌పై 'డ్రాగన్' ఫోకస్!

చైనా

**గన్ని మోహన్**

సరిహద్దుల దురాక్రమణ చైనాకు కొత్తేమీ కాదు. కేవలం భారత్‌పైనే కాకుండా అటుపక్క నేపాల్, మరోపక్క ఏకంగా దేశాలే తమ భూభాగంలో అంతర్భాగమని చెపుతున్న చైనా తాజాగా అరుణాచల్‌ప్రదేశ్‌పై కన్నేసింది. ఇందుకు ఈశాన్య రాష్ట్రంలోని అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని వాస్తవాధీన రేఖకు సమీపంలోనే ఉన్న తవాంగ్ సెక్టార్‌ను ఎంపిక చేసుకుంది. ఈ ప్రాంతంపై పట్టుసాధించడం ద్వారా చైనా భారత్‌లోకి సులువుగా ప్రవేశించవచ్చన్న కుట్రతోనే ఏకంగా 300 మందికిపైగా సైనికులను భారత భూభాగంలో చొంబాట్లను ప్రోత్సహించింది. అయితే డ్రాగన్‌సైనికులు ముళ్లకంచెతో ఉన్న కర్రలు, ఇనుపరాడ్లతో వచ్చినా భారత సైన్యాన్ని తక్కువగా అంచనావేయడం వారి పొరపాటయింది. మూకుమ్మడిగా వచ్చినా, గ్రూపులుగా వచ్చినా కంచెను నిర్మించి అప్పటికప్పుడు వారిని సాహసోపేతంగా ప్రతిఘటించడంతో తోకముడిచింది. 2020 నుంచి అటుసిక్కిం, ఇటు అరుణాచల్‌ప్రదేశ్, భారత్ భూటాన్ సరిహద్దుల్లోను, సిలిగురి మీదుగా భారత్‌లోకి ప్రవేశించేందుకు అనువైన మార్గాలను చైనా ఎప్పటికప్పుడు గుర్తించి మ్యాపింగ్‌చేసుకుంటూ ముందుకువస్తోంది. ఇందుకుకారణం తనవద్ద భారీ ఎత్తున ఆయుధ సంపదకలిగి ఉండటమే. సరిహద్దుల్లో మౌలికవనరులు పెంచుకుంటున్న చైనా ఇపుడు గ్రామాలకు గ్రామాలే నిర్మిస్తోంది. భారత్‌లోని ఉత్తరాఖండ్, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్‌ల వెంబడి గ్రామాలు నిర్మిస్తోంది. చుంబీ లోయప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని తన కార్యకలాపాలు సాగిస్తోంది. ఈ లోయ ప్రాంతం సిలిగురి కారిడార్‌కు అత్యంత కీలకమైనదనే చెప్పాలి. వీటికితోడు ఆయుధ సంపత్తిని డంప్‌చేయడం, రోడ్లు, విద్యుత్, రైలు, వాయుసేనకు వీలైన మార్గాలు ఏర్పాటు చేయడం వంటివి వేగంగా పూర్తి చేస్తోంది.వీటన్నింటినీ చూస్తుంటే చైనాకు యుద్ధకాంక్ష పెరుగుతోందని సూచిస్తోంది. చుంబీ లోయలోని పాంగ్డా ప్రాం తంలో గ్యియావోకాంగ్ అనే గ్రామం ఏర్పాటయింది. మరో రెండు క్లస్టర్లు కొత్తగా నిర్మిస్తోంది. మరింతగా ముందుకు ఆక్రమించుకుంటూ వచ్చి సరిహద్దులు చెరిపేయడమే లక్ష్యంగా పని చేస్తోంది. వీటికంతటికీ కారణం చైనా సరిహద్దు సుమారు నాలుగువేల కిలోమీటర్ల వెంబడి ఖచ్చితమైన గుర్తింపు లేకపోవడమేనని తెలుస్తోంది. ఎవరికి వారు మాదంటే మాదంటూ దొరికినంత ఆక్రమిస్తున్నారు. ఇందులో చైనాదే పైచేయిగా ఉందని చెప్పక తప్పదు. ఇపుడు ఈకొత్తగా నిర్మిస్తున్న గ్రామాల్లో వాహనాలు రాకపోకలు రద్దీపెరిగింది. ఈ క్లస్టర్‌ను సత్వరమే ఆక్రమిం చేస్తుందని భారత్ నిఘా వర్గాలు చెపుతున్నాయి. శాటిలైట్ చిత్రాలు కూడా భారత్‌కు అందినా దౌత్యపరంగా పరిష్కరించుకునేందుకు భారత్ మొగ్గు చూపిస్తోంది. సరిహద్దుకు సమీపంలో ఏడుకిలో మీటర్ల దూరంలో బుమ్‌లా ప్రాంతం వద్దరోడ్డును కూడా చైనాసిబ్బంది చదునుచేయడంకనిపించింది.



ఇండో-చైనా సరిహద్దు

అదేవిధంగా ఉత్తరాఖండ్‌లో కూడా చైనా ఇదేవిధంగా రెండు గ్రామాలను ఏర్పాటు చేసింది. చురూప్ ప్రాంతంలో వాస్తవాధీనరేఖకు 11కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి.ఇవి ఇపుడు పూర్తయ్యేదశలో ఉన్నాయి.మరో మోడల్ గ్రామాన్ని 35నుంచి 36 చిన్నచిన్న కుగ్రామాలను ఒకటిచేసి నిర్మిస్తోంది.వాటిని క్యాంగ్జేప్రాంతంలో నిర్మిస్తోంది.వాస్తవాధీనరేఖకు 52 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రాంతం ఉంది.ఈ వారంలో ఘర్షణ జరిగిన యాంగ్‌త్సేప్రాంతానికి అత్యంత చేరువగా ఈ చైనా బేస్ ఏర్పాటుచేయడం కేవలం కవ్వింపు చర్యల కోసమేనని తెలుస్తోంది.వాస్తవా ధీనరేఖ వెంబడి ఇపుడు 628 గ్రామాలున్నాయి. ఈ గ్రామాల భూభాగాన్ని ఆక్రమిం చుకోడానికే చైనా తన సరిహద్దు వెంబడి కుట్రలుచేస్తోంది. ఇటీవలికాలంలో పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ భారీసంఖ్యలో ఇక్కడ సైనికులను మోహరించింది. త్సేథాంగ్ స్థావరం వదనద సైనిక కదలికలు పెరిగాయి. టిబెట్‌లోని లాసాప్రాంతానికి 150 కిలో మీటర్ల దూరంలో మొత్తం సైనికబలగాలను డ్రాగన్ మోహరించిందని భారత నిఘావర్గాలు కేంద్రానికి నివేదిక కూడాఅందించాయి. ఈప్రాంతం అరుణాచల్ ప్రదేశ్ వాస్తవాధీనరేఖకు అభిముఖంగా ఉంటుంది. ఈప్రాంతంలోని ఆర్మీ4కార్ప్స్‌కు అభిముఖంగా ఉంటున్నది.పాంగ్తా ఎయిర్‌ఫీల్డ్‌వద్ద టన్నెళ్లను కూడా నిర్మిస్తోంది.ఒక రైల్వేలైన్‌కూడా ఉందని సమాచారం. అరుణాచల్ కు తూర్పువైపు ఉన్న ప్రాంతంలో 160కిలో మీటర్ల దూరంలో ఈ రైల్వేలైను నిర్మిస్తోంది. అంతేకాకుండా రోడ్లను అప్‌గ్రేట్ చేస్తోంది. సుబాన్‌సిరి ప్రాంతంకు చేరువగా అభిముఖంగా ఉన్న ప్రాంతంలో రోడ్ల నిర్మాణం కూడా ప్రారంభించింది.రోంగ్తోచులులోయలో కూడా కొత్తరోడ్లు శరవేగంగా నిర్మిస్తోంది. మొత్తం 3488 కిలోమీటర్ల వాస్తవాధీనరేఖ పశ్చిమం లడక్, మధ్యప్రాంతం హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, తూర్పువైపు అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల వెంబడి ఉన్న ఈ సరిహద్దులను చెరిపేసి భూభాగాన్ని లాగేసుకునే కుట్రలనుభారత్ ధీరోధాత్తంగాఎదుర్కొనకపోతే అత్యంత సమీపంలోనే యుద్ధంముప్పు ఉందని చెప్పవచ్చు. చైనా దుశ్చర్యలను గుర్తించిన భారత్ కూడా ఈప్రాంతంలో రోడ్లు, టన్నెళ్లు,గుహలు,భూగర్భంలో ఆయుధ నిల్వల గోదాములు నిర్మిస్తోంది. తొమ్మిది టన్నెళ్లు ఉన్నాయి.13వేల అడుగుల ఎత్తున ఉన్న కొండ ప్రాంతంలో 11టన్నెళ్ల నిర్మాణం నిర్మించే ప్రతిపాదనలు చేపట్టింది. రెండువేల కిలోమీటర్ల మేర అరుణాచల్ ఫ్రాంటియర్ హైవేను నిర్మిస్తోంది.మెక్‌మోహన్ లైన్‌కు సమాంతరంగా ఈ రోడ్డునిర్మిస్తారు. మాగో, తింగ్బు విజయనగర్ సరిహద్దు హైవేగా చెపుతున్న ఈ హైవే వ్యయం సుమారు40వేలకోట్లు. ఎంతగాచేసినా, ప్రతిఘటనలు తీవ్రస్థాయిలో ఉన్నా చైనా తన వక్రబుద్ధిని మార్చుకోదు. సరికదా యుద్ధంవైపే చకచకా వేస్తున్న అడుగులకు భారత్‌గుణపాఠం చెప్పకపోతే భవిష్యత్తులో ఈశాన్యభారత్‌కు కష్టకాలమేనని చెప్పకతప్పదు.●

# కాంగ్రెస్‌కు గుజరాత్ చెబుతున్న గుణపాఠాలు!



మన్నారం నాగరాజు

భారతదేశ రాజకీయ చరిత్రలో ప్రధాన మంత్రి హోదాలో ఒక్కసారి కూడా ప్రెస్ కాన్ఫరెన్స్ కూడా నిర్వహించని నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది మన ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ మాత్రమే. ఈ విషయంపై ఆయన విమర్శకులు సైతం దెప్పిపొడుస్తారు. కానీ ఆయన మద్దతుదారులు మాత్రం ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోరు. ఎందుకంటే దాన్ని ఎత్తి చూపడంలో అపోజిషన్ పార్టీలు కూడా భారీ స్థాయిలో విఫలమయ్యాయని అర్థం అవుతున్నది. కనీసం ఒక్కసారి కూడా మీడియా ముందుకు వచ్చి ప్రశ్నలు ఎదుర్కొని వ్యక్తిని.... ప్రగతి చేస్తానని ఢిల్లీ ప్రయాణం ప్రారంభించిన వ్యక్తి నాయకత్వంలో బిజెపి అధికార విస్తరణ పెద్ద ఎత్తున కొనసాగడం కొంత ఆశ్చర్యకరమైన అంశమే. ఇటీవల వెలువడిన గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నరేంద్రమోడీని ఖ్యాతిని మరింత పెంపొందించాయని చెప్పడంలో ఎటువంటి సంశయం అక్కర్లేదు.ఈ విషయంలో ప్రధానిని కొందరుగుజరాత్ సింహంగా చిత్రీకరించడం కూడా ప్రారంభించారు. గుజరాత్‌లోని మధ్యతరగతి ప్రజలు మోడీని సింహంగానే చూస్తున్నారు. ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ ఎలాంటి సవాళ్లు ఎదుర్కొంటు న్నారన్న వంటి అంశాలు వారికి అక్కర్లేదు. ఇప్పటికీ మధ్యతరగతి ప్రజలు, పట్టణ ప్రాంతాల్లో మోడీకి మంచి ప్రజాదరణ ఉంది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం పార్టీది కాదు నరేంద్రమోడీదని అక్కడి జనం చెప్పుకుంటున్నారు మరి.ప్రధాన అపోజిషన్ పార్టీగా ఉన్న కాంగ్రెస్ పరిస్థితి ఏమైంది. ఎందుకంత దిగజారిపోయింది. హిమాచల్‌ప్రదేశ్‌లో చూపించిన తెగువ గుజరాత్‌లో గుర్తురాలేదా? గుర్తించాల్సిన అవసరం లేదని వదిలేశారా? తప్పు కేవలం ఆ పార్టీ అధినాయకత్వానిది మాత్రమే. గుజరాత్ ఎన్నికలు జోరుగా సాగుతున్న నేపథ్యంలో రాజకీయాలతో సంబంధం లేదని, దేశాన్ని కలిపేందుకు యాత్ర చేస్తున్నట్లు ఒక భారత్ జోడో యాత్రను చేస్తున్నారు. అసలు రాజకీయాలతో సంబంధం లేకుండా దేశాన్ని ఏమైనా చేయగలరా. అప్పటి స్వాతంత్ర్య ఉద్యమం కూడా రాజకీయాలతోనే వచ్చింది కదా. అంతదాకా ఎందుకు తెలంగాణ ఉద్యమం కూడా రాజకీయ నాయకులు ఏకమై చేస్తేనే కదా ఉవ్వెత్తున ఎగసి రాష్ట్రం ఏర్పడింది. మరి రాహుల్ గాంధీ ఏంటో రాజకీయాలతో సంబంధం లేకుండా దేశాన్ని కలుపుతానని అర్థం లేని వ్యాఖ్యలు చేయడం సగటు కాంగ్రెస్ కార్యకర్తకు కూడా సముచితంగా అనిపించడం లేదు. రాహుల్ గాంధీ మంచి వ్యక్తిగా ముద్ర ఉన్నప్పటికీ, రాజకీయాల్లో రాజకీయాలే చేయాలి. రాజకీయాలే మాట్లాడాలి. ఆ పని రాహుల్ చేయడం లేదు. అందుకే ఈ రోజు బిజెపి, ఇతర ప్రాంతీయ శక్తులు వారి పరిధికి మించి ఎదుగుతున్నాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల ఫలితాలు ఒక గుణపాఠం అవ్వాలి. అవుతాయని ఆశిద్దాం. ఇటీవల గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ రికార్డుస్థాయిలో విజయం సాధించింది. ఇలాంటి విషయాన్ని 1985లో మాధవ్‌సింగ్ సోలంకి నేతృత్వంలో కాంగ్రెస్ చూసింది. ఆనాడు పార్టీకి 149 సీట్లు వచ్చాయి. అప్పటికది చరిత్రాత్మక విజయం కాంగ్రెస్‌కి. ప్రస్తుతం కాంగ్రెస్ నాయకుడు మాధవ్‌సింగ్ సోలంకి రికార్డును బిజెపి బద్దలు కొట్టింది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఇక్కడ మొదట్నుంచీ ఎలాంటి అనిశ్చితి రావడంలేదని పొలిటికల్ పండితులు చెబుతున్నారు. 1995 నుంచి గుజరాత్ ఎన్నికల్లో బిజెపి వరుసగా గెలుస్తూ వస్తోంది. అయితే కాంగ్రెస్ ఓటింగ్ శాతం కూడా 40కి అటూఇటూగా ఉండేది.కానీ, ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటింగ్ శాతం 27.3 శాతానికి పడిపోవడం గమనార్హం. మరోవైపు మొదటిసారి బరిలోకి దిగిన ఆమ్ ఆద్మీపార్టీ ఓటింగ్ శాతం 12.9 శాతం పొందగలిగింది. ఈ ఆమ్ ఆద్మీపార్టీ, కాంగ్రెస్ ఓటు బ్యాంకును దారుణంగా దెబ్బతీసిందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. నేడు బిజెపి విజయంలో ఆప్ ప్రధాన పాత్ర పోషించిందని చెబుతున్నారు. 2017 గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఓటింగ్ శాతం 49.1. తాజాగా ఇది 53కు అటూఇటూగా ఉంది. గతసారి 49 శాతం ఓట్లతో



బిజెపి గెలుచుకొంది 99సీట్లు. కానీ ప్రస్తుతం 150కి పైగా సీట్లలో పార్టీ విజయం సాధించింది. మూడు శాతం ఓటింగ్ తేడాతో బిజెపి భారీ విజయం నమోదు చేసింది.మూడు శాతమేనా? గత అసెంబ్లీ ఎన్నికల్లో 41.4 శాతం ఓటింగ్‌తో 77 సీట్లను కాంగ్రెస్ గెలుచుకుంది. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ఓటింగ్ శాతం 27కు పడిపోయింది. ప్రస్తుతం కాంగ్రెస్ ఓటింగ్‌కు ఆప్ ఓటింగ్‌ను కూడా కలిపినా కూడా 2017లో కాంగ్రెస్ ఒక్కటే సంపాదించిన ఓటింగ్ శాతం కంటే తక్కువగా ఉంది. 2019లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడ 26 సీట్లనూ బిజెపి గెలుచుకుంది. అప్పుడు బిజెపి ఓటింగ్ శాతం 62.21.కాంగ్రెస్ 32.11 శాతం ఓట్లు సంపాదించినప్పటికీ, ఒక్కసీటు కూడా గెలుచుకోలేదు. ప్రస్తుతం మాత్రం కాంగ్రెస్ ఓటమిలో ఆప్‌దే ప్రధాన పాత్ర అని మరికొందరు రాజకీయ నిపుణులు కూడా విశ్లేషణలు చేస్తున్నారు.1995 నుంచి కాంగ్రెస్ ఓటింగ్ శాతం 40 శాతానికి అటూఇటూగా ఉంటూవస్తోంది. కానీ, ప్రస్తుతం ఇది 30 శాతం కంటే తక్కువకు పడిపోయింది. అంటే బిజెపి వ్యతిరేక ఓటు బ్యాంకుకు ఆప్ గండి కొట్టింది. అదే సమయంలో బిజెపి ఓటు బ్యాంకును కేజ్రీవాల్ చీల్చలేకపోయారు. కానీ ఇక్కడ ముఖ్యమైన విషయం ఏమిటంటే ఆమ్ ఆద్మీ రాష్ట్ర అధ్యక్షుడు గోపాల్ ఇటాలియా, పార్టీనాయకుడు అల్పేశ్ కథారియా గెలుస్తారని భావిం చాం. కానీ వారు గెలువలేదు. ఆమ్ ఆద్మీ నిజంగా బలమైనదైతే దాని నాయకుడు గెలవాలి కదా. మరోవైపు ప్రచారంలోనూ కాంగ్రెస్ నాయకులు పెద్దగా కనిపించలేదు. కేవలం బిజెపి, ఆప్ నాయకులే కనిపించారు. కాంగ్రెస్‌ను దెబ్బతీయడంలో కేజ్రీవాల్ విజయవంతం అయ్యారు. బిజెపిని మాత్రం ఆయన ఏమీ చేయ లేకపోయారు. గుజరాత్‌కు నరేంద్రమోడీకి విడదీయరాని అనుబంధం ఉంది. దాన్ని విడదీయడం అంత తేలిక కాదని చెబుతున్నారు. కానీ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉత్తరప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్‌కు వ్యతిరేకత భారత్‌లోని ఇతర రాష్ట్రాల కంటే ముందే వచ్చాయన్న విషయం మర్చిపోకూడదు. అపోషిజన్ పార్టీగా కాంగ్రెస్ ఆ దిశగాఎత్తులు వేయలేకపోయింది. సరైన పంథాలో ఆ పార్టీ వ్యూహాలు రచించి ఉంటేగెలుపు పెద్ద కష్టం కాకపోయేది. సరైన వ్యూహాలు రచిస్తే అధికార బిజెపిని దెబ్బకొట్టడం పెద్ద కష్టమేమీ కాదు. ఎందుకంటే బిజెపికి బలం, బలహీనత రెండూ ప్రధాని నరేంద్రమోడీయే. ఇండియాలో ప్రతి మూడు ప్రభుత్వాలలో రెండు ఎన్నికల తర్వాత అధికారం కోల్పోతుంటాయి. అదే అమెరికాలో అయితే దీనికి పూర్తిగా విరుద్ధంగా జరుగుతుందన్న విషయం తెలిసిందే. మూడింట రెండు ప్రభుత్వాలను ప్రజలు మళ్లీ ఎన్నుకుంటుంటారు. అయితే భారతదేశంలో ప్రజల నుంచి వ్యతిరేకత ఎదురుకావడానికి బిజెపి నేత నరేంద్ర మోడీ మినహాయింపుగా చెప్పుకోవచ్చు. నరేంద్రమోడీ గుజరాత్‌కు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వరుసగా మూడుసార్లు బిజెపిని గెలిపించి ప్రభుత్వం ఏర్పాటు చేశారు. ఏడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయం. ప్రస్తుత గుజరాత్ ఎన్నికలను మోడీ తనకు రిఫరెండమ్ అన్నట్లుగామార్చేశారు. ఆయన అక్కడ 30కిపైగా ఎన్నికల ప్రచార ర్యాలీలలో మాట్లాడారు. ఒక ప్రధాన మంత్రి ఇలా అసెంబ్లీ ఎన్నికకు ఇంత సమయం కేటాయిస్తారని ఎవరూ అనుకోరని ప్రజలు అభిప్రాయపడ్డారు. హిందూ జాతీయ వాదం, ఆర్థికాభివృద్ధి ప్రణాళికలు రెండింటినీ కలిపి మోడీ ఇచ్చే హామీలు ఓటర్లను ఆకట్టుకోగలుగుతున్నాయి. పెట్టుబడులను ఆకర్షించడం, తలసరి ఆదాయం విషయంలో భారత్‌లోని అనేక రాష్ట్రాల కంటే గుజరాత్ ముందుంది. దేశంలోనే తమది నాలుగో అతిపెద్ద ఎకానమీ అని కూడా గుజరాత్ ప్రభుత్వం చెబుతుంది. అయితే మిగతా అన్ని రాష్ట్రాల మాదిరిగానే గుజరాత్‌లోనూ నిరుద్యోగం, ధరలు పెరుగుతున్నాయి. మరోవైపు గుజరాత్ కంటే పేద రాష్ట్రాలు కూడా మాతాశిశుమరణాల నివారణలో గుజరాత్ కంటే మెరుగ్గా ఉన్నాయి. గుజరాత్‌ను మూడుసార్లు పాలించిన మోడీ తరువాత ఆ పార్టీ నుంచి ముఖ్యమంత్రులైన వారు మోడీ స్థాయిలో ఓటర్ల అండదండలు సంపాదించలేకపోయారు. 2014లో మోడీ వారణాసిలో పోటీ చేసినప్పుడు కేజ్రీవాల్ ఆయనపై పోటీచేసి ఓటమి పాలయ్యారు. జాతీయస్థాయిలో బిజెపికి ప్రత్యామ్నాయంగా ఎదుగుతోందన్న వాతావరణం కనిపిస్తోంది. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ స్థానాన్ని ఆక్రమిస్తున్నట్లు అగుపిస్తోంది. బిజెపి గెలుపు సమీకరణం నుంచి మోడీని వేరు చేసి చూడండి ఏమవుతుంది. బిజెపి చాలా బలహీనంగా కనిపిస్తుంది కదా. మరి కాంగ్రెస్ పరిస్థితి? దాన్ని ఏ విధంగానూ అంచనా వేయలేనిస్థితి చేరుకోవడం శోచనీయం. ●

# సూపర్ పవర్‌గా ఎదగాలన్న తపనతో దురాక్రమణలకు పాల్పడే ఉద్దేశం భారత్‌కు లేదు



## చైనానుద్దేశిస్తూ రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**న్యూఢిల్లీ,డిసెంబర్ 17 :** ప్రపంచంలోనే సూపర్ పవర్‌గా ఎదగాలనే తపనతో ఇతర దేశాలపై దురాక్రమణలకు పాల్పడే ఉద్దేశం భారత్‌కు లేదని రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. ఢిల్లీలో శనివారం జరిగిన భారత పరిశ్రమల సమాఖ్య(ఫిక్కీ) 95వ వార్షిక సదస్సులో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ రక్షణ, వృద్ధి గురించి రాజ్‌నాథ్ మాట్లాడుతూ పరోక్షంగా చైనాపై విమర్శలు గుప్పించారు. ప్రపంచ సంక్షేమం కోసం తాము సూపర్ పవర్ కావాలని కోరుకుంటున్నామని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. భారత్‌ను సూపర్ పవర్‌గా మార్చడానికి అవసరమైన ఐదు అంశాల గురించి ప్రధాని మోడీ తన ఎర్రకోట ప్రసంగంలో చెప్పారని రాజ్‌నాథ్ గుర్తు చేశారు. అయితే, ఇతర దేశాలపై ఆధిపత్యం చెలాయించడం కోసం లేదా ఇతర దేశాల భూభాగాలను ఆక్రమించడం కోసం తాము శక్తివంతమైన దేశంగా మారాలని కోరుకోవడంలేదని ఆయన అన్నారు. దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహిస్తున్న జవాన్ల సేవలను రాజ్‌నాథ్ కొని యాడారు. గల్వాన్‌లో అయినా, తవాంగ్ లో అయినా మన జవాన్లు తమ శౌర్య పరాక్రమాలను నిరూపించుకున్నారని రాజ్‌నాథ్ గుర్తు చేశారు. విపత్కర పరిస్థి తుల్లో వారు ప్రదర్శిస్తున్న ధైర్యసాహసాలు ప్రశంసనీయమని, వారిని ఎంత పొగిడినా సరిపోదని రాజ్‌నాథ్ అన్నారు. డిసెంబర్ 9న తవాంగ్ సెక్టార్‌లో చైనా సైన్యంతో జరిగిన ఘర్షణలో ఏ ఒక్క భారత సైనికుడూ మరణించలేదని, తీవ్రంగా గాయపడనూలేదని రాజ్‌నాథ్ ఇప్పటికే పార్లమెంట్ ఉభయసభల్లో వెల్లడించారు. చైనా, భారత్‌ల జిడిపి వృద్ధి రేట్ ఎలా మారుతూ వచ్చిందీ ఈ సందర్భంగా రాజ్‌నాథ్ గుర్తు చేశారు. 1949కి పూర్వం భారత్ జిడిపికన్నా చైనా జిడిపి తక్కువేనని ఆయన తెలిపారు. 1980 వరకూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ 10 స్థానాల్లో ఎక్కడా లేదన్నారు. 2014లో భారత్ 9వ స్థానంలో నిలిచిందన్నారు. ప్రస్తుతం 3 లక్షల 50 వేల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ ఐదో స్థానానికి చేరిందని రాజ్‌నాథ్ తెలిపారు.

# యుద్ధం ముగించేందుకు దౌత్యప్రక్రియలే మార్గమన్న ప్రధాని మోడీ



## ఆయన వ్యాఖ్యలను స్వాగతిస్తామన్న అగ్రరాజ్యం అమెరికా

**వాషింగ్టన్, డిసెంబరు 17:** ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించేందుకు చర్చలు, దౌత్య ప్రక్రియలే మార్గమన్న భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ వ్యాఖ్యలను స్వాగతిస్తామని అగ్రరాజ్యం అమెరికా తెలిపింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోడీ ఫోన్‌లో సంభాషించిన విషయం తెలిసిందే. ఈ పరిణామాలపై అమెరికా స్పందించింది. ప్రధాని మోడీ మాటలను మేం పరిగణలోకి తీసుకుంటాం. ఆయన సూచనలు ఆచరణలో అమలైనపుడు మేం వాటిని స్వాగతిస్తాం. రష్యాతో ఒప్పందాలపై ఇతర దేశాలు తమ సొంత నిర్ణయాలు తీసుకుంటాయి. కానీ యుద్ధం ప్రభావాన్ని తగ్గించేందుకు మేం మాత్రం మిత్రదేశా లతో సమన్వయం కొన సాగిస్తాం అని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ తెలిపారు. యుద్ధాన్ని ముగించాలంటూ మోడీ ఇచ్చిన పిలుపుపై మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన ఈ విధంగా బదులిచ్చారు. ఇక రష్యా , ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడంలో భారత పాత్ర గురించి ప్రశ్నించగా యుద్ధాన్ని ముగించి శాంతి స్థాపనకు పాటుపడాలనే ఆసక్తి ఉన్న ఏ దేశమైనా ఉక్రెయిన్ మిత్ర దేశాలతో కలసి పనిచేయాల్సిన అవసరం ఉంది అని పటేల్ పేర్కొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మోడీ ఫోన్లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించేందుకు చర్చలు, దౌత్య ప్రక్రియలే మార్గమని భారత ప్రధాని పునరుద్ఘాటించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. మోడీ అభ్యర్థన మేరకు ఉక్రెయిన్ విషయంలో రష్యాప్రాథమిక అంచనాలు ఏమిటన్నది పుతిన్ వివరిం చినట్లు సమాచారం. రష్యా, భారత్ దేశాధినేత మధ్య ఈ యేడాది అయిదు సార్లు ఫోన్ చర్చలు జరిగాయి. ఉక్రెయిన్‌పై దండయాత్ర ప్రారంభించిన సమ యంలోనూ మోడీ, పుతిన్‌తో ఫోన్లో మాట్లాడారు. ఇక, ఈ యేడాది సెప్టెంబరులో ఉజ్బెకిస్థాన్‌లోని సమర్‌కండ్‌లో ప్రత్యక్షంగా కలుసుకొన్నప్పుడు ఇది యుద్ధాల యుగం కాదు అంటూ మోడీ రష్యాకు హితవు పలికిన విషయం తెలిసిందే.

# వయనాడ్‌లో రాహుల్‌గాంధీ ఎన్నికపై

## పిటీషన్ విచారణార్హమైనది కాదు

## తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** కేరళలోని వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి 2019లో ఎన్నికైన కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ ఎన్నికను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. కేరళ హైకోర్టు 2019 అక్టోబరు 31న ఇచ్చిన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సరిత ఎస్.నాయిర్ సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను న్యాయమూర్తులు ఎ.ఎస్.బోపన్న, దీపాంకరదత్తాలతో కూడిన బెంచ్ తిరస్కరించింది. అయితే సరిత ఎస్.నాయర్ వయనాడ్, ఎర్నాకులం లోక్‌సభ నియోజక వర్గాలకు జరిగిన ఎన్నికలను సవాల్ చేస్తూ కేరళ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేయగా వాటిని హైకోర్టు తోసిపుచ్చిన సంగతి విదితమే. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికను సవాల్ చేస్తూ 2020 నవంబరు 2న నాయిర్ సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ విచారణ అర్హమైనది కాదంటూ సుప్రీంకోర్టు బెంచ్ తిరస్కరించింది. ఆ తర్వాత ఆమె తన పిటిషన్‌ను మళ్లీ పరిశీలించాలంటూ సుప్రీం కోర్టుకు ఆశ్రయించారు. శుక్రవారం కోర్టు ముందుకు ఈ విషమయమై విచారణకు రాగానే సుప్రీంకోర్టు ద్విసభ్య బెంచ్ ఆమె దరఖాస్తును పునఃపరిశీలించేందుకు అనుమతించింది. సుప్రీంకోర్టులో దాఖలైన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై పిటిషనర్ తరఫున వాదనలు విన్న తర్వాత.. ప్రస్తుత కోర్టు ఆదేశాలపై జోక్యం చేసుకుని ఆక్షేపణ తెలపడానికి తమకు ఏ కారణం కనబడటం లేదని, ఆ కారణంగా సదరు పిటిషన్ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను తోసిపుచ్చుతున్నామని సుప్రీంకోర్టు ద్విసభ్య బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. అప్పటి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎస్ఎ బాబ్డే నేతృత్వంలోని త్రిసభ్య బెంచ్ ముందుకు ఈ విషయం 2020 నవంబరు 2న విచారణకు వచ్చిన సంగతి విదితమే. అయితే రెండోసారి జరిగిన విచారణ సమయంలోనూ విడియో కాన్ఫరెన్స్ విచారణకు ఎవరూ అందుబాటులోకి రాలేదని, ఆ కారణంగా స్పెషల్ లీవ్ పిటిషన్ విచారణ అర్హమైనది కాదంటూ సుప్రీంకోర్టు చెప్పింది.



## గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలపై

# పార్టీలోనే పెరిగిన అసమ్మతి

**అహ్మదాబాద్, డిసెంబరు 17:** చరిత్రాత్మక విజయంతో గుజరాత్ అసెంబ్లీలో కొత్తప్రభుత్వం పాలనపగ్గాలు చేపట్టినా పార్టీలో అసమ్మతి సెగలు మాత్రం తగ్గలేదు. ఓటమి చెందిన అభ్యర్థులు తమతమ పరిధిలో బిజెపి కార్యకర్తలే తమకు చేసిన ద్రోహాన్ని నిలదీస్తున్నారు. మాజీ రాష్ట్ర మంత్రి నాను వానాని అయితే ఏకంగా బహిరంగ లేఖను విడుదలచేసారు. పార్టీ పనితీరును విమర్శించారు. గుజరాత్ బిజెపిలో చిన్న కార్యకర్తలను పట్టించుకునేవారు ఎవ్వరూ లేరన్నారు. ఈ ప్రస్తుత పరిస్థితి ఎంతో కలవరం కలిగిస్తోందని పేర్కొన్నారు. గతంలో ఉన్న బిజెపి కార్యకర్తల ఉత్సాహం 2022 అసెంబ్లీ ఎన్నికల్లో తాను చూడలేదని గతంలో కార్యకర్తలు స్వచ్ఛందంగా ఓటర్లను పోలింగ్‌కేంద్రాలకు తీసుకుని వచ్చేవారన్నారు. ఈసారి పోలింగ్‌కూడా తక్కువశాతంలోనే ముగిసిందని,బిజెపి పనితీరుకుఇదొక నిదర్శనమని పేర్కొన్నారు. పార్టీ పనితీరుపై మరోసారి సమగ్ర సమక్షీ జరగాల్సిందేనని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలు భిన్నంగా ఉన్నాయని, కాగితాలపైనే అంతా సవ్యంగా ఉందని చెపుతున్నారన్నారు. పార్టీ విధానం ఇలాగే కొనసాగితే కార్యకర్తల మనోధైర్యం దెబ్బతీసినట్లవుతుందన్నారు. ఇతర బిజెపి నాయకులు కూడా ఇదే ప్రశ్నలు సంధించారు. కాంక్రేజ్‌లో ఓటమి పాలయిన కిరిటిసింహ్ వాఘేలా మాట్లాడుతూ స్థానిక నాయకులు పార్టీకి వ్యతిరేకంగాపనిచేసారన్నారు. పార్టీ సభ్యులు పంచాయతీ ఎన్నికల్లో కూడా నెగ్గలేనివారు టికెట్లకోసం డిమాండ్‌చేస్తున్నారన్నారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసి తమకు హానిచేసారన్నారు. సోమనాథ్‌లో ఓటమి పాలయిన మాన్‌సింహ్‌పర్మార్‌మాట్లాడుతూ కొంతమంది ద్రోహులుగా మారారని, పార్టీ ఎప్పటికీ వారిని క్షమించదని విమర్శించారు. పటాన్ నియోజకవర్గంలో పోటీచేసి ఓడిపోయిన రాజుల్‌దేశాయి మాట్లాడుతూ స్థానిక నాయకులు, మున్సిపాలిటీపరిధిలో పార్టీ నేతలు తనకు వ్యతిరేకంగా పనిచేయడంవల్లనే ఓటమి పాలుకావాల్సి వచ్చిందని ఆరోపించారు.

# యుద్ధంలో మేమైనా గెలవాలి, లేదంటే ప్రపంచం నాశనమే: రష్యా హెచ్చరిక

**మాస్కో, డిసెంబర్ 17:** రష్యా అధ్యక్షుడు పుతిన్ సలహాదారుడు అలెగ్జాండర్ డుగిన్ చేసిన వ్యాఖ్యలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఉక్రెయిన్‌పై తమ దేశం సాగిస్తున్న యుద్ధంలో విజయం సాధించడం ద్వారా శాంతి నెలకొంటుందని డుగిన్ అన్నారు. లేదంటే ఈ యుద్ధం ప్రపంచ వినాశనానికి కారణమవుతుందని డుగిన్‌హెచ్చరించారు. డుగిన్ వ్యాఖ్యలు పుతిన్ ఆలోచనా ధోరణిని బయటపెడుతున్నట్లుగా విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుత యుద్ధం ఏకధ్రువ ప్రపంచానికి వ్యతిరేకంగా, బహుళ ధ్రువ ప్రపంచం కోసం అని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలు పరోక్షంగా ప్రపంచంపై అమెరికా ఆధిపత్యాన్ని సవాల్ చేయడానికే అన్నట్లుగా ఉన్నాయి. తమది ఆధిపత్యానికి వ్యతిరేకంగా మానవత్వం కోసం సాగిస్తున్న యుద్ధం అని కూడా ఆయన అన్నారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో తామైనా గెలవాలి లేదా ప్రపంచం నాశనం కావాలి అంటూ డుగిన్ హెచ్చరించారు. ఇప్పటివరకూ అమెరికా భాగస్వామిగా ఉన్న నాటో కూటమి ప్రత్యక్షంగా రష్యాతో యుద్ధానికి తలపడలేదు. ఒవేళ అలాంటి పరిస్థితి తలెత్తితే ఊహించనిరీతిలో యుద్ధంతీరు మారుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 164, ఒకరు మృతి

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,75,776

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 164 కేసులు నమోదయ్యాయి. ఒక్కరు మతి, ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,75,776కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,41,501 మంది కోలుకోగా 3608మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,667కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,306కి చేరగా,79,87,731 మంది వరకు కోలుకున్నారు.1,48,410మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,27,504కి చేరింది.అందులో 67,54,540 మంది కోలుకున్నారు.71,530మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,644కి చేరింది.అందులో 40,29,966మంది కోలుకున్నారు. 40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,298కి చేరింది.అందులో 35,56.196 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



## కరోనా ఆంక్షలను ఎత్తివేస్తున్న చైనా

### వచ్చే యేడాదికి 10 లక్షలకు పైగా కొవిడ్ మరణాలు!

### అమెరికా అంతర్జాతీయ సంస్థ వెల్లడి

**బీజింగ్, డిసెంబరు 17:** జీరో కొవిడ్ విధానంతో కొత్త తలనొప్పులు తెచ్చుకుని ప్రజాగ్రహంతో దిగివచ్చిన చైనా కరోనా ఆంక్షలను క్రమంగా ఎత్తేస్తోంది. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో నిబంధనలు ఎత్తేసిన చైనా టెస్టింగ్ సెంటర్లను కూడా మూసేస్తోంది. దీంతో ప్రతిరోజూ వేలాది కేసులు నమోదవుతున్నాయి. చైనా తీరు ఇలాగే కొనసాగితే వచ్చే యేడాది నాటికి ఆ దేశంలో కరోనా మరణాలు 10 లక్షలు దాటిపోతాయని అమెరికాకు చెందిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెట్రిక్స్ అండ్ ఎవాల్యుయేషన్ అంచనా వేసింది. వచ్చే యేడాది ఏప్రిల్ 1 నాటికి చైనాలో కేసులు పతాకస్థాయికి చేరుకుంటాయని, అప్పటికి మరణాలు 3,22,000కు చేరుకుంటాయని పేర్కొంది. అంతేకాదు, అప్పటికి చైనా జనాభాలో మూడొంతుల మంది కరోనా బారినపడతారని ఐహెచ్ఎంఇ డైరెక్టర్ క్రిస్టోఫర్ ముర్రే తెలిపారు. చైనా నేషనల్ హెల్త్ అథారిటీ చివరిసారి డిసెంబరు 3న కరోనా మరణాలను నివేదించింది. కరోనా ఆంక్షలు ఎత్తివేసిన తర్వాత నుంచి ఇప్పటివరకు అధికారికంగా కరోనా మరణాలను వెల్లడించలేదు. చైనా అధికారులు చెబుతున్న దాని ప్రకారం ఆ దేశంలో ఇప్పటి వరకు 5,235 మంది మాత్రమే కరోనా కారణంగా మృతి చెందారు. ప్రపంచంలోనే అత్యంత కఠినంగా కరోనా ఆంక్షలు అమలు చేస్తున్న చైనా ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత పెరగడంతో ఈ నెలలో ఆంక్షలను ఎత్తివేసింది. అయితే ఇప్పుడు వైరస్ మరింత వేగంగా వ్యాప్తి చెందుతుండడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. వచ్చే నెలలో చైనా జరుపుకోనున్న కొత్త సంవత్సరం వేడుకల నాటికి దేశంలోని అందరికీ కరోనా సోకుతుందన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.



## చొరబాట్లు, స్మగ్లింగ్ కట్టడిపైనే తూర్పురాష్ట్రాల ఫోకస్

## అమిత్‌షా అధ్యక్షత బెంగాల్‌లో సమావేశం

**కోల్‌కత్తా, డిసెంబరు 17:** అక్రమ చొరబాట్లు, సరిహద్దుల్లో స్మగ్లింగ్, ఇతర కీలక అంశాలతో పాటు భారత్ బంగ్లాదేశ్ సరిహద్దులపైనా తూర్పుజోనల్ మండలి సమావేశంలో చర్చలు జరిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అధ్యక్షతన జరిగిన2 5వ తూర్పుప్రాంత జోనల్ మండలి సమావేశంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్, బీహార్ సిఎం తేజస్వియాదవ్ తదితరులు పాల్గొన్నారు. రవాణా సౌకర్యాలు, రాష్ట్రాలపరంగా జలవనరుల భాగస్వామ్యం వంటివి కూడా ఇజడ్‌సి సమావేశంలో చర్చకు వచ్చాయి. సమావేశంలో ఒడిశామంత్రి ప్రదీప్ అమత్‌కూడా ఈ సమస్యను లేవ నెత్తారు. అమిత్‌షాతోపాటు ఐదుగురు హోం మంత్రిత్వ శాఖ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. బీహార్‌సిఎం నితీష్ కుమార్, ఒడిశా సిఎం నవీన్ పట్నా యక్‌లు ఈ సమావేశానికి హాజరు కాలేదు. తమ ప్రతినిదులను పంపించారు. సమావేశం తర్వాత అమిత్‌షా బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఆమె ఛాంబర్‌లోకలిసారు. సచివాలయంలోని 14వ అంతస్తులో సిఎం మమతా బెనర్జీ చాంబర్ ఉన్న సంగతి తెలిసిందే. అక్కడినుంచి కేంద్ర మంత్రి అధికారులు మేఘాలయ రాజధాని షిల్లాంగ్‌కు బయలుదేరి వెళతారు.



బెర్లిన్ నగరంలో పగిలిన

# అతిపెద్ద ఆక్వేరియం

## 1500 చేపలు మృతి

## పదిలక్షల లీటర్ల నీరు వృధా

**బెర్లిన్, డిసెంబరు 17:** జర్మనీ రాజధాని బెర్లిన్‌నగరంలోని అత్యంత రద్దీగా ఉన్న ప్రాంతంలో అతిపెద్ద ఆక్వేరియం పగిలిపోవడంతో పదిలక్షల లీటర్ల నీరు రోడ్లపైకి ఎగచిమ్మడంతో పాటు 1500కిపైగా వివిధ రకాల చేపలు మృతిచెందాయి. ఈ చేపలు కూడా కొన్ని ఎగురుకుంటూ హోటల్ లాబీలోకి పోయాయి. సమీపంలోని వీదుల్లోకి గాజు ముక్కలు కూడా ఎగిసిపడ్డాయి. 14 మీటర్ల ఎత్తయిన ఈ ఆక్వేరియం పగిలిపోవడానికి గల కారణాలు తెలియరాలేదు. సిలిండర్ ఆకారంలోని ఆక్వాడామ్ ఆక్వేరియం ఉదయం 5.50 గంటలకు పగిలి పోయిందని పోలీసులు తెలిపారు. హోటల్ కాంప్లెక్స్‌లో ఏర్పాటుచేసిన అక్వేరియం పగిలిపోవడం వల్ల మొత్తం గ్రౌండ్‌ఫ్లోర్ లోకి నీళ్లు చేపలు వచ్చిచేరినట్లు తెలిపారు. రాడిసన్ బ్లూ హోటల్‌లోని అతిథులు ఈ పెద్దశబ్దాలకు తాము ఒక్కసారిగా లేచామని చిన్నపాటి భూకంపం వచ్చినట్లుగా శబ్దాలు వచ్చాయని తెలిపారు. హోటల్ లాబీని ఈ ఆక్వేరియం శకలాలు ధ్వంసం చేసాయి. ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలు కావడంతో వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్సలుచేయించారు. అయితే ఆక్వేరియంలో ఉన్న చేపలు మొత్తం చనిపోయినట్లు పోలీసులు ధృవీకరించారు. సునామి తరహాలో నీళ్లు కొట్టుకు వచ్చినట్లు బెర్లిన్ మేయర్ ఫ్రాన్‌జికా గిఫీ తెలిపారు. ఉదయంపూట జరగడంవల్ల కేవలం కొద్దిమంది మాత్రమే ఆప్రాంతంలో ఉన్నారని లేనిపక్షంలో మరింతగా గాయాలు అయ్యేవని తెలిపారు. ఆక్వేరియంలోని 1500 చేపలను రక్షించలేకపోయామని అన్నీ చని పోయినట్లు వివరించారు. వంద మందికిపైగా అత్యవసర సిబ్బంది పగిలిన ఆక్వేరియం ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలుచేపట్టారు. 2004లో ఈ సిలిండర్ ఆకారంలోని ఆక్వాడోమ్‌ను ప్రారంభించారు. పర్యాట కులను ఆకర్షించేందుకు జర్మనీ రాజధాని బెర్లిన్‌లో ఈ ఆక్వాడోమ్ ఏర్పాటయింది. రాడిసన్ బ్లూ హోటల్‌బయట ఉన్న ప్రాంతంలో ఈ ఆక్వేరియం ఏర్పాటుచేసారు. సందర్శకులు వీక్షించేందుకు వీలుగా కూడా ఏర్పాట్లుచేసారు.

## మేఘాలయ, త్రిపుర రాష్ట్రాల్లో

# మోడీ ఎన్నికల ప్రచారం షురూ

### పలు ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** వచ్చే యేడాది ఫిబ్రవరి ఎన్నికలు జరగనున్న మేఘాలయ, త్రిపుర రాష్ట్రాల్లో ప్రధాని మోడీ ఆదివారం సుడిగాలి పర్యటన చేపట్టనున్నారు. దాదాపు రూ.6,800 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. షిల్లాంగ్‌లోని నార్త్ ఈస్టర్న్ కౌన్సిల్ స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొననున్నారు. ఎన్ఇసి 1972, నవంబరు 7న ప్రారంభమైంది. వివిధ ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా ఈశాన్య ప్రాంతాల్లో సాంఘిక, ఆర్థికాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తోంది. రవాణా సౌకర్యాలు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో విద్య, వైద్యం, క్రీడలు, వ్యవసాయం, పర్యాటకం తదితర రంగాల్లో పౌరులు అభివృద్ధి చెందేలా కృషి చేస్తోంది. స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోడీ ప్రసంగించనున్నారు. దాదాపు రూ.2,450 కోట్లతో చేపట్టనున్న వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్రంలో టెలికం సేవలను అభివృద్ధి చెందేలా అగర్తల బైపాస్ రోడ్డు విస్తరణ చేపట్టారు. దీనిని ప్రధాని లాంఛనంగా ప్రారంభించనున్నారు. అంతేకాకుండా ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన కింద 230 కిలోమీటర్ల పొడవైన 32 రహదారులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఆ తర్వాత ఆనంద్‌నగర్‌లోని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, అగర్తలలోని గవర్నమెంట్ డెంటల్ కాలేజీలను ప్రధాని ప్రారంభించనున్నారు.

## ప్రపంచదేశాల్లో 65.72 కోట్లకుపెరిగిన వైరస్‌కేసులు

## 66.70 లక్షలకు పెరిగిన కరోనా మరణాలు

జెనీవా, డిసెంబరు 17: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 65.72 కోట్లమందికికరోనాసోకి వారిలోఒ 66.70 లక్షలమంది చనిపోయారు. మరో 38,007 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.11 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.94 కోట్లమంది వరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.13 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.72 లక్షలమందిచనిపోయారు. మరో 7776 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.51 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 43లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 1.20 కోట్లమందికిపైగా కరోనా కేసులునమోదయ్యాయి. వారిలో 15.73 లక్షలమందిచనిపోయారు. మరో 9320 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.54 కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.90 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.32కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.05 లక్షలమందిచనిపోయారు. మరో 9732 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# ఎంవిఎ ఆధ్వర్యంలో ముంబయిలో హల్లాబోల్ ర్యాలీ



**ముంబయి, డిసెంబరు 17:** మహారాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై తీవ్రస్థాయి నిరసన వ్యక్తంచేస్తూ ఉద్ధవ్‌థాకరే నేతృత్వంలోని మహావికాస్ అగాఢి కూటమి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించింది. ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అనుసరిస్తోందంటూ ర్యాలీలో నినాదాలుచేసారు. బైకుల్లాలోని జెజె ఆసుపత్రినుంచి బయలుదేరిన ఈ ర్యాలీ ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినస్ వద్దముగిసింది. ఏక్‌నాథ్‌షిండేబిజెపి ప్రభుత్వం మహారాష్ట్ర యోధుడు ఛత్రపతిశిఆజీ మహారాజ్‌ను అవమానించిందని, సామాజిక సంస్కరణల రూపశిల్పులు వమాత్మా జ్యోతిభా పూలే, సావిత్రిబాయ్‌పూలేలను గవర్నర్ భగత్‌సింగ్ కోష్యారి ఇతరులు కించపరిచారని నేతలు ఆరోపించారు. అలాగే మహారాష్ట్ర కర్ణాటక సరిహద్దు వివాదాలను పెంచిపోషిస్తున్నారని, మహారాష్ట్రకు వచ్చిన ప్రాజెక్టులు ఇతరప్రాంతాలకు తరలిపోతున్నాయని, ఇదంతా షిండే ప్రభుత్వ వైఖరివల్లనేనంటూ ఎంవిఎనేతలు దుయ్యబట్టారు. థాకరేగ్రూప్‌నకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ఎన్‌సిపి, కాంగ్రెస్ పార్టీలు కలిసి ఉమ్మడిగా ఈ ర్యాలీనినిరణయించాయి. బ్యానర్లు, ప్లకార్డులు, శివాజీ మహారాజ్, ఫూలే, బాల్‌థాకరే చిత్రాలున్న బ్యానర్లను చేతబట్టి ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీకి ముందు సునీల్ తత్కరే మాట్లాడుతూ కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మయి మహారాష్ట్రను అవమానించారని, కొన్ని ప్రాంతాలను తమవేనని చెపుతూ వాటిని ఆక్రమించుకుంటున్నా షిండే ప్రభుత్వంస్పందించలేదని దుయ్యబట్టారు. ఎంవిఎ ర్యాలీకి ప్రతిగా బిజెపి కూడా 'మాఫీ మాంగో' ర్యాలీనిచేపట్టింది. ముంబయిలోని ఆరు పార్లమెంటరీ నియోజకవర్గాలపరిధిలో ఈ నిరసనప్రదర్శనలు ర్యాలీలునిర్వహించింది. శివసేననేత సంజయ్‌రౌత్ డా.బిఆర్ అంబేద్కర్ జన్మస్థలంపై వివాదం లేవనెత్తుతున్నారని, పార్టీనేత సుష్మ అంధేర్ హిందూ దేవుళ్లు, మఠాధిపతులను అవమానిస్తున్నారని నిరసనలు తెలిపారు. ఎంవిఎ నేతలు క్షమాపణలు చెప్పాని బిజెపి ఆరోపించింది. ప్రత్యేకించి ఉద్ధవ్‌థాకరే వీటన్నింటికీ బాధ్యులని పేర్కొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానా పాటోల్ మాట్లాడుతూ ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, ప్రజాగ్రహాన్ని నిరసన ర్యాలీతో ప్రభుత్వానికే తెలియజేసామని బిజెపి ప్రజల మనోభావాలనుంచి మళ్లించేందుకు జిమ్మిక్కులుచేస్తోందని విమర్శించారు



# నిండుచూలాలిపై దుండగుల దాడి

**లక్నో, డిసెంబరు 17:** నిండుచూలాలు అని కూడా చూడకుండా కొందరు గూండాలు ఘోరంగా దాడిచేసారు. అందుకు సంబంధించిన ఘటన నెట్టింట వైరల్‌కావడంతో పోలీసులు సీరియస్ అయి కేసునమోదుచేసుకుని దర్యాప్తుచేయడం ప్రారంభించారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం సందీప్ అనే యువకుడు ఆతడి భార్య ఉపాసనపై కొందరు దుండగులు ఘోరంగా దాడిచేసారు. కొందరు దుండగులు వచ్చి ఆయువకుడిని ఆతడి మామగురించి ఆరాతీసారు. ఐతే ఆ యువకుడు ఆతని మామగురించి సరైన సమాచారం ఇవ్వడంలేదని వారంతా దుర్భాషలాడటంప్రారంభించారు. దీన్ని సందీప్ వ్యతిరేకంచడంతో ఆతడిపై దుండగులు దాడిచేయడంప్రారంభించారు. దాడిన ఆపేందుకు సందీప్‌భార్య ఉపాసన ప్రయత్నించగా ఆమెపైకూడా దారుణంగా దాడిచేసారు. దీనితో ఉపాసన స్పృహతప్పి పడిపోయింది. తర్వాత వారికేకలు విని స్థానికులు రావడంతో గొడవ సద్దుమణిగింది. ఈ మేరకు పోలీసులు నిందితులు రవీంద్ర, మన్మోహన్, మన్మోహన్‌కుమారుడు ఆదేశ్‌లుగా గుర్తించి కేసునమోదు చేసారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఫి శైలేంద్ర భాజ్‌పాయ్ వెల్లడించారు.

# నిమ్స్ న్యూరో విభాగంలో రెండు కోట్లతో అత్యాధునిక పరికరాలు



● ప్రారంభించిన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** డయాలసిస్‌రోగులకు సేవలందించే విషయంలో రాష్ట్రం ముందుందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. ఈమేరకు శనివారం నిమ్స్ ఆసుపత్రి న్యూరో విభాగంలో రూ.2కోట్లతో ఏర్పాటు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యులు నిత్య విద్యార్థులేనని కొత్తగా వస్తున్న మార్పులు ,సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాల్సి ఉంటుందన్నారు. దేశంలో సింగిల్ యూజ్ ఫిల్టర్ డయాలసిస్ సిస్టమ్‌ను ప్రభుత్వ దవాఖానల్లో అందుబాటులోకి తెచ్చిన మొందటిరాష్ట్రం తెలంగాణ అన్ని చెప్పారు. గతంలో ఇది కార్పొరేట్ హాస్పిటళ్లకే పరిమితమైందన్నారు. ప్రభుత్వ దవాఖానాల్లో ఆరోగ్యశ్రీ కింద ఒక్కరూపాయి ఖర్చు పెట్టకుండా పేద ప్రజలకు సింగిల్ యూజ్ ఫిల్టర్ సిస్టం ద్వారా డయాలసిస్ అందిస్తున్నామన్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిరోజు 10వేలమందికి డయాలసిస్ చేస్తున్నానమి వెల్లడించారు. డయాలసిస్ చేయించుకునేవారికి బస్‌పాస్, పెన్షన్లు ఉచితంగా మందులు అందిస్తున్నా మన్నారు. ప్రతిఏటా ఆరోగ్యశ్రీకింద రూ.1000కోట్లు, అత్యాధునిక వైద్య పరికరాల కోసం రూ.150కోట్లు మంజూరు చేశామన్నారు. శుద్ధిచేసిన తాగునీరు అందిస్తున్న మొదటిరాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు.

**కెసిఆర్ కిట్ ఎంతో ఉపయోగకరం : ఆసక్తికర ట్వీట్**

రాష్ట్రంలోని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కేసీఆర్ కిట్ ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్‌రావు అన్నారు. కేసీఆర్ కిట్‌పై మంత్రి శనివారం ఆసికర ట్వీట్ చేశారు. ఒక మహిళకు ఇచ్చిన కేసీఆర్ కిట్‌ను చూస్తూ బుడతడు తాత.. తాత.. అంటూ ఆడుతున్న చిన్నారి సంబరం చూస్తేత మనస్సు పొందిపోర్లుతుందన్నారు. తల్లికి మేనమామగా, బిడ్డకు తాతయ్యగా కేసీఆర్‌గారు అందించిన కేసీఆర్ కిట్ ఆప్యాయతతో కూడిన సరంక్షణను అందిస్తుందని మంత్రి ట్విట్టర్‌లో ట్వీట్ చేశారు.



డిజిపి కార్యాలయంలో జరిగిన కేన్సర్ నిర్ధారణ వైద్య శిబిరంలో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది

## డిజిపి కార్యాలయంలో కేన్సర్ నిర్ధారణ వైద్యశిబిరం

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్ర డిజిపి కార్యాలయంలో శనివారం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం ఏర్పాటయ్యింది. ఒమెగా ఆసుపత్రి ఆ ధ్వర్యంలో పోలీసు సిబ్బంది కోసం ఉచితంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని పోలీసు సంక్షేమ విభాగం అదనపు డిజి విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో అలసట లేకుండా పనిచేస్తున్న పోలీసులు తమ ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పని ఒత్తిళ్లు పోలీసులకు సహజమే అయినా ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని, ఈ విషయంలో ఎంతమాత్రం అశ్రద్ధ వహించరాదని ఆయన సూచించారు. పోలీసులు క్రమం తప్పకు ండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. కాగా ఈ శిబిరంలో ఒమెగా ఆసుపత్రి చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్టు డాక్టర్ మోహన్ వంశీతో పాటు ఐదుగు రు సీనియర్ వైద్యులు, 20 మంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఈ శిబిరంలో డిజిపి కార్యాలయం, ఇంటెలిజెన్స్ విభాగం, సిఐడి, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్, కమ్యూనికేషన్స్ తదితర విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది 544 మంది హాజరై పరీక్షలు చేయించుకున్నారు. కాగా పరీక్షల అనంతరం ఒమెగా ఆసుపత్రి చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్టు డాక్టర్ మోహన్ వంశీ మాట్లాడుతూ పరీక్షల సందర్భంగా ఎవరికైనా క్యాన్సర్ లక్షణాలు వుంటే తదుపరి చికిత్స విషయంలో వారికి సమాచారం అందిస్తామని చెప్పారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయి

ఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని అఃల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ విమర్శించింది. విద్యార్థుల పట్ల చిన్నచూపు చూస్తూ.. విద్యార్థుల సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యార్థులకిచ్చే స్కాలర్‌షిప్‌ను ఎగ్గొట్టి కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టేలా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఉన్నత విద్యా సంస్థలను కేటాయించడం లేదన్నారు. దీనిపై రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు ఏమీ మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులను పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన పెండింగ్ స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలో చెలగాటం ఆడుతోందని మణికంఠ, లక్ష్మణ్ మండిపడ్డారు. జిల్లాకొక నవోదయ పాఠశాల ఏర్పాటు చేయాలని తెలంగాణ విభజన హామీ చట్టంలో ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 8 సంవత్సరాలు కావస్తున్నా.. కేంద్రం ప్రభుత్వం విభజన హామీ చట్టాలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. కేంద్రం గుజరాత్ రాష్ట్రానికి కేటాయింపులు ఎక్కువగా చేస్తూ.. తెలంగాణ రాష్ట్రానికి కేటాయించకుండా కక్ష పూరితంగా వ్యవహరిస్తోందన్నారు. కేంద్రంలోని బీజేపీ రూపొందించిన జాతీయ విద్యా విధానం-2020ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-5

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 17:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 5 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,232 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4501 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,82,01,370మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,080మంది కోలుకోగా (99.51శాతం) శనివారం 9 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 41కు చేరింది. శనివారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో నలుగురికి కరోనా పాజిటీవ్ కేసు నమోదైంది.

## పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డితో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నేతల భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షులురేవంత్‌రెడ్డిని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నేతలు కలిసారు. ఎస్సీ వర్గీకరణపై కేంద్రం వైఖరిని పార్లమెంటులో ఎండగట్టాలని నేతలుకోరారు. వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని రావాలని విజ్ఞప్తిచేశారు. కాంగ్రెస్ పార్టీ తరుపున పార్లమెంటులో వర్గీకరణపై ప్రశ్నింస్తామని రేవంత్ హామి ఇచ్చారు. పార్టీ నేతల్లో ఎవరికి అవకాశం వచ్చినా సమావేశాల్ల ఈ అంశాన్ని ప్రస్తావిస్తామన్నారు.

## దేహదారుఢ్య పరీక్షల్లో అపశ్రుతి

**వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త :** పోలీస్ నియామకల్లో భాగంగా కేయూ మైదానంలో నిర్వహిస్తున్న దేహ దారుఢ్య పరీక్షల్లో భాగంగా నిర్వహించిన 1600 మీటర్ల పరుగు అనంతరం అస్వస్థతకు గురైన అభ్యర్థిని ఎంజీఎంకు పోలీస్ అధికారులు తరలించారు. అభ్యర్ది అస్వస్థతకు గురైనట్లు సమాచారం అందుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ఎంజీఎం చేరుకొని అస్వస్థతకు గురైన అభ్యర్థికి అందిస్తున్న చికిత్సను పరిశీలించడంతో పాటు అభ్యర్థి యోగక్షేమాలను అడిగి తెలుసుకొని అస్వస్థతకు గురైన అభ్యర్దికి మెరుగైన చికిత్స అందించాల్సిందిగా పోలీస్ కమిషనర్ సూచించారు.



నిరుద్యోగులతో కలిసి మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

## టైపిస్ట్ పోస్టులు భర్తీ చేయకుంటే పబ్లిక్ సర్వీస్ కమిషన్ ముట్టడి

బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** గ్రూప్ 3, 4లలో టైపిస్టు పోస్టులను భర్తీ చేయాలని లేకుంటే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపి. ఆర్.కృష్ణయ్య అన్నారు. శనివారం బిసి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు టైపిస్టు నిరుద్యోగులతో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఇంటర్ నుంచి మొదలుకుని ఒకేషనల్ పాలిటెక్నిక్, ఐటిఐ వంటి వృత్తివిద్యా కోర్సుల పేరుతో టైప్‌రైటింగ్‌కోర్స్‌ను ప్రవేశపెట్టి సర్టిఫికేట్లు జారీచేసిన ప్రభుత్వం గ్రూప్-4 నోటిఫికేషన్‌లో టైపిస్టు పోస్టులు ఎందుకు వేయలేదో చెప్పాలన్నారు. దీనివల్ల ఆ కోర్సులు చేసిన దాదాపు లక్షమంది విద్యార్థులు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎస్‌బిటిఈటిలో రిజిస్టర్ అయిన 319 ఇనిస్టిట్యూషన్ల నుంచి టైపింగ్ అండ్ షార్ట్ హ్యాండ్ అర్హత పొంది ఉద్యోగాల కోసం వేచి చూస్తున్న నిరుద్యోగులు గ్రూప్4 నోటిఫికేషన్లలో టైపింగ్ పోస్టుల లేకపోవడంతో తమను వారి బాధను వెల్లడించారని నిరుద్యగుల యువతకోసం ఎన్నో పోరాటల చేసిన బిసి సంక్షేమసంఘం టైపిస్టు నిరుద్యోగులకు సైతం అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 2015లో ఇచ్చిన జీవోనెంబర్ 330 ప్రకారం టైపిస్టు పోస్టులను భర్తీ చేయాలని లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, టైపిస్ట్ నిరుద్యోగులు వీరేశ్, గిరీష్, బిసి సంఘం నాయకులు భూపేష్‌సాగర్, రాజ్‌కుమార్, పగిళ్ల సతీష్, మంజుల, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వయోధికులను ఆదుకోనివాడు మనిషే కాదు

● హోంమంత్రి మహమూద్‌అలీ

**హైదరాబాద్ (రవీంద్రభారతి), డిసెంబరు 17, ప్రభాతవార్త :** వయోధికులు నియమ నిబద్ధ తలతో, మానవత్వం, సేవాతత్పరతతో వారి కుటుంబంతోపాటు సమాజానికి విశేష సేవ లందించిన విజ్ఞానులు, అనుభవజ్ఞులు, యావత్ సమాజానికి గొప్పసంపదని, వారికి ఎంత సేవచేసినా తక్కువేనని, కని, పెంచి, పోషించిన మంచి జీవితాన్నిచ్చిన వయోధిక తల్లిదండ్రులను, వయోధికులను ప్రతీఒక్కరూ ఆదరించి, సేవలందించాలని, వారికి దేవుడు తప్పక మేలుచేస్తాడని, అలాచేయని వాడు మనిషే కాదని హోంమంత్రి మహమూద్‌అలీ అన్నారు. పెద్దలను అన్నివిధాలా గౌరవించి వారి శుభాశీస్సులు అందుకున్నవారు తప్పకుండా అత్యున్నత శిఖరాలకు చేరుకుని పేరుప్రఖ్యాతులు పొందు తారని ఆయన స్పష్టం చేశారు. ఇక వయోధికుల దినోత్సవమంటే స్వాతంత్ర్య దినోత్సవంతో సమానం, ముఖ్య మని ఆనందోత్సాహాలను వ్యక్తపరి చారు. వయోజనుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వారు ప్రభుత్వానికి అందించిన నివేదన పత్రంలో సమస్యలను, డిమాండ్లను ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్లి అవన్నీ తప్పకుండా పరిష్కరిస్తానని, కోరినవాటికంటే ఎక్కువే చేస్తామని భరోసానిచ్చారు. రాష్ట్ర వయోధికుల సంఘం (టస్క), రాష్ట్ర దివ్యాంగుల సాధికారత, సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్ జెండర్స్ శాఖ, ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రవీంద్రభారతిలో వయోధికుల దినోత్సవం, సంస్థ ఆరవ వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకొని సీనియర్ సిటిజెన్స్ నూతన సంవత్సర డైరీ 2023, పిలుపు మ్యాగజైన్ ఆవిష్కరించారు. 33 జిల్లాల్లో జిల్లాకు ముగ్గురు చొప్పున విశేష సేవలందిస్తున్న సీనియర్ సిటిజన్స్‌కు ఘనంగా సన్మాన కార్యక్రమాలు జరిగాయి. సంస్థ అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు ఆర్.నరసయ్య, పి.నరసింహారావు నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహమూద్‌అలీ, విశిష్ట అతిథులుగా సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్సీ, చీఫ్‌విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, జస్టిస్ చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లు అంటే చాలా గౌరవమని, వారికి నగరంలో కార్యాలయం, ప్రతిజిల్లా కేంద్రంలో అన్ని సౌకర్యాలతో వసతిఏర్పాటు చేయడంతోపాటు వారి డిమాండ్లు నెర వేర్చడం, సమస్యలను పరిష్కరించడం, కోర్కెలు తీర్చడంలో తనవంతు సంపూర్ణ సహకారం ఎల్లవేళలా ఉంటుందని హామీనిచ్చారు. సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్రంలో 40 లక్షల మంది వయోధికు లున్నారని, అన్ని కులాలు, వర్గాల వారికి ఆత్మగౌరవంగా బతికేందుకు ఉచితంగా కల్పిస్తున్న కనీసం ఒక ఎకరం భూమి, ఆత్మగౌరవ భవన నిర్మాణానికి కోటి రూపాయల నిధులను, ప్రతీ మున్సిపాలిటీల్లో డే కేర్ సెంటర్లను, రాయితీలతో ఆర్టీసిలో బస్‌పాస్, ఉచిత వైద్యసహాయానికై హెల్త్‌కార్డులతో పాటు ముఖ్యంగా శాసనసభ, శాసనమండలిలో ఒక్కో సీటు కేటాయించడం తదితర డిమాండ్లతో మంత్రులకు వినతిపత్రం సమర్పిం చారు. సుధాకర్‌రెడ్డి రాష్ట్ర జనాభాలో 11 శాతమున్న సీనియర్ సిటిజన్లకు బడ్జెట్‌లో అరకొర నిధుల కేటా యింపు, అవీ సక్రమంగా వినియో గించకపోవడం, తగిన ప్రాతినిధ్యం లేకపోవడం విచారకరమని, ముఖ్యమంత్రి కెసిఆర్‌తో చర్చించి వీరికి న్యాయం జరిగే తోడ్పడతానని స్పష్టం చేశారు. జస్టిస్ చంద్రకుమార్ సీనియర్ సిటిజన్లకు ముఖ్యంగా వైద్యసదుపాయాలు అందించి ఆరోగ్యవంతులుగా ఉంచగలిగితే వారు తమకుతామే సుఖజీవితాన్ని గడిపే అవకాశముంటుందని, వీరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ తప్పక అందిస్తూ వారికి ప్రభుత్వాలు కల్పిస్తున్న సదుపా యాల గురించి వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కలిగించాలని ప్రభుత్వాన్ని కోరా రు. వారికి అన్నివేళలా అందుబాటులో వుంటూ వారి సమస్యలకు ఉచిత న్యాయసలహాలు అందిస్తానని వాగ్దానం చేశారు. చివరిగా మంత్రుల చేతులమీదుగా విశిష్ట సేవలందించిన సీనియర్ సిటిజన్లను ఘనంగా సత్కరించారు.



జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభిస్తున్న మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి తదితరులు

# పీపుల్ పర్సెప్షన్ సర్వేలో హైదరాబాద్‌ను ముందంజలో ఉంచాలి

మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** నగరంలో ఈజీ ఆఫ్ లివింగ్ కోసం పీపుల్స్ పర్సెప్షన్-2022లో పాల్గొని హైదరాబాద్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి ప్రజలను కోరారు. హైదరాబాద్ నగర నివాసితులకు జిహెచ్‌ఎంసి అందిస్తున్న మౌలిక సదుపాయాలపై సేవలపై కేంద్ర పట్టణ, హౌజింగ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 10లక్షల జనాభా ఉన్న పట్టణాల నుంచి నవంబరు 9వ తేది నుంచి డిసెంబరు 23వ వరకు నిర్వహించే ఈజీ ఆఫ్ లివింగ్ కోసం చేపట్టే పీపుల్స్ పర్సెప్షన్ సర్వే-2022 నిర్వహిస్తున్న నేపథ్యంలో నగర నివాసితులను మన హైదరాబాద్ నగరానినన అగ్రగామిగా ఉండే విధంగా సర్వేలో అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తపరచాలన్నారు. కేంద్ర పట్టణాభివృద్ధి, హౌజింగ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఒక్కోక్క సంవత్సరం ఒక్కోక్క అంశంపై ప్రజల నుంచి ప్రభుత్వం అందిస్తున్న సేవలపై సర్వే సేకరిస్తుందన్నారు. ఈనేపథ్యంలో ఈజీ ఆఫ్ లివింగ్ కోసం చేపట్టే పీపుల్స్ పర్సెప్షన్ సర్వేలో నగరాలలో ఇంటి అద్దె, వైద్యం, ప్రజా రవాణతో పాటు రిక్రియేషన్ అంశాల గురించి 17 ప్రశ్నలపై తమ అభిప్రాయాన్ని తెలియజేయాలన్నారు. ఈ సర్వేలో పాల్గొనేవారు †https//eol/2022.org గానీ క్యూర్ ఆర్ కోడ్ వినియోగించుకుని తెలంగాణ రాష్ట్రాన్ని ఎంపిక చేసిన తరువాత హైదరాబాద్ నగర యుఎల్‌బి కోడ్ 800935ని సైతం ఎంపిక చేయాలన్నారు. నిర్దేశించిన 17 ప్రశ్నలపై మంచి అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తే దేశంలో హైదరాబాద్ అగ్రగామిగా నిలిచి అవార్డు పొందుతుందన్నారు.

# వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లకు మీటరు పెట్టాలి

**వ్యవసాయానికి వాడుతున్న కరెంట్ లెక్కలు తీయాలి**

**తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ ఛైర్మన్ శ్రీరంగరావు**

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** వ్యవసాయ రంగానికి వినియోగిస్తున్న విద్యుత్‌కు సంబంధించిన లెక్కలు తీయాలని తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ ఛైర్మన్ శ్రీరంగరావు స్పష్టం చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో శనివారం మీడియాతో మాట్లాడుతూ వ్యవసాయ ట్రాన్సార్మర్లు, ఫీడర్ల వద్ద మీటర్లు పెట్టాలని సూచించారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ఉచితంగా విద్యుత్‌ను సరఫరా చేస్తున్నందున రైతాంగం పొదుపుగా వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 13 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉండగా ఇప్పుడు వాటి సంఖ్య 25 లక్షలకు చేరిందని చెప్పారు. ఇదే సమయంలో లక్షకు పైగా అనధికారిక వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని వెల్లడించారు. ఈ అనధికార కనెక్షన్లను రెగ్యులరైజ్ చేయాల్సిన బాధ్యత డిస్కంలపై ఉందని తెలియచేశారు.

కాగా రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల నుండి భారీగా బకాయిలు ఉన్నాయని వివరించారు. 8 ప్రభుత్వ శాఖల నుండి విద్యుత్ పంపిణీ సంస్థలైన డిస్కంలకు 20,841 కోట్ల రూపాయల మేర బకాయిలు ఉన్నాయని ఆయన వెల్లడించారు.

ఒక్క నీటి పారుదల శాఖ నుంచే 9,268 కోట్ల రూపాయలు బకాయి ఉందని పేర్కొన్నారు. ఎత్తిపోతల పథకాలకు భారీగా విద్యుత్‌ను వినియోగిస్తున్నారని, ప్రభుత్వం ఈక్విటీ ద్వారా రూ.7,961 కోట్లు అందించిందని పేర్కొన్నారు. మరోవక్క రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని తెలిపారు. అన్ని కేటగిరీలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు విద్యుత్ పంపిణీ సంస్థలను బలోపేతం, మెరుగుపరిచే బాధ్యత వినియోగదారులపై కూడా ఉందని తేల్చిచెప్పారు. విద్యుత్ పంపిణీ సంస్థలు 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లావాదేవీలు, ఆదాయ, వ్యయాలు, నిర్వహణ తదితర వాటిపై ఇటీవల సమర్పించిన ప్రతిపాదనల్లో కరెంటు చార్జీలు పెంచాలని ఎక్కడా చెప్పలేదని స్పష్టం చేశారు.

# జికె వైర్స్ పరిశ్రమలో అగ్నిప్రమాదం

● రూ.20 లక్షల వరకు ఆస్తి నష్టం

**చిన్నశంకరంపేట, డిసెంబరు 17, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తూ పరిశ్రమలో మంటలు వాపించి ఆస్తినష్టం వాటిల్లిన సంఘటన చిన్నశంకరంపేట పట్టణంలో శనివారం జరిగింది. స్థానికులు, పరిశ్రమలో పనిచేసే సిబ్బంది తెలిపిన వివరాలు.. పట్టణ కేంద్రంలోని జీకే వైర్స్ పరిశ్రమలో వివిధ గ్రామాలకు చెందిన కార్మికులు రోజూ పనికి వెళ్తుంటారు పరిశ్రమలో అట్టపెట్టెలు భద్రపరిచే గది నుండి ఒక్కసారిగా మంటలు వ్యాప్తించడంతో కార్మికులు బయటకు పరుగులు తీశారు. మంటలు నిమిషాల వ్యవధిలో వ్యాప్తి చెందడంతో చుట్టూ ఉన్న పరిశ్రమలో పనిచేసే కార్మికులు, చిన్నశంకరంపేట, రుద్రారం గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలి అక్కడికి చేరుకున్నారు. పరిశ్రమలో ఎం జరుగుతుందో తెలియక కార్మికుల కుటుంబసభ్యులు ఆందోళనకు గురయ్యారు. విద్యుత్తు తీగల షాట్‌సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగిందని యజమాన్యం తెలిపారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో రామాయంపేట, మెదక్, గజ్వేల్, కామారెడ్డి నుండి ఫైర్ ఇంజన్లు చేరుకోని నాలుగు గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తిసుకోచ్చారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరుగకపోవడంతో అందరు ఊపిరి పిల్చుకున్నారు.



జికె వైర్ పరిశ్రమలో మంటలను అదుపులోకి తిసుకోస్తున్న అగ్నిమాపక సిబ్బంది

**రూ.15 లక్షల వరకు ఆస్తి నష్టం**

పరిశ్రమలో తయారు చేసిన మొలలను తరలించడానికి ఉపయోగించే అట్టపెట్టలు అగ్నికి ఆహుతి ఆయ్యాయి. ప్రమాదంలో సుమారు రూ.15లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని పరిశ్రమ యజమాని ఘన్‌శ్యామ్‌దాస్ తెలిపారు.

## వచ్చే నెల కేరళలో ఎమ్మెల్సీ కవిత పర్యటన

ఇండియన్ లైబ్రరీ కాంగ్రెస్ ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 17:** వచ్చే నెల(జనవరి) 2,3 తేదీల్లో టిఆర్ఎస్ నాయకురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కేరళలో పర్యటించనున్నారు. కేరళలోని కన్నూరులో జరుగనున్న ఇండియన్ లైబ్రరీ కాంగ్రెస్‌లో ఆమె పాల్గొననున్నారు. ఈ మేరకు ఇండియన్ లైబ్రరీ కాంగ్రెస్ ప్రతినిధులు కవితకు ఆహ్వానం పలికారు. జనవర 2వ తేదీ సాయంత్రం జరగనున్న సాంస్కృతిక ఉత్సవాలకు కవిత ముఖ్య అతిథిగా హాజరవుతారు. 3వ తేదీన సంస్కృతిపై జరిగే చర్చలో పాల్గొంటారు. ఇండియన్ లైబ్రరీ కాంగ్రెస్ సమావేశాలను జనవరి 1న కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక, బీహార్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి పలువురు ప్రముఖులు పాల్గొంటారు.

## పేజల్ సర్వేక్షణ్ ద్వారా తాగునీటి సర్వే

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో పే జల్ సర్వేక్షణ్-2022లో భాగంగా దేశ వ్యాప్తంగా అమృత్ నగరాలతో పాటు హైదరాబాద్‌లో సైతం తాగునీటి సర్వే నిర్వహించారన్నారు. కేంద్ర బృందాలు చేపడుతున్న ఈసర్వే నేపథ్యంలో జలమండలి ప్రధాన కార్యాలయంలో శనివారం ఎండి దానకిశోర్ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ జలమండలి ప్రజలకు అందిస్తున్న సేవలను ఆ సర్వే బృందాలని వివరించాలన్నారు. నీటి వినియోగ సేవలు, శుద్ధి చేసిన నీటి పునర్వియోగ సేవలు, నీటి వనరులు, ఆదాయం లేని నీరు, ఉత్తమ అభ్యాసాలు, ఆవిష్కరణలు అనే ఐదు అంశాల్లో సర్వే ఉంటుందన్నారు. ఈ అంశాల్లో జలమండలి సేవలను ఆ బృందానికి వివరించి మంచి స్కోర్ సాధించేలా కృషి చేయాలన్నారు. నీటి సరఫరా, నాణ్యత, పరిణామం, కవరేజ్, మురుగునీరు, సెప్టేజీ నిర్వహణ, శుద్ధి చేసిన నీటి పునర్వినియోగం, రీ సైకిల్ పరిధి, నగరంలో నీటి వనరుల సంరక్షణ తదితర విషయాలపై ప్రత్యేక బృందం సర్వే నిర్వహించనుంది.

## కానిస్టేబుల్, ఎస్ఐ పరీక్ష పత్రాల్లో గందరగోళం

హైకోర్టు తీర్పు మేరకు ఏడు ప్రశ్నలను తొలగించండి

సిఎం కెసిఆర్‌కు లేఖ రాసిన పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ నినాదం, నీళ్లు, నిధులు, నియామకాలు, తెలంగాణ వస్తే లక్షలాది ఉద్యోగాలు వస్తాయని మీరు, మీ పార్టీ నాయకులు ఆశ చూపించారు. కానీ గద్దెనెక్కి మీరు అన్ని మరిచిపోయి వారి నోట్లో మట్టికొట్టారని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. ఎనిమిదేళ్ల టిఆర్ఎస్ పాలనలో తీవ్ర నిరాశ మిగిల్చారన్నారు. పోలీసు విభాగంలో ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టుల భర్తీ కోసం గత ఆగస్టులో ప్రిలిమినరీ రాత పరీక్ష నిర్వహించారు. కొలువుల వస్తారని ఆశించిన యువతకు ఈ పరీక్ష తీవ్ర ఆవేదనను మిగిల్చిందిదన్నారు. ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ విధానాన్ని చూస్తే చాలు కొలువుల భర్తీలో మీ ప్రభుత్వం చితశుద్ధి ఎంతో తెలుస్తుందన్నారు. ప్రిలిమినరీ రాత పరీక్షలో పోలీసుల్లో కానిస్టేబుల్ ఎస్ఐ రెండుప్రశ్నాపత్రాల్లో చెరో ఏడు మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలకు సంబంధించిన అభ్యర్థులలో గందరగోళం నెలకొందన్నారు. ఈ ఏడు ప్రశ్నలకు ఒకటి కంటే ఎక్కువ సమాధానాలు ఉన్నాయన్నారు. ఈ ప్రశ్నలకు సంబందించి కొందరికి మార్కులిచ్చారని, అసలు సమాధానం ఇవ్వని వారికి సైతం మార్కులు కేటాయించారన్నారు. కానీ కొందరు అభ్యర్థులకు మాత్రం మార్కులు ఇవ్వలేదన్నారు. ఈ విషయాన్ని అభ్యర్థులు తెలంగాణ స్టేట్ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు దృష్టికి తీసుకువెళ్లారు. అయినా ఎటువంటి స్పందన లేకుండానే మెరిట్ జాబితాను రూపొందించి ఫిజికల్ టెస్టులు నిర్వహిస్తున్నారన్నారు.

ఈ నేపథ్యంలో తప్పనిసరి పరిస్థితుల్లో అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారని అన్నారు. దీనిపై హైకోర్టు డిసెంబరు 9న తీర్పు నిచ్చిందన్నారు. అభ్యర్థులు పేర్కొన్న ఏడు ప్రశ్నలకు తొలగించాలని ఆదేశించిందన్నారు. ఆ మేరకు అర్హత సాధించిన వారికి ఫిజికల్ ఈవెంట్లలో పాల్గొనే అవకాశమివ్వాలని కోరింది. అయినప్పటికీ ఎటువంటి స్పందన లేదు. టిఎస్ఎల్పీఆర్బీ హెల్ప్‌డెస్కు ఫోన్ చేస్తే తీర్పు కాపి మాకు అందలేదని సమాధానం వస్తుందన్నారు. దీంతో వేలాది మంది అభ్యర్థులు మనోవేదనకు గురౌవుతున్నారన్నారు. హైకోర్టు తీర్పును అమలు చేస్తే దాదాపు 50-60వేల మంది అభ్యర్థులకు ఫిజికల్ టెస్టులకు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. అభ్యర్థులు తమ ఆవేదనను ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్, డిజిపిలకు విన్నవించుకున్న సమాధానం లేదని, సంబంధిత శాఖను చూసే హోంమంత్రి ఉన్నాడా లేదా తెలియదన్నారు. మీరు ఇవేవి పట్టన్నట్లు బిఆర్ఎస్ అంటూ దేశమంతా తిరుగుతుంటారన్నారు.పాలన ఈ విధంగా ఉంటే ఉద్యోగార్థుల సమస్యను తీర్చేదెవరని ప్రశ్నించారు. హైకోర్టు ఆదేశించిన ప్రిలిమినరీ పరీక్షలో ఏడు ప్రశ్నలకు తొలగించి అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్‌చేస్తున్నారు. అదేవిధంగా ఎస్ఐ, పోలీసు కానిస్టేబుల్ ఎంపిక కోసం నిర్వహించే ఫిజికల్ ఈవెంట్‌లలో మూడింటికి మూడు ఈవెంట్‌లలో అర్హత సాధించిన వారికి ఏఆర్, టిఎస్ఎస్పీ కేటగిరి పోస్టుల భర్తీలో అవకాశం కల్పించాలి అన్నారు. అదేవిధంగా ఫిజికల్ ఈవెంట్‌లలో మూడింటిలో రన్నింగ్‌లో అర్హత సాధించి మిగితా రెండింటిలో ఏదో ఒక దాంట్లో క్వాలిఫై అయిన వారిని సివిల్ పోస్టుల కోసం పరిగణలోకి తీసుకోవాలని సిఎంక ఎసిఆర్‌కు రాసిన లేఖలో కోరారు.

# పాక్ విదేశాంగ మంత్రి తక్షణమే ప్రధానికి క్షమాపణ చెప్పాలి

**బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ**



**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై పాకిస్తాన్ విదేశాంగ మంత్రి వ్యాఖ్యలను బిజెపి జాతీయ ఉపాధ్యక్షు రాలు డికె అరుణ ఖండించారు. ఈ విషయంపై శనివారం సాయంత్రం పత్రికా ప్రకటన విడుదల చేశారు. భారతదేశానికి మోడీ ప్రధానిగా ఉంటే పాకిస్తాన్ ఆటలు సాగడం లేదనే ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నా రని డికె అరుణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గుజరాత్ అల్లర్ల తరువాత నరేంద్ర మోడీని రావద్దన్న అమెరికా, మోడీ ప్రధాని అయితే తరువాత ఆయనను ఏవిధంగా స్వాగతం పలికారో పాపం పాకిస్తాన్ మంత్రి మర్చిపోయినట్లున్నారని డికె అరుణ ఎద్దేవా చేశారు. పాకిస్తాన్ విదేశాంగమంత్రి దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీపై వ్యాఖ్యలు చేస్తే, ఒక్క విపక్ష నాయకుడు కూడా ఖండించకపోవడం సిగ్గుమాలిన చర్యని డికె అరుణ ధ్వజ మెత్తారు. పాకిస్తాన్ మంత్రి వెంటనే ప్రధానమంత్రి నరేంద్రమోడీకి క్షమాపణ చెప్పాలని లేకపోతే సరైన సమయంలో సరైన గుణపాఠం చెప్తామన్నారు.

# పాకిస్థాన్.. భారత ప్రధాని మోడీని హంతకుడనడం సిగ్గుచేటు

- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్
- పాక్‌కు తగిన గుణపాఠం తప్పదు : పార్టీ నాయకులు

**హైదరాబాద్ (నాంపల్లి), డిసెంబరు 17, ప్రభాతవార్త :** ఇప్పటికే మదర్‌సాలలో తీవ్రవాదులను పెంచిపోషిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉగ్రదాడులకు పాల్పడు తున్న పాకిస్తాన్ అంతర్జాతీయంగా ఉగ్రవాదం, తీవ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రధానమంత్రి నరేంద్రమోదిని హంతకుడనడం సిగ్గుచేటని బిజెపి రాష్ట్రాధ్యక్షుడు బండి సంజయ్ తీవ్రస్వరంతో మండి పడుతూ పాకిస్తాన్ విదేశాంగశాఖ మంత్రి బిలావల్‌భుట్టో ఉద్దేశపూర్వకంగా మోదీపై చేసిన హేయమైన వ్యాఖ్యలను ఖండించి సర్జికల్ స్ట్రైక్‌తో పాక్ స్థావరాల్లోని తీవ్రవాదులను తుదముట్టించిన ధైర్యసాహస వైనాన్ని గుర్తుచేశారు. శనివారం మధ్యాహ్నం రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ కార్యాలయం వద్ద బషీర్‌బాగ్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుండి ట్యాంక్‌బండ్ కూడలిలో ఉన్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు బిజెపి తెలంగాణ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పాక్‌కు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన భారీ నిరసన ర్యాలీ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ప్రపంచంలో భారత్ విశ్వగురువుగా ఎదిగితే పాకిస్తాన్ విష గురువుగా ఎదిగిందని ధ్వజమెత్తుతూ ఉక్రెయిన్ దాడులలో పాకిస్తాన్ విద్యార్థులు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి భారత జాతీయజెండాను చేతపట్టిన విషయం యావత్ ప్రపంచానికి విదితమేనన్నారు. ఉగ్రవాద నాయకుడు బిన్‌లాడెన్‌కు 10ఏళ్లపాటు ఆశ్రయంగా పునరావాసం కల్పించిన పాకిస్తాన్ భారత ప్రధాని నరేంద్రమోదిపై అవాక్కు చెవాక్కులు పేలితే ఏమాత్రం ఉపేక్షించేది, సహించేదీ లేదని, భారత ప్రజలు రాజకీయాలకు అతీతంగా చూస్తూ ఊరుకోరని, పాకిస్తాన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. టెర్రరిస్టు స్థావరాలకు నియమైన పాకిస్తాన్‌ను తిడితే ఎంఐఎం ఎంతో బాధపడుతుందని, దేశం వారికి ముఖ్యం కాదని, ఏమైపోయినా పట్టింపులేదని విమర్శిస్తూ, ఇక బిఆర్ఎస్ అధినాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఇంకా నిద్రలేచినట్లు లేదని ఎద్దేవా చేశారు. అనంతరం ఇతర నాయకులు ప్రసంగిస్తూ పాక్ అంటేనే ఉగ్రవాద దేశమని, దానికి త్వరలో తగిన గుణపాఠం, మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. పాకిస్తాన్ మూర్ఖ వైఖరిని ఖండించనివారు దేశద్రోహులతో సమానమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బూర నర్సయ్యగౌడ్,



నిరసన ర్యాలీలో బండి సంజయ్, రామచంద్రరావు, అరుణ, ప్రదీప్‌రెడ్డి, సురేఖ తదితర నాయకులు

ఎన్.వి.ఎస్.ప్రభాకర్, చింతల రామచంద్రారావు, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, బండా కార్తీకరెడ్డి, గౌతమ్‌రావు, పాండు యాదవ్, డా. సురేఖా ఓంప్రకాష్, శంకర్‌యాదవ్, రాకేష్‌జైశ్వాల్, ఆకుల అరుణ, కేశబోయిన శ్రీధర్, భానుప్రకాష్ తదితరులు, పెద్దసంఖ్యలో బిజెపి కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# దద్దరిల్లిన 'అమరావతి' ధర్నా

**రాజధానిగా అమరావతినే కొనసాగించాలని**
**ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నినదించిన రైతులు**



ఢిల్లీ జంతర్‌మంతర్ దగ్గర ఆందోళన చేస్తున్న అమరావతి రైతులు

**విజయవాడ,డిసెంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధానిగా అమరావతినే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఆ ప్రాంత రైతులు ఢిల్లీలోని జం తర్‌మంతర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అమరావతిని రాజధానిగానే ఉంచాలనే డిమాండ్‌పై ఆ ప్రాంత రైతులు చేస్తున్న ఆందోళన మూడేళ్ళు పూర్తయింది. ఈ సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో రైతులు మూడు రోజుల పాటు "ధరణి కోట నుంచి ఎర్రకోట" అనే నినాదంపై నిరసన కొనసాగించాలనే నిర్ణయంతో శనివారం తొలిరోజు జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టారు. రైతుల నిరసనకు కాంగ్రెస్, సీపీఐ,జెఎస్పీ, టీడీపీ మద్దతు తెలిపారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా,రాష్ట్ర కార్య దర్శి కె.రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్,కింజరపు రామ్మోహన నాయుడు, ఏఐసీసీ కార్యదర్శి జెడీ శీలం, ఏపీపీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మ,ఎంపీ కె.ఆర్ఆర్‌కె రాజు మాజీ ఎంఎల్ఏ శ్రావణ్‌కుమార్. జెస్పీనేత హరికుమార్ తదితరులు రైతుల ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. అమరావతినే ఏకైక రాజధాని ఉండాలని తమ,తమ పార్టీలు ఆశిస్తు న్నాయని వారు స్పష్టం చేసారు.తమ పార్టీ అధికా రంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడంతో పాటు రాజధాని విషయంలో స్పష్టత తెలియజే స్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఆందోళన సందర్భంగా రైతులు ఏపీ ప్రభుత్వ విధానాలపై విరుచుకుని పడ్డారు.రాజధాని కోసం ఆస్తులు త్యాగం చేసిన తమను నిలువునా ముంచే దిశలో ఏపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. పరిపాలనా వికేంద్రీకరణ పేరిట రాష్ట్రంలో రాజధానులు సంఖ్య పెంచుతున్నట్లు చెబుతుందని వ్యాఖ్యానించారు.మూడు రాజధానుల ప్రతిపాదనలను ఏపీ హైకోర్టు తప్పుపట్టిందన్నారు. అమరావతే రాజధానిగా ఉండాలని ఆదేశించిం దన్నారు.ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు.

# కేంద్ర దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్న బిజెపి

## ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి



చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

**హైదరాబాద్ (చార్మినార్), డిసెంబరు 17, ప్రభాతవార్త :** కేంద్ర దర్యాప్తు సంస్థలు బిజెపి జేబు సంస్థలుగా పని చేస్తున్నాయని ఎమ్మెల్యే ఫైలట్ రోహిత్‌రొడ్డి ఆరోపిం చారు. చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో శనివారం ఆయన భాగ్యలక్ష్మీ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి అశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో అత్యంత దర్యాప్తు సంస్థలైన ఇడి, సిబిఐలను బిజెపి ప్రముఖ దళాలుగా బిజెపి వాడు కుంటున్నదని తెలిపారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను బిజెపి కొనుగోలు చేసే కుట్రను తెలంగాణ బిడ్డలుగా బయట పెట్టామని అప్పటి నుంచి నాపై బిజెపి టార్గెట్ చేస్తున్నదని ఆయన తెలియజేశారు. బిజెపి తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజా స్వామ్యాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని ఆయన తెలిపారు. బిజెపి నాయకులు ప్రజలకు కళ్ల బొలి కల మాటలు చెప్పి మోసం చేస్తున్నారని, నేను నిజమైన హిందూ వాదినని, నాకు కర్ణాటక రాష్ట్రం నుంచి ఎటువంటి నోటీసులు రాలేదని అంతా అబ్బదమని ఆయన తెలియజేశారు. తనపై కర్ణాటక రాష్ట్రంలో కేసు నమోదు అయినట్లు చెప్పిన బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ కేసుకు సంబంధించిన వివరాలను వెంటనే బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ తనపై చేసిన ఆరోపణలు రుజువు చేయటానికి 24 గంటలలో అందుకు సంబధించిన ఆధారాలతో చార్మినార్ శ్రీభాగ్యలక్ష్మీ అమ్మవారి సన్నిధికి రావాలని ఎమ్మెల్యే రోహిత్ సవాళ్ల విసిరారు. లేనిచో చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మవారి వద్ద చెంప లేసుకోవాని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇథనాల్‌పై 5 శాతానికి జిఎస్‌టి తగ్గింపు

## జిఎస్‌టి కౌన్సిల్ నిర్ణయం

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** పరోక్షపన్నుల విధానంలో కొన్ని నేరాలను శిక్షార్హమైన నేరాలుగా పరిణించకుండా ఉండేందుకు జిఎస్‌టి మండలి 48వ సమావేశం ఆమోదం తెలిపింది. అలాగే ప్రాసిక్యూషన్ నిర్వహించేందుకు రెండుకోట్ల టర్నోవర్ దాటి ఉండాలన్న ప్రతిపాదనలను కూడా జిఎస్‌టి మండలి ఆమోదించినట్లు రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్‌హోత్రా పేర్కొన్నారు. అజెండాలో పొందుపరిచిన 15 అంశాల్లో కేవలం 8 అంశాలను మాత్రమే చర్చించి ఆమోదించిన మండలి సమయాభావం వల్ల ఇతర కీలక అంశాలను చర్చించలేదని రెవెన్యూ కార్యదర్శి చెప్పారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో ముందు కొన్ని పన్నునేరాలను శిక్షార్హమైన నేరాలుగా తొలగించాలనినిర్ణయించింది. పాన్ మసాలా, ఘుట్కా వ్యాపారాల్లో పన్ను ఎగవేతను మరింత కట్టడిచేయాలని ఇందుకు సంబంధించి ప్రత్యేక యంత్రాంగం ఉండాలని ఆదేశించారు. కొత్తపన్నులేవీ చర్చకురాలేదని జిఎస్‌టి 48వ సమావేశంలో కేవలం అత్యంత కీలకమైన అంశాలను మాత్రమే చర్చించినట్లు సీతారామన్ తెలిపారు. ఎస్‌యువికి నిర్వచనంపైనా చర్చలు జరిగాయని, కొన్ని కేటగిరీల ఆటోమొబైల్స్‌కు పన్ను వర్తిస్తుందని ఆమె చెప్పారు. ఇక ఆన్‌లైన్ గేమింగ్‌పైనా, క్యాసినోలపైనా పన్ను విధింపుపై చర్చించలేదని అలాగే మంత్రుల బృందం వీటిపై అందించిననివేదికపైనా చర్చజరగలేదన్నారు. మేఘాలయ ముఖ్యమంత్రి కోన్రాడ్ సంగ్మా వీటికి సంబంధించిన ప్యానెల్‌కు నాయకత్వం వహిస్తున్నారు. ఈ ప్యానెల్ రెండురోజులక్రితమే తన నివేదికను అందచేసింది. ఈ కమిటీ నివేదికను జిఎస్‌టి సభ్యులకు కూడా అందలేదని అందువల్లనే వాయిదాపడినట్లు తేలింది. అలాగే ప్రాసిక్యూషన్ కేసులు ఇప్పటివరకూ కోటి టర్నోవర్ దాటిన కంపెనీలకే ఉండేదని, ఇపుడు ఆపరిమితిని రెండుకోట్లకు పెంచినట్లు రెవెన్యూ కార్యదర్శి వివరించారు. కొన్నిరకాల పొట్టుపప్పుదినుసులపై ఐదుశాతం ఉన్న జిఎస్‌టిని పూర్తిగా తొలగించారు. అలాగే ఇథనాల్‌పై జిఎస్‌టి 5 శాతానికి తగ్గించారు.

# చార్మినార్ భాగ్యలక్ష్మి మందిరాన్ని సవాళ్లు, ప్రతిసవాళ్లకు వేదికగా మార్చవద్దు

## పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** రాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తులు చారిత్రాత్మక చార్మినార్ భాగ్యలక్ష్మి మందిరాన్ని సవాళ్లకు ప్రతి సవాళ్లకు వేదికగా మార్చవద్దని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. భాగ్యలక్ష్మి మందిరం వద్ద విమర్శలకు ప్రతి విమర్శలకు తావిస్తే ఆలయ పవిత్రకు, ఆధ్యాత్మిక వాతావరణానికి భంగం వాటిల్లుతుందన్నారు. ప్రతి రోజు దేశ, విదేశాల నుంచి అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తుల ఏకాగ్రత దెబ్బతింటుందన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి భాగ్యలక్ష్మి మందిరానికి వస్తా, బిజెపి నాయకులు కూడా వచ్చి తనపై చేసిన ఆరోపణలు నిరూపించాలని చేసిన సవాలు సరికాదన్నారు. ఆయన ఏ చౌరస్తాలోనైనా కూర్చుని సవాలు చేయవచ్చునన్నారు. మందిరం దగ్గర ఇటువంటి విషయాలను ఎవరూ మీడియాతో మాట్లాడకుండా అటు మీడియా ఇటు పోలీసులు జాగ్రత్త వహించాలన్నారు.

# అధిష్ఠానంతో తాడో, పేడో!

≫భట్టి విక్రమార్కతో పాటు ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మధుయాష్కీ గౌడ్, ఎమ్మెల్యే జగ్గారెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ, మాజీ ఎంపి మధుయాష్కి, సీనియర్ నేతలు కోదండరెడ్డి, ప్రేమ్‌సాగర్‌సాగర్‌రావు, ఏలేటి మహేశ్వర్‌రెడ్డిలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ భావజాలంతో ఉన్నటువంటి అసలైన కాంగ్రెస్ వాదులను కాపాడుకోవడానికి సేవ్ కాంగ్రెస్ నినాదంతో పనిచేయాలంటూ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ పరిణామాలు, పిసిసి నూతన కమిటీలో వలస వాదులకు ఇచ్చిన పదవులపై చర్చించారు. కాగా, తెలంగాణ కాంగ్రెస్‌లో జరుగుతున్న పరిణామాలపై ఢిల్లీ అధిష్ఠానం దృష్టి సారించింది. సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీకి రావాలని సీనియర్లకు అధిష్ఠానం పిలుపునిచ్చింది. కాగా, రేవంత్ తీరుపై అధిష్ఠానంతో తాడోపేడో తేల్చుకునే దిశగా తెలంగాణ కాంగ్రెస్ సీనియర్లు అడుగులు వేస్తున్నారు. త్వరలోనే ఢిల్లీకి వెళ్లి కొత్తగా వేసిన కమిటీల తీరుపై ఏకరువు పెట్టనున్నారు. మొత్తం ఏడు చోట్ల జిల్లా అధ్యక్షులను ప్రకటించలేదని, కాంగ్రెస్ గెలిచే చోట కూడా డిసిసి అధ్యక్షులను నియమించలేదని సీనియర్లు ఆరోపిస్తున్నారు. మొత్తం 180 మంది రాష్ట్ర కమిటీ సభ్యుల్లో 50 నుంచి 60 మంది టిడిపి నుంచి వచ్చినవారే ఉన్నారని పేర్కొంటున్నారు.

సమావేశం అనంతరం సిఎల్‌పి నేత భట్టి విక్రమ్కా మాట్లాడుతూ కమిటీల కూర్పులో తనకు భాగస్వామ్యం కల్పించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం భట్టి ఇంట్లో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలు సమావేశమై ఇదే అంశంపై చర్చించారు. శనివారం ఉదయం తిరిగి భట్టి నివాసంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు సుదీర్ఘంగా సమావేశమై కమిటీల కూర్పు,పీసీసీ డెలిగేట్ల ఎంపిక తదితర వాటిపై చర్చించారు. అదే విధంగా పార్టీ నాయకుల్లో కొందరిపై కోవర్టులు అన్న ముద్ర వేస్తున్నారని, సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా పోస్టులు పెడుతున్నారని కూడా కొందరు నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం మీడియా ముందుకు వచ్చిన నాయకులు పార్టీలో జరుగుతున్న తాజా పరిస్థితులు,కమిటీల మార్పు తదితర అంశాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాలు సేవ చేస్తున్న నాయకులు, కార్యకర్తలకు పూఇసిసి నూతన కమిటీలో పేర్లు లేకపోవడం కొంత ఇబ్బంది ఏర్పడిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది అసలైన కాంగ్రెస్ నేతలు, సీనియర్ నాయకులు వలసొచ్చిన నాయకులతో తమకు అన్యాయం జరిగిందంటూ తనను కలుస్తున్నారన్నారు. అసలు కాంగ్రెస్ నాయకులు, వలస వాదులకు మధ్య వత్యాసంపై నా దృష్టికి వచ్చిందన్నారు. సిఎల్‌పి మాకెందుకు న్యాయం చేయడం లేదని సీనియర్లు అడుగుతున్నారన్నారు. కేంద్రం నాయకత్వం దృష్టికి తీసుకుపోయి నష్ట నివారణ చేస్తానని పంపించడం జరుగుతుందన్నారు. కొత్త కమిటీలో ప్రక్రియలో తాను పాలు పంచుకోలేదన్నారు. అందుకే న్యాయం చేయలేకపోయారన్నారు. అసలైన కాంగ్రెస్ పార్టీని, భావజలాన్ని, అసలైన కాంగ్రెస్ వాదులు, సీనియర్ నాయకులను కాపాడేందుకు సేవ్ కాంగ్రెస్‌కు ముందుకు వెళ్లాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నామన్నారు. దేశంలో జరుగుతున్న విభజన రాజకీయాల దృష్ట్యా సేవ్ కాంగ్రెస్ నినాదంలో ముందుకు వెళాతాం అన్నారు. కాంగ్రెస్ బలమైన నేతలపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు అన్నారు. వారిపైచర్యలు తీసుకోవాలన్నారు.

**కమిటీల్లో ఎక్కువగా బయటివారే: ఉత్తమ్**

ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తాను చాలా కాలం పిసిసి అధ్యక్షుడిగా ఉన్నా ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ లేవని, ఒరిజినల్ కాంగ్రెస్ నేతలుగా కలిసి చర్చించామన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇంటర్నల్ డెమోక్రసీ ఎక్కువ ఉన్నారు. 33 జిల్లాల్లో 26వేసి ఏడు చోట్ల ఎందుకు ఆపారని ప్రశ్నించారు. పార్టీలో జరుగుతున్న ప్రతిపరిణామాన్ని అధిష్టానం దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు. .

**సుదీర్ఘంగా కాంగ్రెస్‌లో ఉంటున్న నేతలను కోవర్టులు అంటారా: జగ్గారెడ్డి**

ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘంగా ఉంటున్న నాయకులను కోవర్టులు అని ముద్ర వేయడంలో అర్థం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పీసీసీ పోటీ చేయవద్దన్నా ముఖ్యమంత్రి జిల్లాలో పోటీ చేయకుంటే పార్టీ పరువు పోతుందని తన భార్యను ఎమ్మెల్సీగా బరిలో దింపిన తాము కోవర్టులం ఎలా అవుతామని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఉనికిని కాపాడామా? చెడగొట్టామా అన్నారు.

కాంగ్రెస్ సీనియర్లకు వ్యతిరేకంగా రేవంత్‌రెడ్డి వర్గం రంగంలోకి దిగింది. కొత్త కమిటీల్లో టిడిపి నుంచి వచ్చిన 50 మందికి అవకాశం ఇచ్చారని వ్యాఖ్యలపై పార్టీ వైస్ ప్రెసిడెంట్ మల్లు రవి స్పందించారు. టిడిపి నుంచి వచ్చిన నేతల్లో ఎవరెవరికి కమిటీల్లో అవకాశమిచ్చారో తెలుపుతూ ప్రకటన విడుదల చేశారు. పీఏసీలో 22 మంది సభ్యుల్లో టిడిపి నుంచి వచ్చిన వారిలో రేవంత్‌రెడ్డి తప్ప మరెవరూ లేరని ఆయన స్పష్టం చేశారు. పిఇసిలోని 40 మంది సభ్యుల్లో టిడిపికి చెందిన వారు ఇద్దరు మాత్రమే ఉన్నారని అన్నారు. ఇక వీపీలోని 24 మందిలో టిడిపి నుంచి వచ్చిన ఐదుగురికి చోటు దక్కగా, జీఎస్‌లోని 84 మందిలో ఐదుగురు మాత్రమే టిడిపికి చెందిన వారిని ఆయన వివరించారు. ఇక డిసిసికి చెందిన 26 మందిలో టిడిపి నుంచి వచ్చిన వారు ఎవరూ లేరని స్పష్టం చేశారు. కొత్తగా విడుదల చేసిన కమిటీల జాబితాలో ఎస్సీ,ఎస్టీ,బీసీలు, మైనారిటీలు 68శాతం ఉండగా, ఓసీలు 32శాతం ఉన్నారని వెల్లడించారు. కాంగ్రెస్ అధిష్ఠానం సామాజిక న్యాయం పాటిస్తోందని మల్లు రవి స్పష్టం చేశారు. రేవంత్‌పై తిరుగుబాటు బావుటా ఎగరవేసిన కాంగ్రెస్ సీనియర్లకు ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మద్దతు ప్రకటించారు. కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున ఆయన తాజాగా సిఎల్పీ నేత భట్టి విక్రమార్కకు ఫోన్ చేశారు. భట్టి నివాసంలో జరిగిన కాంగ్రెస్ సీనియర్ల సమావేశానికి వెంకట్‌రెడ్డి మద్దతు తెలిపారు.

# భారీగా పట్టివేత

≫ చెబుతున్నారు.

రాష్ట్రంలో నకిలీ మద్యం మళ్లీ హల్‌చల్ చేసింది. ఇప్పటికే పలుమార్లు పలుచోట్ల నకిలీ మద్యం పట్టుబడడం తెలిసిందే. ఈ సందర్భంగా కొందరు వ్యాపారులతో పాటు ఇంకొందరు స్మగ్లర్లు దొరికిపోవడం విదితమే. నకిలీ మద్యంతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం సీసాలను విక్రయించిన ఉదంతాలు కూడా అనేకసార్లు వెలుగు చూశాయి. ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం సీసాలను నాన్ డ్యూటీ లిక్కర్‌గా చెబుతుంటారు. ఇక నకిలీ మద్యం విషయానికి వస్తే ఖరీదైన బ్రాండ్ల పేరిట వుండే మద్యం సీసాలలో చీఫ్ లిక్కర్ కలిపి, మంచి వాసన వచ్చేందుకు సువాసనలు కలుపుతుంటారు. ఈ తరహా వ్యాపారం ఎక్కువగా బెల్టు దుకాణాలలో, కొన్ని బార్ అండ్ రెస్టారెంట్లలో జరుగుతుంటుంది. ఈ తరహా గోల్‌మాల్ వ్యవహారాలపై అబ్కారీ శాఖ నిఘా వుంచాల్సి వున్నా సిబ్బంది లేమి, ఇతరత్రా కారణాల వల్ల తనిఖీలు సవ్యంగా సాగడం లేదని సమాచారం. ఇదే సమయంలో కొందరు మద్యం వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నకిలీ, ఎన్‌డి లిక్కర్ అమ్మకాలకు తెరతీయసాగారు. శివార్లలోని హాయత్‌నగర్, ఇబ్రహీంపట్నం, చౌటుప్పల్‌లలో కొన్ని బెల్టు దుకాణాలలో భారీగా నకిలీ మద్యం పట్టుబడడం కలకలం రేపింది. ఇదే సమయంలో 20కిపైగా మద్యం దుకాణాలలోనూ నకిలీ మద్యం పట్టుబడడం సంచలనం రేపింది. బెల్టు దుకాణాల విషయం అలావుంచితే మద్యం దుకాణాలలో వుండే మద్యం సీసాలు కచ్చితంగా సర్కారు సరఫరా చేసిందే అయి వుండాలనే నిబంధన వుంది. ఈ సరుకు అబ్కారీ గోదాముల నుంచే అందాల్సి వుంటుంది. ఇదంతా సరిగ్గా జరుగుతుందా...? లేదా...? అనే విషయాలను ఆయా ప్రాంతాల అబ్కారీ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాల్సి వుంది. ముఖ్యంగా మద్యం దుకాణాలలో అమ్ముడవున్న మద్యం సీసాలు అసలైనవా...? లేదా నకిలీవా...? లేదా ఇతర రాష్ట్రాలకు చెందిన ఎన్‌డి లిక్కరా...? అనే విషయాలను అబ్కారీ అధికారులు కచ్చితగా పరిశీలించాల్సి వుంటుంది. ఇందులో ఏ దైనా తేడావచ్చి మద్యం తాగిన వారు అనారోగ్యానికి గురైనా లేదా మరణించినా సర్కారు ఇబ్బందులు పడాల్సి వుంటుంది. దీనిపై రాజకీయంగా గొడవలు చెలరేగే అవకాశాలు కూడా వుండడంతో మద్యం దుకాణాలలో అమ్మే మద్యం సీసాలు కచ్చితంగా సర్కారు సరఫరా చేసినవే అయివుండాల్సి వుంది. ఇదే సమయంలో బెల్టు దుకాణాలలో విక్రయించే మద్యం కూడా సర్కారు గోదాముల నుంచి వచ్చినవి అయివుండాలి. వాస్తవానికి వస్తే రాష్ట్రంలో బెల్టు దుకాణాలకు సర్కారు అనుమతి లేదు. అయితే ఆయా ప్రాంతాల మద్యం దుకాణాదారులు సర్కారు తమకు కేటాయించిన నెలవారి కోటాను కచ్చితంగా అమ్మాలంటే తప్పనిసరిగా ప్రాంతాల వారిగా కొన్ని బెల్టు దు కాణాలను నిర్వహించాల్సి న పరిస్థితులు వున్నాయి. ఈ విషయం అబ్కారీ శాఖ అధికారులకు, పోలీసులకు కూడా తెలిసినా అనేకానేక కారణాల వల్ల వారు గప్‌చిప్‌గా వుంటారు. ప్రతీ మద్యం దుకాణం యజమాని కనీసం మూడు నుంచి ఆరు వరకు బెల్టు దుకాణాలు నిర్వహించడం అందరికి తెలిసిందే. ఇది బహిరంగ రహస్యమే అ యినా సభలు, సమావేశాల్లో బెల్టు దుకాణాలు వుండేందుకు వీల్లేదు...? వీటిపై ఉక్కుపాదం మోపుతాం...అని పాలకులు మొదలుకుని నాయకులు, అధికారులు చెబుతు ఒడడం రివాజుగా మారింది. నిబంధనల ప్రకారం బెల్టు దుకాణాలు వుండేందుకు వీల్లేకున్నా, వీటిని అక్రమంగా నిర్వహించడం ఒక ఎత్తయితే ఇందులో నకిలీ మద్యం అమ్మకాలను సాగిస్తుండడం మరో ఎత్తుగా చెప్పాలి. నకిలీ మద్యం అమ్మకాలు చట్ట ప్రకారం నేరం. ఇలా చేయడం వల్ల మద్యం తాగే వారికి ఏదైనా హాని జరిగితే దా నికి బాధ్యులెవరనే దానికి అధికారులే సమాధానం చెప్పాలి. ఇక తాజా విషయానికి వస్తే హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం, చౌటుప్పల్ ప్రాంతాలలో పదుల సంఖ్యలో గ ల బెల్టు దుకాణాలు, 20కి పైగా మద్యం దుకాణాలలో భారీగా నకిలీ మద్యం సీసాలను అబ్కారీ శాఖ గుర్తించడం సంచలనం రేపింది. బాలరాజు అనే మద్యం వ్యా పారికి చెందిన గోదాము నుంచి ఈ నకిలీ సరుకు బెల్టు దుకాణాలకు, మద్యం దుకాణాలకు చేరిందని అబ్కారీ శాఖ గుర్తించింది. ఖరీదైన బ్రాండ్లలో చీఫ్ లిక్కర్ మద్యా న్ని నింపి మద్యం ప్రియులను నిండా మోసం చేయడం ఇందులో టెక్నిక్. కాగా ఈ నకిలీ మద్యం తాగిన వారికి ప్రాణ హాని లేకున్నా ఆరోగ్యం పాడవుతుంది. ఇదే సమయంలో మద్యం ప్రియులు కిక్కు కోసం రోజు తాగేదానికంటే నకిలీ మద్యంను రెండింతలు తాగాల్సి వుంటుంది. ఇక నకిలీ మద్యం అమ్మకాలు చేసే వ్యాపారుల సంపాదన దండిగా వుంటోంది. వెయ్యి రూపాయల మద్యం బాటిల్ అసలైనదయితే మద్యం వ్యాపారికి అందే కమిషన్ 200 రూపాయలు మాత్రమే. ఇదే నకిలీ మ ద్యం బాటిల్ అయితే 700 రూపాయల వరకు దక్కుతుంది. ఇదే రెండు వేల రూపాయల నుంచి ఐదు వేల రూపాయల వరకు వుండే ఇంకాస్త ఖరీదైన మద్యం సీసా లు అమ్మితే ఒకటికి ఆరింతల లాభం దక్కుతుంది. మద్యం ప్రియుల బలహీనతలను మద్యం వ్యాపారులు తెలివిగా సొమ్ము చేసుకోవడం అంటే ఇదే.

**నకిలీ మద్యం స్థానంలో కల్తీ మద్యం వుంటే బాధ్యులెవరు...?**

నకిలీ మద్యం విషయంలో సర్కారు ఖజానాకు భారీగా నష్టం వాటిల్లుతుండగా మద్యం ప్రియుల ఆరోగ్యం కొంతమేర దెబ్బతింటుందనేది నిజం. అయితే నకిలీ మద్యం తయారు చేస్తున్న కేటుగాళ్లు మరింత కక్కుర్తి పడి కల్తీ మద్యం తయారుచేసి మార్కెట్లో చలామణి చేస్తే అప్పుడు జరిగేదానికి బాధ్యులెవరన్నది అధికారులే సమాధా నం చెప్పాల్సి వుంటుంది. బిహార్‌లో ఇటీవల వెలుగు చూసిన కల్తీ మద్యం ఘటనలో 40 మంది మరణించడం తెలిసిందే. పొరుగు రాష్ట్రం ఎపిలో కూడా కొన్ని నెలల క్రితం కల్తీ మద్యం తాగడం వల్ల పది మందికి పైగా మరణించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు కల్తీ కల్లు తాగడం వల్ల మరణాలు సంభవించినా కల్తీ మద్యం వల్ల ఎలాం టి దుర్ఘటనలు వెలుగు చూడలేదు. శివార్లలో నకిలీ మద్యం అమ్మకాలు వెలుగు చూసిన నేపథ్యంలో అబ్కారీ, పోలీసు అధికారులు కళ్లు తెరవకుంటే భారీ మూల్యం చెల్లించాల్సి వుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# డిస్కంలలకు రూ.33 వేల కోట్ల మొండి బకాయిలు

**ట్రూఅప్ చార్జీలే రూ.12 వేల కోట్లు**
**కాళేశ్వరం తదితర ఎత్తిపోతల బకాయిలు రూ.9,268 కోట్లు**
**ఎగవేతకు పాల్పడుతున్న ప్రభుత్వ శాఖలు**
**వసూళ్లపై విద్యుత్ ఉన్నతాధికార్ల నిర్లక్ష్యం**

**హైదరాబాద్, డిసెంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) ప్రభుత్వ శాఖల నుండి రావాల్సి న మొండి బకాయిలను వసూలు చేయకుండా వ్యవహరిస్తున్న తీరు విమర్శల పాలవుతోంది. మరో పక్క అప్పుల కోసం ఆర్థిక సంస్థల చుట్టూ తిరుగుతున్న విద్యుత్ అధికారులు ప్రభుత్వ శాఖల బకాయిల వసూలు గూర్చి పట్టించుకోవడం లేదు. సామాన్యులకు ఒక రూలు, ప్రభుత్వ శాఖలకు ఇంకో రూలు అమలు చేస్తూ విద్యుత్ పంపిణీ సంస్థలు ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నాయి. నిర్దిష్ట సమయానికి కరెంట్ బిల్లు చెల్లించకపోయినట్లయితే ఎటువంటి నోటీసులు లేకుండానే వారి కనెక్షన్ కట్ చేసి విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్న అధికారులు వివిధ ప్రభుత్వ శాఖలు వేల కోట్ల రూపాయల మేర మొండి బకాయిలు పడుతున్నా వాటిపై ఎటువంటి చర్యలూ తీసుకోకుండా ఉన్నతాధికారులు ఉదాశీన వైఖరి అవలంబిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


పీకల్లోతు నష్టాల్లో మునిగిపోతున్నా, సంస్థ ఉద్యోగులకు వేతనాలు సకాలంలో చెల్లించలేని దుస్థితి ఉన్నా వివిధ ప్రభుత్వ శాఖలు చెల్లించాల్సి న కరెంట్ బకాయిలను మాత్రం వసూలు చేయకుండా చోద్యం చూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వివిధ ప్రభుత్వ శాఖల నుండి ట్రూ అప్ చార్జీలతో కలిసి నవంబరు నెలాఖరు నాటికి సుమారు 33,212 కోట్ల రూపాయల వరకూ డిస్కంల బాకాయిలు రావాల్సి ఉన్నట్లుంచుమా. ఇందులో మెజార్టీభాగం ప్రభుత్వ విభాగాలకు సంబంధించి ఎస్పీడీసీఎల్ ఎన్పీడీసీఎల్‌కు 20,841.03 కోట్ల రూపాయలు రావాల్సి ఉంది. ప్రధానంగా మున్సిపల్, వాటర్ బోర్డు, నీటిపారుదల, పంచాయితీరాజ్‌ల నుండే భారీగా తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు కరెంట్ బకాయిలు రావాల్సి ఉన్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. ఇందులో భాగంగా నవంబరు నెలాఖరు వరకూ నీటిపారుదల శాఖకు సంబంధించి కాళేశ్వరం తదితర ఎత్తిపోతల పథకాల పంపుల బిల్లులు 9,268.21 కోట్ల రూపాయల వరకూ బకాయిలు చెల్లించాల్సి ఉంది. అలాగే పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థ నుండి 3,932.05 కోట్ల రూపాయలు, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ నుండి 1.141.99 కోట్ల రూపాయలు, హైదరాబాద్ వాటర్ వర్క్సకు సంబంధించి 2,857.65 కోట్ల రూపాయలు, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖలో హెచ్‌టి విద్యుత్ వినియోగం నిమిత్తం 360.87 కోట్ల రూపాయలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో గ్రామీణ మంచినీటి సరఫరా పథకాల నిమిత్తం ఉపయోగించిన హెచ్‌టి విద్యుత్ బిల్లులు 2,391.09 కోట్ల రూపాయలు, కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల నుండి 658.24 కోట్ల రూపాయల మేర విద్యుత్ పంపిణీ సంస్థలకు బకాయిలను చెల్లించాల్సి ఉంది. ఈ విధంగా ప్రభుత్వ శాఖలు కరెంట్ బిల్లులు చెల్లించకపోవడంతో డిస్కంలకు పెద్ద సమస్యగా తయారైంది. ఒక పక్క ఆదాయం ఆశాజనకంగా లేకపోవడంతో, అప్పులు చేస్తూ ఆర్థిక కష్టాల్లో కొట్టుమిట్టాడుతూ విద్యుత్ శాఖ నెమ్మదిగా నెట్టుకొస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ విభాగాలు కోట్ల రూపాయల బిల్లులను చెల్లించకుండా మొండి బకాయిలు పడుతున్నా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు చోద్యం చూడటం సర్వత్రా విమర్శల పాలవుతున్నారు.

# 'నువ్వు శ్రీదేవి.. నేను చిరంజీవి'...



మెగాస్టార్ చిరంజీవి , దర్శకుడు బాబీ కొల్లి క్రేజీ మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వాల్తేరు వీరయ్య'. అభిమానులకు, ప్రేక్షకులకు థియేటర్లలో పూనకాలు తెప్పించటానికి సిద్ధంగా ఉంది.. ఇప్పటికే ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది. ఇటీవల విడుదలైన రవితేజ టీజర్ యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో ఉంది.. బాస్ పార్టీ సాంగ్ 25 మిలియన్ల వ్యూస్‌ను క్రాస్ చేసింది.. ఇపుడు సెకండ్ సింగిల్ 'నువ్వు శ్రీదేవి.. నేను చిరంజీవి'..ని రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. ఈ నెల 19న సెకండ్ సింగిల్‌ను విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు.. ఈ విషయాన్ని ప్రకటిస్తూ చిరంజీవి, శ్రుతిహాసన్‌కు కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. శ్రుతిహాసన్, చిరంజీవికి జోడీగా చూడటం ఇదే మొదటిసారి.. శ్రుతిహాసన్ అందంగా ఉంది.. శ్రుతిహాసన్ కెమిస్ట్రీ అద్భుతంగా కన్పిస్తోంది..ఈ పాట కోసం దేవిశ్రీ ప్రసాద్ మరో మ్యూజికల్ ట్రీట్‌ను స్కోర్ చేశారు. సినిమా టాకీ పార్ట్ పూర్తయింది. చివరి పాటను యూరప్‌లో ప్రస్తుతం చిత్రీకరిస్తున్నారు.. ఈచిత్రం వచ్చేఏడాది జనవరి 13న సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మైత్రీ మూవీ మేకర్స్ భారీస్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.

# ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కు కనులపండుగే..



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది అభిమానులున సొంతం చేసుకున్నారు. కాగా చాలా ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే ఆయన సోషల్‌మీడియాలో పోస్ట్‌లు పెడుతుంటారనే సంగతి తెలిసిందే.. తాజాగా ఆయన ఒక ఫొటోను షేర్ చేశారు.. ఇది అభిమానుల్లో ఎంతో సంతో షాన్ని కల్గించింది. ఆయన తన భార్య భాగ్యలక్ష్మి ప్రణతితో ఉన్న ఎన్టీఆర్ ఫొటో ట్విట్టర్, ఇతర సోషల్ మీడియా ల్లో వైరల్ అవుతోంది.. ఫ్యాన్స్ ప్రతిఒక్కరూ ఈ ఫొటోను లైక్ చేస్తూ షేర్ చేస్తు న్నారు.. నిత్యం షూటింగ్ లతో బిజీగా ఉన్నప్పటికీ భార్య లక్ష్మీ ప్రణతికి , ఇద్దరు కొడుకు లకు సాధ్య మైనంత ఎక్కువ సమయం ఆయన కేటాయిస్తూ ఉంటారు. భార్యపై ఆయ నకున్న ప్రేమకు ఈ ఫొటోప్రత్యక్ష నిదర్శనం అంటున్నారు. కెరీర్ విషయానికొస్తే ఆర్ఆర్ఆర్ బిగ్గెస్ట్ హిట్ అందుకున్న ఎన్టీఆర్ ప్రస్తు తం కొరటాల శివ దర్శకత్వంలో సినిమా పట్టాలెక్కబోతోంది.

# బేషరమ్ రంగ్ సాంగ్‌పై ఆగ్రహం



బాలీవుడ్ స్టార్‌హీరో షారుఖ్ ఖాన్ తాజా చిత్రం 'పఠాన్'లో బేషరమ్ రంగ్ సాంగ్‌లో నటి దీపికా పదుకొనే బికినీ ధరించి అందాల ఆరబోత ఇపుడు వివాదాస్పమైంది.. ఇప్పటి వరకు రాని విమర్శలు ఈ సారి ఆమె ఎదుర్కోవటం చర్చనీయాంశమైంది.. ఇపుడు శక్తిమాన్ స్టార్ ముఖేష్ ఖన్నా వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి.. బేషరమ్ రంగ్ సాంగ్ చూడటానికి అసభ్యంగా ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి పాటలకు అసలు సెన్సార్ ఎందుకు అనుమతి ఇస్తోం దంటూ ప్రశ్నించారు. ఇండస్ట్రీలో ఇపుడు అశ్లీత ఎక్కువైంది, ఇప్పటికే పొట్టి దుస్తుల్లో హీరోయిన్ల ను చూస్తున్నామని, ముమ్ముందు వారిని నగ్నంగా చూస్తామేమో..అంటూ షాకింగ్ వ్యాఖ్యలు చేయటం చర్చకు దారితీసింది.. ఇలాంటి వాటిని మనం అంగీకరించటానికి మనదేశం ఏద స్వీడనో, స్పెయినో కాదని పేర్కొన్నారు. ఒకవిధంగా అందాల ప్రదర్శన ఏ ఒక్కరి భావాలను, నమ్మకాలను ఇబ్బంది పెట్టకూడదన్నారు. యువతను తప్పుదోవ పట్టించేలా ఉన్న ఇలాంటి డ్రెస్సులను హీరోయిన్లు ధరించటం తగదని అన్నారు.

# హారర్ థ్రిల్లర్‌గా 'కనెక్ట్' గూస్ బంప్స్ తెప్పిస్తుంది:

నయనతార నాయికగా నటించిన హారర్ థ్రిల్లర్ మూవీ కనెక్ట్.. ఈచిత్రం ఈనెల 22న యూవీ క్రియేషన్స్ తెలుగులో గ్రాండ్‌గా విడుదల చేయబోతోంది.. దర్శకుడు అశ్విన్ శరవణన్ ఈచిత్రాన్ని రూపొందించారు.. హారర్‌థ్రిల్లర్ మూవీస్ రూపొందించటంలో పేరున్న ఈ దర్శకుడు ఆయన.. కనెక్ట్ రిలీజ్ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. లాక్‌డౌన్‌లో కుటుంబాలు



కలిసి లేవు.. ఏదోపనిమీద మరో ప్రాంతానికి వెళ్లినవారు అక్కడే స్టక్ అయ్యారు.. అలా ఒక కుటుంబంలోని తల్లీకూతురు ఇంట్లో ఉండిపోతారు.. కొద్ది రోజులకు కూతురు ప్రవర్తనలో అనూహ్య మార్పులు వస్తాయి. ప్రేతాత్మ ఆవహించినట్టు ఆమె బిహేవ్ చేస్తుంటుంది.. అలాంటి పరిస్థితుల్లో బిడ్డను తల్లి ఎలా కాపాడుకుంటుంది అనేది ఈసినిమా కథ.. గూస్ బంప్స్ తెప్పించే హారర్ మూవీ ఇది.. ఈచిత్రంలో ఇంటర్వెల్ ఉండదు. హారర్ థ్రిల్ పంచుతూ ఏక బిగిన కథ సాగుతుంటుంది.. సినిమా నిడివి గంటన్నర ఉంటుంది.. కాబట్టి చూడటం సులువు.. నయనతారతో గతంలో మాయా అనే చిత్రాన్ని రూపొందించాను. ఆమె పట్ల నాకు గౌరవం ఉంది.. దర్శకుడిగా నేనంటే ఆమెకు నమ్మకం. అందుకే మళ్లీ ఈసినిమాను నయనతారతోనే చేశాను.. ఈ కథ విన్నాక ఆమెకు బాగా నచ్చింది.. దీన్ని ఒక అంతర్జాతీయ స్థాయి చిత్రంగా నిర్మించాలన్నది నయనతార కోరిక.. అందుకే విఘ్నేష్‌తో కలిసి ఆమె ప్రొడ్యూస్ చేసింది. మాకు కావాల్సిన రిసోర్సెస్ అనీ సమకూర్చారు. ప్రతి సన్నివేశంలో ఆమె నటన ఆకట్టుకుంటుంది.. అద్యంతం తన ఫెర్ఫామెన్స్‌తో ఆకట్టుకుంటుంది.. ఈచిత్రానికి పృథ్వీ సంగీతం అందించారు. ప్రేక్షకులను చూపు తిప్పుకోకుండా చేసే ఇలాంటి తరహా చిత్రాలను తెరకెక్కించటానికి ఇష్టపడతాను.. ఇలాంటి చిత్రాలకు మనవద్ద మంచి డిమాండ్ ఉంటుంది. తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమలు ప్రస్తుతం కలిసి పనిచేస్తున్నాయి. ఇదొక ఆరోగ్యకరమైన వాతావరణం. టాలీవుడ్ నాని సినిమాలంటే ఇష్టం. ఆయనతో ఒక సినిమా రూపొందించాలని ఉంది.




# బ్యూటీ సరికొత్త ప్రయోగం

కన్నడ అందం.. రష్మిక మందన్న గత ఏడాది పుష్ప విజయంతో బ్లాక్‌బస్టర్ అందుకుంది. దేశవ్యాప్తంగా శ్రీవల్లిగా ఆమెకు అభిమానులు నీరాజనాలు పలుకున్నారు. దీంతో ఆమె పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా పేరొందింది. ఇపుడు ఆమె నటించిన సినిమాలు బ్యాక్‌టు బ్యాక్ రిలీజ్ అవుతున్నాయి. ఉత్తరాదిలోనూ ఆమె ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగిపోతంది.. అంతేకాదు ఈ ఏడాదిలో వరుసగా హిందీ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.. బాలీవుడ్‌లో బిగ్‌బి అమితాబ్ బచ్చన్‌తో కలిసి నటించని 'గుడ్‌బై' ఇటీవలే విడుదలైన సంగతి తెలిసిందే. ప్రస్తుతం మిషన్ మజ్ను మూవీలో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన ఈ భామ నటించింది. త్వరలో ఇది నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది.. ఈచిత్రంలో అమ్మడు చాలా హోప్స్ పెట్టుకున్నట్టు తెలిసింది. కాగా ఈచిత్రం టీజర్ లాంచ్‌లో ఈ మూవీపై అంచనాలు భారీగా పెరిగాయి.. పీరియాడికల్ మూవీగా, ఇండియా– పాకిస్థాన్ వార్ సమయంలో నిజజీవిత ఘటనల ఆధారంగా రూపొందింది.. దేశభక్తి జాన్‌లో ఉంటుంది.. కాగా ఈ చిత్రం కూడ థియేట్రికల్ రిలీజ్ కాకుండా జనవరి 20న నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రంతో రష్మిక తొలిసారిగా అంధ యువతి పాత్రలో కన్పించనుంది.. ఇది తన కెరీర్‌కు ప్రత్యేకమైన పాత్రగా ఆమె పేర్కొంటోంది. ఈ పాత్ర కోసం ఆమె విస్తృతమైన ప్రిపరేషన్ చేయాల్సి వచ్చిందట..

# బాలకృష్ణ చిత్రంలో శరత్‌కుమార్

గాడ్ ఆఫ్ మాసస్ నటసింహ నందమూరి బాలకృష్ణ, సక్సెస్‌ఫుల్‌డైరెక్టర్ అనిల్ రావిపూడి క్రేజీ కాంబినేషన్‌లో ఎన్‌బికె 108 షూటింగ్ ఇటీవలే భారీ యాక్షన్ బ్లాక్‌తో గ్రాండ్‌గా ప్రారంభమైంది.. ఈ ఫైట్ సీక్వెన్సు కోసం ప్రొడక్షన్ డిజైనర్ రాజీవన్ ఆధ్వర్యంలో భారీ సెట్ నిర్మించారు..



షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తు న్న ఈచిత్రంలో వెర్సటైల్ నటుడు శరత్‌కుమార్ కీలకపాత్ర పోషిస్తున్నట్టు మేకర్స్ ప్రకటించారు. ఈసందర్భంగా శరత్‌కు మార్, దర్శకుడు అనిల్ రావిపూడిల లొకేషన్ స్టిల్ విడుదల చేశారు. ప్రస్తు తం ఈ ప్రాజెక్టు రెగ్యు లర్ సూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. బాలకృష్ణ మును పెన్నడూ పోషించని పాత్రలో కన్పించనున్నారు. బాలకృష్ణ స్టార్‌డమ్‌ను దృష్టిలో పెట్టుకుని అనిల్ రావిపూడి ఓ పవర్‌ఫుల్ కథనురాశారు. ఈచిత్రంలో హీరోయిన్ శ్రీలీల ఓ కీలకపాత్రలో నటిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు..

# ఇన్‌స్టాలో సంచలనం!




ఇళయ దళపతి విజయ్ హీరోగా రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించిన చిత్రం వారిసు.. ఈచిత్రానికి వంశీపైడిపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. సాలిడ్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రూపొందుతోంది.. ఇప్పటికే భారీ అంచనాలు సంతరించుకుంది.. ఈచిత్రంలో తెలుగులో 'వారసుడు'గా రిలీజ్ కానుంది.. కాగా ఇప్పటి ఈచిత్రం నుంచి విడుదలైన పాటలు అన్నీ హిట్స్‌గా నిలిచాయి.. తమన్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. కాగా తమన్, విజయ్‌ల కాంబినేషన్ కావటంతో ఈప్రాజెక్టు క్రేజీగా మారింది.. తొలి ఫస్ట్‌సాంగ్‌తోనే సెన్సేషనల్ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. రంజితమే.. అంటూ వచ్చిన ఈ పాటకు అదిరేటి స్పందన వచ్చింది.. ఇక యూ ట్యూబ్‌లో ఈసాంగ్ ఆల్‌రెడీ మిలియన్స్‌కొద్దీ వ్యూస్ అందుకుంది.. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ సాంగ్ అదరగొట్టింది.. ఇన్‌స్టాలో లక్షకుపైగా రీల్స్‌చేశారట.. దీంతో ఈసినమా క్రేజీ ఆడియెన్స్‌లో ఎలా ఉందో అర్థమవుతోంది.. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు నిర్మిస్తున్నారు.


# మారుతున్న ట్రెండ్‌కు అనుగుణంగా ఉండాలనే ...

దిల్‌రాజు ప్రొడక్షన్స్ శిరీష్ సమర్పణలో హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మిస్తున్న సినిమా బలగం.. ప్రియదర్శి, కావ్యా కళ్యాణన రామ్, సుదాకర్‌రెడ్డి, మురళీధర్‌గౌడ్ తదితరులు ప్రధాన తారాగణంగా నటిస్తున్నారు.. వేణు ఎల్దండి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా తాజాగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, మారుతున్న ట్రెండ్‌కు



అనుగుణంగా ఉండాలనే ఉద్దేశ్యంతో మా నెక్ట్స్ జనరేషన్ సినీ ఇండస్ట్రీలోకి వచ్చారన్నారు. అందులో భాగంగానే దిల్‌రాజు ప్రొడక్షన్స్ స్టార్ట్‌చేశారని తెలిపారు. ఈ బ్యానర్‌లో డిఫరెంట్‌కాన్సెప్ట్ సినిమాలు, ప్రయోగాత్మక చిత్రాలు చేయాలని అనుకుంటున్నామన్నారు. అందులో భాగంగా మేం చేసిన తొలిసినిమా బలగం అన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు వేణు ఎల్దండి, యాక్టర్ ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్‌రామ్, నిర్మాత హన్షిత్, సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో

# జనవరి 26న 'బుట్టబొమ్మ'



ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్స్ ఫోర్ సినిమాస్‌తో కలిసి నిర్మిస్తున్న చిత్రం బుట్టబొమ్మ.. అనిక సురేంద్రన్, అర్జున్‌దాస్, సూర్య వశిష్ట నాయిక, నాయికలుగా నటిస్తున్నారు.. ఈచిత్రానికి నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు.. శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. నిర్మాణ కార్యక్రమాలు ముగింపు దశలో ఉన్నాయి.. ఈ చిత్రం విడుదల తేదీ ప్రచార చిత్రాన్ని సోషల్‌మీడియా వేదికగా శనివారం విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ, గ్రామీణ నేపథ్యంలో సాగే ప్రేమ కథా చిత్రమన్నారు. సహజంగా జరుగుతూ ఆకట్టుకుంటుందన్నారు. కథ, కథనాలు ప్రేక్షకులకు నచ్చేలా ఉంటాయన్నారు. అనిక సురేంద్రన్, అర్జున్ దాస్, సూర్య వశిష్టల అభినయం ఆకట్టుకునేలా ఉంటుందన్నారు. గోపీసుందర్ సంగీతం అందించారన్నారు.. నిర్మాణ కార్యక్రమాలు ముగింపు దశలో ఉన్నాయని, వచ్చే ఏడాది జనవరి 26న విడుదల కానుందన్నారు.. ప్రేక్షకులకు నచ్చేలా ఉంటుందన్నారు.

**రవితేజ, కమర్షిమేకర్ త్రినాధరావు నక్కిన మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా.. ఇందులో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.. పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ, అభిసేక్ అగర్వాల్ ఆర్ట్స్‌పై నిర్మాణం జరుగుతోంది.. ఈచిత్రం ఈనెల 23న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో దర్శకుడు త్రినాధరావు నక్కిన మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

# రవితేజగారితో సినిమా నా డ్రీమ్: త్రినాధరావు నక్కిన

రవితేజగారితో సినిమా చేయటం నా చాలా రోజుల కల.. నాకు ఇష్టమైన హీరోల్లో ఆయన ఒకరు. ఆయనతో సినిమా చేసే అవకాశం రావటం నాఅదృష్టంగా భావిస్తున్నా.. పక్కా కమర్షియల్ ఫార్మాట్‌లో ఉండే రవితేజ మార్క్ మూవీ ఇది.. ఆయన్ని ఎలా చూడాలనుకుంటారో అలాగే ఉంటుందన్నారు. రవితేజగారితో సినిమా అంటే ప్రయోగాలు చేయాలని అనుకోను.. ఈ సంగతి ఆయనకు కూడ చెప్పాను. తెరపై రవితేజ గారిని రవితేజలా చూసి చాలా కాలమైంది.. ఈ మధ్య విభిన్నమైన పాత్రలు ఆయన బాగా ప్రయత్నించారు.. అయితే ప్రేక్షకులు ఎక్కడో రవితేజను మిస్ అయ్యారు. మళ్లీ ఆ రవితేజను చూపించాలని అనుకుంటున్నానని ఆయనతో చెప్పా.. ఆయనకీ కథ నచ్చింది. మంచి టైమింగ్‌లో ఇలాంటి



సినిమా చేయాలి చేద్దాం. అని ఆయన చెప్పటంతో ధమాకా సినిమా స్టార్ట్ అయ్యింది. శ్రీలీల చాలా ఎనర్జిటిక్ గర్ల్.. అద్భుతమైన డ్యాన్సర్ కూడ.. తను సొంతంగా డబ్బింగ్ చెప్పింది.. ఇందులో జయరామ్‌గారు విలన్‌గా చేశ్శారు. విలన్‌గా ఆయన చాలా కొత్తగా కన్పిస్తారు. రావు రమేష్, హైపర్ ఆది గారి ట్రాక్ అద్భుతంగా ఉంటుంది.. ఇది మ్యూజిక్ బ్లాక్ బస్టర్ అయ్యింది.. రిలీజైన ప్రతిసాంగ్ హిట్ అయ్యింది.. భీమ్స్ చాలా కష్టపడ్డాడు.. ఇందులో విజువల్స్ వండర్‌ఫుల్‌గా ఉంటాయి.. హీరో స్టార్‌డమ్‌ను ఫాలో అవుతూ వందశాతం న్యాయంచేశారు.. ఈచిత్రం పక్కా కమర్షియల్ సినిమా. రవితేజ, శ్రీలీల మధ్య కెమిస్ట్రీ ఆల్‌స్క్రీన్‌లో అద్భుతంగా ఉంటుంది. ఇద్దరూ పోటీపడి డ్యాన్స్‌చేశారు. మరోపాట విడుదల చేయటానికి రెడీగా ఉంది. త్వరలోనే విడుదల చేస్తాం.. ఆ పాట మరోస్థాయిలో ఉంటుంది.. ఇందులో డూయల్ రోల్స్ మంచిగా ఉంటాయి.. రెండూ డిఫరెంట్‌గా ఉంటాయి.. అలాగే రెండింటికీ ఎమోషన్స్ ఉంటాయి.. సినిమా చూసినపుడు చాలా కిక్ ఉంటుంది.. బ్యూటిఫుల్ లవ్‌స్టోరీ, ఫ్యామిలీ ఎమోషన్స్ రెండూ ఉన్నాయి.. విశ్వప్రసాద్, వివేక్‌గారు చాలా కంఫర్టబుల్ నిర్మాతలు.. ఎక్కడా రాజీపడకుండా సినిమాలు నిర్మిస్తారు. చాలా మంచి వ్యక్తులు.. సినిమాలు తీయాలని ఫిక్స్ అయ్యారు. ఇలాంటి నిర్మాతలు ఇండస్ట్రీకి రావాలి.. నా కొత్త సినిమాల విషయానికొస్తే మైత్రీ మూవీ మేకర్స్‌తో ఒక సినిమా చేయాలి.. అలాగే కృష్ణగారు దిల్‌రాజుగారితో ఒక సినిమా చేయాలి.. రవితేజగారు నన్ను బెస్ట్ ఆడియెన్ అంటారు. ఆడియెన్ ఏదైతై ఎంజాయ్ చేస్తాడో డైరెక్టర్గఆ అది నువ్వు ఎంజాయ్ చేస్తుంటావు .అందుకే నీకెపుడూ సక్సెస్ ఉంటుంది.. అంటారు.

# పది భాషల్లో సూర్య మూవీ...



కోలీవుడ్ సూపర్‌స్టార్ సూర్య.. జాతీయ అవార్డులను అందుకుని పాన్‌ఇండియా స్టార్ హీరోగా ఎదిగిన సంగతి తెలిసిందే.. నటుడిగా ఆయన తన కంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు.. లక్షలాది అభిమానులకు చేరువయ్యారు. ఇప్పటికే ఓ స్వాతంత్ర్య సినిమాను చేయటానికి రెడీ అవుతున్నారు. దేశంలోని అన్నిభాషల్లో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్‌గా ఉంది.. కాగా అంతకు ముందే సూర్య తన 42వ చిత్రం ద్వారా ఏకంగా పది భాషల్లో ప్రేక్షకులకు ముందుకు రాబోతున్నారు. సూర్య హీరోగా తన 42వ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు శివ దర్శకత్వంలో చేస్తున్నారు. ఈ భారీ పీరియాడిక్ డ్రామాను రెండు భాగాలుగా ప్రేక్షకులకు ముందుకు తీసుకురావటానికి ప్లాన్‌చేస్తున్నారు. ఇప్పటికే గోవా, చెన్నైల్లో కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. కాగా శుక్రవారం నుంచి తాజా షెడ్యూల్ ప్రారంభమైంది. ఈ షెడ్యూల్‌లో దిశాపటానీ కూడ పాల్గొననున్నారని తెలిసింది. ఈ విషయాన్ని అమ్మడు తాజాగా పోస్ట్ చేశారు. సూర్య సరసన ఈ భామ నటిస్తున్నానని తెలిపారు. అంతేకాదు ఆయనతో నటిస్తున్న తొలిచిత్రమనాద్రు. ఎంతో ఎగ్జయిట్‌మెంట్‌తో వెయిట్ చేస్తున్నట్టు తెలిపారామె.. కాగా ఈచిత్రాన్ని 3డీ ఫార్మాట్‌లో రిలీజ్ చేయనున్నారు. ఏకంగా పది భాషల్లో ఒకేసారి ఈచిత్రాన్ని ఈ ఫార్మెట్ రివీల్ చేస్తున్నారు. కాగా పది భాషల్లో సూర్య చేస్తున్న చిత్రం ఇదే కావటంతోఅంచనాలు భారీగా పెరిగారు.

# సంప్రదాయ కళల్లో ఎందరికో శిక్షణ



వందల ఏళ్ల చరిత్ర ఉన్న తమ సంప్రదాయ కళ మరుగున పడటాన్ని చూసి ఆమె దుఃఖపడింది. రాత్రింబవళ్లు శ్రమించింది.. అందులో పట్టు సంపాదించింది. ఇప్పుడు వేలమందికి శిక్షణనిచ్చి ఈ కళను దేశ వ్యాప్తంగా పరిచయం చేస్తోంది.. ఎందరికో ఉపాధీ కల్పిస్తోంది.. ఇదంతా చేస్తోంది పట్టుమని పాతికేళ్లకూడా నిండని మీనాక్షి..

ఎర్రటి కాన్వాస్ మీద బియ్యపిండితో పూలు, దేవుడి పాదాలు ఇతరత్రా బొమ్మలను అందంగా గీసే చిత్రకళ 'అయిపన్', ఇదో సంప్రదాయంగా ఒక తరం నుంచి మరొక తరం నేర్చుకునే వారు కొన్నేళ్లుగా ఈ కళ తెలిసిన వారు తగ్గిపోయారు. ఈ మార్పును గుర్తించింది ఉత్తరాఖాండ్. నైనిటాల్‌కు చెందిన 24 ఏళ్ల మీనాక్షి.

**ప్రత్యేకం..** ఒకప్పుడు దీన్ని 'అర్పన్' అనే వారు. అంటే రాయడం అని అర్థం. అది కాస్తా 'అయిపన్'గా మారింది. చేతిలో చివరి మూడు వేళ్లను మాత్రమే ఉపయోగించడం దీని మరో ప్రత్యేకత. ' ఈ చిత్రాలు మా ఉత్తరాఖండ్ సంప్రదాయానికి ప్రతీక. శుభకార్యాలు, పండుగలకు ఇంటి ప్రాంగణాలు, ఆలయాల గోడలపై అయిపన్ కళను చిత్రీకరించే వారు. ఈ బొమ్మలకు దైవశక్తి ఉంటుందని, దుష్ట శక్తులను తరిమి కొడతాయని విశ్వసించే వారు. మా పూర్వీకులూ వీటిలో నిష్ణాతులు. కానీ మాకేమీ తెలియదు. ఈ కళ అరుదైపోతోందని తెలిసి దుఃఖపడ్డా. దీన్ని ప్రపంచానికి కొత్తగా పరిచయం చేయడం కోసం ఓ ప్రణాళిక రూపొందించుకున్నా. నా డిగ్రీ అవ్వగానే 2018 'మీనాకృతి'ని ప్రారంభించా' అని వివరించింది మీనాక్షి.

**సవాళ్లు..** ఈ కళను తను నేర్చుకోవడానికి అహోరాత్రులూ కృషి చేసింది మీనాక్షి. 'చుట్టు పక్కల ప్రతి ఊరికీ వెళ్లి వృద్ధులతో మాట్లాడా. లైబ్రరీలకూ తిరిగా. కొందరు వారికి తెలిసింది నాకు నేర్పారు. ఓ ఏడాది అయ్యాక.. అవగాహన వచ్చిందనిపించింది. ఇది అందరికీ నేర్పాలి. 'కళ కోసం' అంటే ఎవరొస్తారు? అందుకే ఉపాధిని జోడించా. కొందరు పేద యువతకులకు నా ఆలోచనలను చెప్పాను. మొదట్లో ఒకరిద్దరే ముందుకొచ్చారు. వారికి నేర్పి నేమ్‌ప్లేట్లు. వాల్‌హ్యాంగింగ్స్ మీద అయిపన్ బొమ్మలు గీయించి సోషల్ మీడియాలో పెట్టా. అవి చూసి చాలామంది స ్పందించారు. మెల్లగా మరి కొందరు మహిళలు నాతో కలిశారు. ఇప్పుడు రకరకాల కళాకృతులను విక్రయిస్తున్నాం. మా కేంద్రంలో 30 మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు. ఒక్కొక్కరూ రూ.10, 15వేలు ఆర్జిస్తున్నారు. బయట స్వయం ఉపాధి పొందుతున్న వారూ వందల మంది ఉన్నారు. పాఠశాలలు కళాశాలల అయిపన్‌పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా. 20వేల మందికి పైగా విద్యార్థులకు నేర్పా. ప్రదర్శనలలోనూ పాల్గొంటున్నా. అలంకరణ వస్తువులు, కెటిల్స్, పూజాథాలీ, రాఖీలు సహా పండుగలకు తగినట్లు వస్తువులకు ఈ డిజైన్లను జోడిస్తున్నాం. దేశవ్యాప్తంగా ఆర్డర్లు వస్తున్నాయి. ఇక ఈ కళ చిరస్థాయిగా ఉంటుంది' అని సంబ రపడుతోన్న మీనాక్షిని అయిపన్ గర్ల్ అంటున్నారందరూ. ❑



# 3వ పాశురం

**ఓఙ్గియులగళన్ద ఉత్తమన్ పేర్పాడి**
**నాఙ్గళ్ నంపావెక్కు, చ్చాఱ్ఱినీరాడినాల్**
**తీఙ్గిన్ఱినాడెల్లామ్, తిఙ్గళ్ ముమ్మారిపెయ్‌దు**
**ఓఙ్గుపెరుంశెన్నె లూడకయలుగళ**
**ప్పూఙ్గువళైప్పోదిల్, పొఱివణ్డుకణ్పడుప్ప**
**తేఙ్గాదేపుక్కిరున్ద, శీర్తములైపఱ్ఱి**
**వాఙ్గ. కుడంనిఱైక్కుం, వళ్ళల్పెరుంపశుక్కళ్**
**నీఙ్గాదశెల్వం, నిఱైన్దేలో**

## తిరుప్పావై



**రెమ్బావాయ్॥మూడవపాట**
**వామనునిగవచ్చి, వాయువేగమున ఎదిగి**
**అంబరంబున కెగసి, మూడులోకముల కొల్చి**
**దేవాదిదేవతలు సేవించు దేవుని**
**శ్రీహరిని కీర్తించి స్తోత్రములపాడి**
**శ్రీపాదసేవకై తీర్థమాడినోచ**
**అవనియంతయు దుర్భిక్షమంతరించు**
**నెలమూడువానలై పైరుపంటలు ఎదుగు**
**ఎర్రకలువలు విరయు, తుమ్మెదలు మురియు**
**పాలసంపద పెరగు, లోకమున శాంతి పెరుగు**
**పరమేశ్వరుడు మెచ్చు, పరలోకములు మెచ్చు**
**ఇట్లు మన నోము మంచి ఫలమునిచ్చు.**

**భావం:** బలి చక్రవర్తి వామనుడికి మూడడుగుల దానము ఇచ్చాడు. మూడు అడుగులతో మూడు లోకాలు తన పాదముతో కొలిచాడు వామనుడు. అతనిని మనము కీర్తించుదాము. నెలకు మూడు వానలు పడాలి. వరిచేలు బాగా పండాలి. చేపలు పుష్కలంగా ఉంటాయి. కలువ పూలు వికసిస్తాయి. తుమ్మెదలు వాటి మకరం దాన్ని సేవించి మత్తుతో నిదురిస్తాయి. పొదుగు తాకగానే పుష్కలంగా కడవలకొద్ది పాలిచ్చే గోవులు ఉండాలి. దేశము తరగని సిరులతో నిండి ఉండాలి. ప్రజలు సుఖం గా ఉండాలి. వ్రతమను వంకతో మనమంతా స్నానము చేయుదము రండని గోపికలను ఆహ్వానిస్తున్నది. **ఫలం:** ఇహలోక, పరలోక సంపద పొందుటకు. ❑

# పిల్లలను శిక్షిస్తున్నారా..

కొంత మంది పిల్లలు పొరపాటు చేసినప్పుడు అమ్మల ముందు భయంతో వణికి పోతారు. పిల్లలు పొరపాటు చేసినప్పుడు శిక్షిస్తేనే మరోసారి చేయరని పెద్దవాళ్లు భావిస్తారు. భయపెట్టి, బెదిరించి, దండించాలనుకుంటారు. ఇది సరైన విధానం కాదంటున్నారు నిపుణులు.

క్రమశిక్షణ పేరుతో పిల్లలను శిక్షిస్తే అది వారి మనసుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. క్రమశిక్షణ, శిక్షించడానికి మధ్య తేడా ఉంది. క్రమశిక్షణపై అవగాహన కలిగించి పెంచడం వల్ల పిల్లల్లో సరైన లేదా కొత్త ప్రవర్తన నేర్చుకుంటారు. అదే శిక్షిస్తూ పెంచితే అప్పుడు కూడా కొత్త ప్రవర్తన వస్తుంది. అయితే భయం వారి వెన్నంటే ఉంటుంది. ఇది వారి మానసిక పరిపక్వతకు అడ్డుగోడ అవుతుంది.



అందించక పోవడం, హోంవర్క్ పూర్తిచేసే వరకు ఆటకు వెళ్లనివ్వకపోవడం వంటివన్నీ పిల్లల్లో మంచి ప్రవర్తన తేలేవు. అంతేకాదు, వీటివల్ల చీకటటే భయం, అజీర్తి, జ్ఞాపకశక్తి తగ్గడం, ఎదుగుదల లోపం, చదువుపై అనాసక్తి, ఒంటరితనం వంటివన్నీ వస్తాయి. తల్లిదండ్రులతో ప్రేమగా గడపాలన బాల్యమంతా అందరినీ అయిష్టంగా. చూడటం మొదలు పెడతారు. ప్రేమ రాహిత్యంతో మానసిక

చిన్నాలకు మంచి లక్షణాలు, సరైన ఆలోచనా విధానం నేర్పడం తల్లిదండ్రులకు ఒక సవాల్. అలాగని శిక్షించడమే క్రమశిక్షణ అనుకోకూడదు. చీకటి గదిలో వేయడం, ఒక రోజంతా ఆహారాన్ని రుగ్మతలకు గురవుతారు.

**సమరణతో...** పిల్లల ప్రవర్తనను సవరించడానికి ప్రయత్నించాలి. వారి వ్యక్తిత్వం వికసించేలా చేయాలి. పొరపాట్లు చేసినా వాటిని విశదీకరించి చెప్పడంతోపాటు వారి మానసిక పరిస్థితిని గమనిస్తూ ఉండాలి. వారితో స్నేహం చేస్తే చాలా సమస్యలకు పరిష్కారం దొరుకుతండుది. తల్లిదండ్రులంటే భరోసాగా అనిపించాలి. తప్పు, ఎప్పుడు శిక్షస్తారో అనే భయం, అభద్రతా భావం ఉండకూడదు. 'బాగా చదవకపోతే హాస్టల్‌లో వేసేస్తాం, అక్కడ అమ్మానాన్న ఉండరు' అని బెదిరించడం పిల్లల్లో కొత్త భయాలను సృష్టిస్తాయి. పరీక్ష ఫెయిల్ అయినా, ఇతరుల కన్నా మార్కులు తక్కువ చ్చినా తల్లిదండ్రులతో చెప్పలేక మానసిక వేదనకు లోనవుతారు. ఎలాంటి శిక్ష ఎదురవుతుందో అని భయంతో కుంగు బాటుకు గురవుతారు. చదువులో వెనక బడతారు. ఇవన్నీ వారిలో ఎప్పటికీ తగ్గని మానసిక సమస్యలుగా మారతాయి. ఎవరితో చర్చించాలో తెలియక క్షణికావేశంలో తీవ్ర నిర్ణయాలు తీసుకునే స్థాయికి చేరుకుంటారు. ❑

## ఒమెకా తక్కువైతే..

ఒమెకా 3 తక్కువగా తీసుకునే వారిలో కీళ్ల బిగుసుకు పోవడం, వాపు వంటి సమస్యలు కనిపిస్తాయి. సాల్మన్, ట్రౌట్, మాక్రెల్, సార్డినెస్ వంటి చేపలు ఎక్కువగా తినాలి. వీటిలో ఒమెగా 3 ఫ్యాటీయాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి.

- ఒకవేళ మీరు శాకాహారులైతే వాలనట్స్, అవిసెలు, ఫిష్ ఆయిల్ సప్లిమెంట్స్‌ను తీసుకోవాలి.
- విటమిన్ సి ఎక్కుగా తీసుకోవాలి. స్ట్రాబెర్రీలు, ఆరెంజ్, కివి, పైనాపిల్, క్యాలిఫ్లవర్ బ్రొక్కోలి, క్యాబేజీ వంటివి ఎక్కువగా తినాలి.
- పండ్లు, కూరగాయలు ఎక్కుగా తినడ వల్ల ఆస్టియో ఆర్థరైటిస్‌పై పోరాడే శక్తి లభిస్తుంది.
- ధాన్యాలు, పండ్లు, కూరగయాల్లో కూడా తక్కువ ఫ్యాట్ ఉండే ఆహారా పదార్థాలను తీసుకున్నట్లయితే కీళ్లనొప్పులు వచ్చే అవకాశాలు చాలా తగ్గుతాయి.
- యాంటీ ఇనప్లమేటరీ మందుల్లో ఉపయోగించే కెమికల్స్ అల్లంలో ఉంటాయి. కాబట్టి అల్లంటీ ఎక్కువగా తాగాలి. ఆహారపదార్థాల్లోనూ వాడాలి. పసుపులో కూడా కీళ్లలో వాపును తగ్గించే గుణం ఉంది. ❑



## చెలి చిట్కా

దోశలు మెత్తగా దూదిలా ఉండాలంటే.. కప్పు బొంబాయి రవ్వను తీసుకుని జావకాచి చల్లార్చి దోశపిండిలో కలిపితే చాలు.

# క్రిస్మస్ కేకులు

## క్యారెట్ కేక్



**కావలసినవి:** మైదా-225గ్రా., వంటసోడా-ఏడు గ్రా. పంచదార-325గ్రా., దాల్చినచెక్క-రెండు గ్రా. కోడిగుడ్లు-నాలుగు, నూనె-235గ్రా. వాల్‌నట్లు-120గ్రా. క్యారెట్లు-250గ్రా, చీజ్ ఐసింగ్ కోసం

**తయారుచేసే విధానం:** చీజ్-200గ్రా, ఐసింగ్ షుగర్, గిలక్కొట్టిన క్రీం -100గ్రా చొప్పున, నిమ్మకాయ పొట్టు-కొద్దిగా

**కేక్ తయారీ:** వెడల్పాటి గిన్నెలో నూనె పంచదార, కోడిగుడ్ల సొన తీసుకుని నురగ వచ్చేదాకా బాగా గిలక్కొట్టాలి. ఇప్పుడు క్యారెట్ తప్ప మిగిలిన పదార్థాలన్నీ అందులో వేసి బాగా కలపాలి. చివరగా తురిమిన క్యారెట్ చేర్చాలి. ఈ మిశ్రమాన్ని టిష్యూ పరిచిన ఓవెన్ పాత్రలోకి తీసుకుని 170డిగ్రీల ఉష్ణోగ్రతలో అరగంట సేపు బేక్ చేయాలి. ఆ తరువాత బయటకు తీసి మరికాసేపు ఫ్రిజ్‌లో ఉంచి కేక్‌ముక్కల్లా కోస్తే చాలు. కమ్మని క్యారెట్ కేక్ సిద్ధం.

**ఐసింగ్ తయారీ:** పైన పేర్కొన్న పదార్థాలన్నింటినీ బాగా కలిపితే ఐసింగ్ తయారవుతుంది. ఈ మిశ్రమాన్ని కేక్‌పై పూతలా రాయాలి.

## పైనాపిల్ అప్‌సైడ్ కేక్



**కావలసినవి:** బ్రౌన్‌షుగర్(ముడి పంచదార)-పావు కప్పుమైదా-ఒకటిన్నర కప్పులు, బేకింగ్ పౌడర్-టీస్పూన్ బేకింగ్‌సోడా-టీస్పూన్, తేనె-ముప్పావుకప్పుచీజ్-ముప్పావు కప్పు, పైనాపిల్‌జ్యూస్-పావు కప్పు వెనీలా ఎసెన్స్-టేబుల్ స్పూన్, నెయ్యి-ముప్పావు కప్పు నిమ్మరసం-2టేబుల్‌స్పూన్లు, ఆరెంజ్ తొక్కల తురుము-టీస్పూన్ పైనాపిల్ ముక్కలు-20

**తయారుచేసే విధానం:** ఓవెన్‌ను ముందుగానే 180 డిగ్రీల దగ్గర వేడిచేసి ఉంచుకోవాలి. కేకు టిన్నుకి నెయ్యి రాసి బ్రౌన్ షుగర్ చల్లాలి. ఓ గిన్నెలో మైదా, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా, ఉప్పువేసి కలపాలి. మరో గిన్నెలో నెయ్యి, తేనె, చీజ్, పైనాపిల్ జ్యూస్, వెనీలాఎసెన్స్, నిమ్మరసం, ఆరెంజ్‌తొక్కల తురుము వేసి గిలకొట్టాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని మైదా మిశ్రమంలో వేసి బాగా కలపాలి. కేకు టిన్నులో అడుగున పైనాపిల్ ముక్కలు పేర్చాలి. దానిమీద జాగ్రత్తగా కేకు మిశ్రమాన్ని వేసి సుమారు 25 నుంచి 30 నిమిషాలు బేక్ చేయాలి. కేకు గోధుమరంగులోకి మారాక బయటకు తీసి అరగంట సేపు చల్లారనివ్వాలి. తరువాత జాగ్రత్తగా టిన్నును ప్లేటులోకి బోర్లించి ముక్కలుగా కోసి అందించాలి.

## బాదం కేక్‌కు కావలసినవి

బాదం- ఒక కప్పు, మొక్కజొన్నపిండి-అరకప్పు మైదా-అరకప్పు, వంటసోడా-చెంచా, వెన్న-వంద గ్రా, పంచదార-పొడి కప్పున్నర, వెనిల్లా ఎసెన్సు-అరచెంచా, గుడ్లసొన-రెండు కప్పులు (ఆరుగుడ్లు), క్రీం-పావుకప్పు


**తయారుచేసే విధానం:** బాదను ముందురోజు నానబెట్టి మర్నాడు మిక్సీలో వేసి మెత్తగా రుబ్బాలి. ఒక పాత్రకు కొద్దిగా వెన్నరాసి పైన రెండుచెంచాల మైదా చల్లి పక్కన పెట్టుకోవాలి. మొక్కజొన్న పిండిలో మిగిలిన మైదా, వంటసోడా కలిపి ఉంచుకోవాలి. బాదం ముద్దలో వెన్న వేసి బాగా కలియతిప్పాలి. వెన్న రాసి పక్కన పెట్టిన పాత్రలో వేసి బేక్ చేయాలి.



అరగంటయ్యాక బయటకు తీసి పంచదార పొడి చల్లితే బాదం కేక్‌సిద్ధ మయినట్టే.

## బనానా-కాఫీ కేక్

**కావలసిన పదార్థాలు :** అరటిపండ్లు - 2 గుండ్రంగా కట్ చేసుకోవాలి) బ్రౌన్ సుగర్-1 కప్పు, నూనె- అరకప్పు, మైదాపిండి- 1 కప్పు, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా- 1 టేబుల్ స్పూన్ చొప్పున , పాలు-అరకప్పు, చాక్లెట్ చిప్స్-1 టేబుల్ స్పూన్



**తయారీ :** ముందుగా అరటి పండు ముక్కలు, నూనె, బ్రౌన్ సుగర్ మిక్సీ బౌల్‌లో వేసుకుని మిక్సీ పటుట్టుకోవాలి.అనంతరం ఆ మిశ్రమంలో మైదాపిండి, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా వేసుకోవాలి. ఇందులో కొద్దికొద్దిగా పాలు పోసు కుంటూ క్రీమ్‌లా బాగా కలుపుకోవాలి. తర్వాత నచ్చిన షేప్‌లో ఉండే బేకింగ్ బౌల్ తీసుకుని.. దానిలోపల నూనె పూయాలి. 5. ఈ మిశ్రమాన్ని బౌల్‌లో మేసుకుని.. చాక్లెట్ చిప్స్ జల్లుకుని.. ఓవెన్‌లో బేక్ చేసుకోవాలి. కాస్త చల్లారిన తర్వాత నచ్చి విధంగా గార్నిష్ చేసుకుని.. సర్వ్ చేసుకోవాలి.

## నేరేడు సూప్

నేరేడు పండు సూప్ ప్రత్యేకం.. శనీశ్వరుడిలానే! తాజా నేరేడు పళ్లను వేడి నీటిలో కొద్ది సేపు నానబెట్టాలి. గింజలను తొలగించి గుజ్జు చేసి, జల్లెడ పట్టాలి. అప్పుడు నేరేడు పండు రసం వస్తుంది. దీనికి కొంచెం ఉప్పు కల పాలి. ఒక పొంగు వచ్చే వరకు ఉంచి, పొయ్యి మీద నుండి దించేయండి. తరవాత నిమ్మరసం కలిపి తీసుకోండి. గొప్ప యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్న పండు నేరేడు. డయాబెటిస్ ఉన్నవారికి నేరేడు సూప్ మంచిది. ❑



# దేవుడి చెంతకు చేరుదాం

'అయితే బుద్ధి వచ్చినప్పుడు వాడు- నా తండ్రియొద్ద ఎంతోమంది కూలివాండ్రకు అన్నము సమృద్ధిగా ఉన్నది, నేనైతే ఇక్కడ ఆకలికి చచ్చిపోవుచున్నాను. నేను లేచి నా తండ్రియొద్దకు వెళ్లి-తండ్రీ, నేను పరలోకమునకు విరోధముగాను నీ యొదటను పాపము చేసితిని. ఇకమీదట నీ కుమారుడనని అనిపించుకొనుటకు యోగ్యుడను కను, నన్ను నీ కూలివారిలో ఒకనిగా పెట్టుకొనుమని అతనితో చెప్పుదుననుకొని, లేచి తండ్రియొద్దకు వచ్చెను' (లూకా 15:17- 22). తప్పిపోయిన కుమారుడి ఉదంతం మనకందరికీ తెలుసు. దూరంగా ఉన్న కుమారుడికి గుర్తుకు వచ్చింది ఎవరూ అంటే 'పనివారు'. అన్న గుర్తుకు రాలేదు. పనివారే ఇతడికి పరోక్షంగా తండ్రి గురించి సమాచారాన్ని ఇచ్చారు. సరే తండ్రివద్దకు వచ్చాడు. ఏవిధంగా ఒక కూలీవాడిగా ఉండేందుకు వచ్చాడు. మరి 'అయ్యా!' అని పిలవాలి కదా! 'తండ్రీ!' అని సంభోదిస్తున్నాడు. తండ్రీ...తండ్రీ అనే మాట్లాడుతున్నాడు. మరి పెద్దకుమారుడు తండ్రి వద్దే ఉంటూ కూడా ఆయనను నాన్న అనిగాని, తండ్రి అనిగాని సంభోదించలేదు. చివరికి తన తమ్ముడిని సైతం 'యీ నీ కుమారుడు' అంటున్నాడు. నా తమ్ముడు వచ్చాడు అని సంతోషించడం లేదుకానీ, తప్పు చేశాడని తండ్రినే ప్రశ్నిస్తున్నాడు. యీ నీ కుమారుడని అంటూ తమ్ముడిపై ఏమాత్రం జాలి, కరుణ, ప్రేమను చూపడం లేదు. తన నాన్నతో ఉంటున్నా స్నేహితుల గురించి ఆలోచిస్తున్నాడు. చిన్నకుమారుడు దూరదేశంలో ఉన్నా తన తండ్రి గురించి, తండ్రి ఇంట్లో పనిచేస్తున్న పనివారి గురించి ఆలోచిస్తున్నాడు. ఆకలి చిన్నకుమారుడు తండ్రి వద్దకు చేర్చేందుకు తోర్పడితే, కడుపునిండిన పెద్దకుమారుడు స్నేహితులతో సంతోషంగా గడపలేదని చింతిస్తున్నాడు. తద్వారా లోపలికి వచ్చేందుకు ఇష్టపడడం లేదు. ఇక్కడ ఇతడు లోపలికి వచ్చాడా? లేదా? అని వాక్యంలో మనకు స్పష్టంగా చెప్పకుండానే అద్యాయం ముగించబడింది. ఎందుకని? ఎవరికి వారే దాన్ని పూర్తి చేసుకోవాలి. మనం నిత్యం దేవుడితో ఉంటూ, ఆయనను మనసులో ఆరాధిస్తుంటే దేవుడి రాజ్యంలో ప్రవేశిస్తాం. లేకపోతే దేవుడికి దూరంగా ఉంటూ, పైకి భక్తిగలంగా నటిస్తుంటే ఆయన రాజ్యంలో చేరుకోలేం. కాబట్టి చిన్న కుమారుడు తప్పు చేశాడు. వేశ్యలతో ఆస్తిని పాడు చేశాడు. చివరికి పశ్చాత్తాపంతో తండ్రి వద్దకు చేరుకున్నాడు. అందుకే తండ్రి అతడిని చేర్చుకుని, విందు ఏర్పాటు చేశాడు. మనం తప్పులు చేస్తుంటాం. అయితే క్షమాపణ వేడుకుని, దేవుడి కృపాసనం వద్దకు చేరుకుంటే అదే గప్ప ధన్యత.



-పి.వాణిపుష్ప

అంతర్వాణి

16 చుక్కలు
2 వరుసలు
2 వచ్చే వరకు
సరి చుక్కలు





సుజాత,పివి.ఎల్
సైనిక్‌పురి
సికిందరాబాద్

## ముగ్గులకు ఆహ్వానం

ముగ్గుల సీజన్ వచ్చేసింది. సంక్రాంతి, న్యూఇయర్ పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడుతున్నారు. ఈ సందర్భంగా చెలి కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది...

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.



- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.గ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

**మా చిరునామా:** ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.

మెయిల్: cheli@vaartha.com



# అంధుల టి20 క్రికెట్ విజేత టీమిండియా!

**బెంగళూరు, డిసెంబరు 17:** అంధుల క్రికెట్‌లో భారత్ జట్టు హ్యాట్రిక్ కప్పు కొట్టేసింది. తొలి సారిగా 2012లో అంధుల టి20 ప్రపంచకప్ టోర్నీనిర్వహించారు. తర్వాత ఐదేళ్లకు 2017లో ఈ టోర్నీని నిర్వహించారు. తాజాగా ఈ ఏడాది నిర్వహించిన అంధుల టి20 ప్రపంచకప్ టోర్నీలో మూడోసారి కూడా టీమిండియా టైటిల్ గెలిచింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను భారత జట్టు 120 పరుగులతేడాతో ఓడించింది. టాస్ గెలిచిన భారత కెప్టెన్ అజయ్‌కుమార్‌రెడ్డి మరో ఆలోచనలేకుండా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. జట్టునిర్ణీత20 ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 277 పరుగులుచేసింది. అదిలోనే రెండు వికెట్లుకోల్పోయినా భారీ స్కోరు చేసింది. డి వెంకటేశ్వరరావు 10 పరుగులుచేసి వెనుదిరిగాడు. లలిత్‌మీరా డకౌట్ అయ్యాడు. 29 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన భారత జట్టునుసునీల్‌ఆమేష్, కెప్టెన్ అజయ్‌కుమార్‌రెడ్డిలు ఆదుకున్నారు. మూడో వికెట్‌కి రికార్డుస్థాయిలో 248 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. ఈ క్రమంలో ఇద్దరూ సెంచరీలుచేసి నాటౌట్‌గా నిలి చారు. సునీల్‌రమేష్ 63బంతుల్లో 136 పరుగులు చేయగా కెప్టెన్ అజయ్‌కుమార్‌రెడ్డి 50 బంతుల్లో 100 పరుగులుచేసాడు. ఎక్స్‌ట్రాలరూపంలో 31 పరుగులు అదనంగా లభించాయి. 278 పరుగుల టార్గెట్‌తో బరిలో దిగిన బంగ్లాదేశ్‌జట్టు నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లనష్టానికి 157 పరుగులే చేసింది. జట్టులో సల్మాన్ 66 బంతుల్లో 77 పరుగులుచేసాడు. సెమీఫైనల్‌లో దక్షిణాఫ్రికాను భారత్‌జట్టు 207 పరుగుల భారీతేడాతో ఓడించింది. ఫైనల్‌లో బంగ్లాను 120 పరుగులతేడాతో ఓడించింది.

# నాలుగు వికెట్లు తీస్తే భారత్‌దే విక్టరీ



**ఛతోగ్రామ్:** భారత్ బంగ్లాదేశ్‌లమధ్య జరుగుతున్న తొలిటెస్టు నాలుగోరోజు ఆటముగిసింది. టీమిండియా నిర్దేశించిన 513 పరుగుల లక్ష్యఛేదనలో బంగ్లా నాలుగో రోజు ఆట ముగిసేసరికి 102 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 272 పరుగులుచేసింది. చివరిరోజు ఆదివారం బంగ్లా విజయానికి ఇంకా 241 పరుగుల

## తొలిటెస్టులో తడబడుతున్న బంగ్లా

అవసరం కాగా భారత్‌మరో నాలుగు వికెట్లు తీస్తే విజయం సాధిస్తుంది. ప్రస్తుతం క్రీజులో కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ 40 పరుగులు, మెహిదీ హసన్‌మిరాజ్ తొమ్మిదిపరుగులతో ఉన్నారు. తొలిటెస్టుమ్యాచ్ ఆడుతున్న బంగ్లా ఓపెనర్ జకీర్‌హసన్ 100 పరుగులుచేసి తొలిసెంచరీకొట్టాడు. మరో ఓపెనర్ నజ్ముల్ షాంటో 67తో కలిసి తొలివికెట్‌కు 124పరుగులు జోడించాడు. అయితే భారత బౌలర్లు స్వల్ప వ్యవధిలో నజ్ముల్‌తోపాటు యాసిర్ ఆలీ ఐదు వికెట్లను నష్టపోయాడు. కాసేపు లిటన్‌దాస్ 19, ముష్ఫికర్ 23 ఆదుకునే ప్రయత్నం చేసినా టీమిండియా బౌలర్లదెబ్బకు పెవిలియన్‌కు చేరారు. నరుల్‌హసన్‌మూడు పరుగులకే ఘోరంగా విఫలం అయ్యాడు. భారత బౌలర్లలో అక్షర్‌పటేల్ మూడు, ఉమేష్, కుల్దీప్, అశ్విన్‌లు తలోవికెట్‌తీసారు. తొలిటెస్టులో భారత్ విజయానికి చేరువయింది. నాలుగు వికెట్లు తీస్తే టీమిండియాదే గెలుపు. శనివారం 14 ఓవర్ల ఆట మిగిలి ఉంది. స్వల్పవ్యవధిలో ముష్ఫికర్ రహీమ్ 23తోపాటు నురుల్‌హసన్‌లు పెవిలియన్‌కు చేరడంతో బంగ్లాదేశ్ 88 ఓవర్లు ముగిసేసరికి ఆరువికెట్లనష్టానికి 238 పరుగులుచేసింది. ఇంకా 275 పరుగులు సాధించాల్సి ఉంది. అందుకే భారత్‌కు విజయావకాశాలుపెరిగాయి.

# ఐపిఎల్ అన్‌సోల్డ్ హీరోలకు పాక్‌లో డిమాండ్!




**న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే అత్యంత క్యాష్‌రిచ్‌లీగ్ అయిన ఐపిఎల్‌లో ఎవరూ వద్దనుకున్న ఆటగాళ్లు పిఎస్‌ఎల్‌లో హాట్‌కేకుల్లా అమ్ముడుపోతున్నారు. గత ఏడాది ఐపిఎల్ వేలంలో అమ్ముడుపోని ఆటగాళ్లు పిఎస్‌ఎల్‌లో మాట్‌కేకుల్లా అమ్ముడుపోయారు. వయసు మీదపడుతున్నా తనలో పదును తగ్గలేదని నిరూపిస్తున్న స్పిన్నర్ ఇమ్రాన్ తాహిర్‌ప్రస్తుతం ఆతని వయసు 43 సంవత్సరాలు గత ఏడాది ఐపిఎల్‌వేలంలో తాహిర్‌ను ఎవరూ కొనుగోలు చేయలేదు. సాధారణంగా సీనియర్లను కొనుగోలుచేసే చెన్నై కూడా ఆసక్తి చూపించలేదు. అయితే పిఎస్‌ఎల్‌లోమాత్రం ఆతడిని కరాచీ కింగ్స్ ప్లాటినం కేటగిరీలో తీసుకుంది. ఈ జట్టులో షోయబ్‌మాలిక్, హైదర్ ఆలీ, ఇమాద్ వాసిం తదితరులతో కలిసి తాహిర్ ఆడుతున్నాడు.ఐర్లాండ్ లెఫ్ట్‌హ్యాండ్ పేసర్ జోష్ లిటిల్‌ను కూడా ఐపిఎల్‌లో గత ఏడాది అన్‌సోల్డ్ హీరోగానే మిగిలాడు. అయితే 2023 పిఎస్‌ఎల్ డ్రాఫ్ట్‌లోమాత్రం ఆతడిని ప్లాటినం విభాగంలో ముల్తాన్ సుల్తాన్స్ జట్టు తీసుకుంది. ఇదే విభాగంలో దక్షిణాఫ్రికా స్టార్ డేవిడ్‌మిల్లర్‌ను కూడా ఈజట్టు తీసుకుంది. ఐపిఎల్‌లో ఎవరూ కొనుగోలు చేయకపోయినా చెన్నై జట్టులో జోష్ లిటిల్‌నెట్‌బౌలర్‌గా సేవలందించాడు. టి20 ప్రపంచకప్‌లో కూడా రాణించడంతో ఐపిఎల్‌మినీ వేలంలో మంచి ధర లభించే చాన్స్ ఉంది. టి20 క్రికెట్‌లో జేమ్స్ విన్స్ రాణిస్తున్నాడు. ఇంగ్లండ్ బ్యాటర్‌పై ఐపిఎల్ ఫ్రాంచైజీలు ఆసక్తిచూపించలేదు. అయితే పిఎస్‌ఎల్‌లో మాత్రం మంచి డిమాండ్ ఉంది. కరాచీ కింగ్స్ జట్టు ఆతడిని డైమండ్ కేటగిరీలో తీసుకుంది. జేమ్స్ ఫుల్లర్‌ను కూడా ఇదేవిభాగంలో జట్టులోకి తీసుకుంది. ఆఫ్ఘనిస్తాన్ లెగ్‌స్పిన్నర్ ముజీబుర్ రెహ్మాన్ అంతకు ముందు ఐపిఎల్‌లో ఆడాడు. పంజాబ్‌కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లతరఫున పర్వాలేదనిపించాడు.
అయితే 2022మెగావేలంలో ఆతడిని ఎవరూకొనుగోలుచేయలేదు. పిఎస్‌ఎల్‌లో మాత్రం పెషావర్ జల్మీజట్టు ఆతడిని డైమండ్ కేటగిరీలో తీసుకుంది. జట్టులో బాబర్ ఆజమ్ వాహబ్ రిజాయ్‌వంటి పాక్‌స్టార్లుకూడా ఉన్నారు. రహ్మానుల్లా గుర్బాజ్‌నుకూడా ఐపిఎల్‌లో ఎవరూ కొనుగోలు చేయలేదు. చివరిక్షణంలో గుజరాత్ టైటాన్స్ గుర్బాజ్‌నుతీసుకుంది. ఒక్కమ్యాచ్‌కూడా ఆడలేదు. బెంచ్‌కే పరిమితం అయ్యాడు. టి20 వరల్డ్‌కప్‌లో పర్వాలేదనిపించాడు. పిఎస్‌ఎల్ డ్రాఫ్ట్‌లో ఆతడిని ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టు ప్లాటినం కేటగిరీలో తీసుకుంది.



# గోల్‌కీపర్‌పై మెటల్‌బకెట్‌తో దాడి

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియాలో జరుగుతున్న ఎలీగ్ మెన్‌సాకర్‌లీగ్‌లో అపశృతి దొర్లింది. లీగ్‌లోభాగంగా మెల్‌బోర్న్‌సిటీ, మెల్‌బోర్న్ విక్టరీ జట్లమధ్య జరిగిన మ్యాచ్‌లో ఘర్షణ జరిందీ. గ్రౌండ్‌లోకి చొచ్చుకొచ్చిన అభిమానులు మెల్‌బోర్న్‌సిటీ గోల్‌కీపర్ టామ్ గ్లోవర్‌పై బకెట్‌తో దాడికి పాల్పడారు. దానితో టామ్‌గ్లోవర్‌తలనుంచి రక్తం కారింది. నిర్వాహకులు మ్యాచ్‌ను రద్దుచేయాల్సి వచ్చింది. మ్యాచ్ 1:0తో మెల్‌బోర్న్‌సిటీ ఆధిక్యంలో ఉన్న దశలో ఈ ఘటన జరిగింది. 20 నిమిషాల్లోనే మెల్‌బోర్న్‌సిటీ గోల్‌చేయడంతో ప్రత్యర్థిజట్టు ఫాన్స్‌కు నచ్చలేదు. గోల్‌కీపర్ టామ్‌గ్లోవర్ తొండిగా ఆడుతున్నాడంటూ మొదటినుంచి అరుస్తూవచ్చారు. ఇంతలో గోల్ నమోదుకావడంతో మెల్‌బోర్న్ విక్టర్స్ అభిమానుల్లో ఆగ్రహావేశాలు చెలరేగాయి. రిఫరీ అడ్డుకుంటున్నా తోసి మెటల్ బకెట్‌తో గోల్‌కీపర్ టామ్‌గ్లోవర్‌పై దాడిచేసారు. తలకు గట్టిగా తగలడంతో రక్తం కారింది. వెంటనే అప్పటికప్పుడు మ్యాచ్‌ను రద్దుచేసి గోల్‌కీపర్‌ను ఆసుపత్రికి తరలించారు. గోల్‌కీపర్‌పై దాడిని ఫుట్‌బాల్ ఆస్ట్రేలియా తీవ్రంగా ఖండించింది. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.



## ఫైనల్స్‌కు ముందు

# ఫ్రాన్స్‌కు భారీ షాక్

## వైరల్ ఫ్లూతో మరో ముగ్గురు ఆటగాళ్లు దూరం

**దోహా:** ఖతార్‌లో జరుగుతున్న ఫిఫా ప్రపంచకప్ ఫైనల్స్‌కు చేరేముందు ఫ్రాన్స్‌కు షాక్‌మీద షాక్‌లు తగులుతున్నాయి. సెమీఫైనల్‌కు ముందే కొందరు ఆటగాళ్లు అనారోగ్యంతో జట్టుకు దూరం అయ్యారు. ఇపుడు అర్జంటీనాతో ఫిఫా వరల్డ్‌కప్ ఫైనల్ ఆడేందుకు ముందే జట్టులోని మరో ముగ్గురు అనారోగ్యం పాలయ్యారు. దీనితో ఆ జట్టు అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఫ్రాన్స్ ఆటగాళ్లలో రఫేల్ వారానే, ఇబ్రహీం కొనాటే, కింగ్స్‌లీ కోమన్‌ముగ్గురిలో వైరల్‌ఫ్లూ లక్షణాలు కనిపించాయి. దీనితో వాళ్లప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదు. వైరల్‌ఫీవర్ లక్షణాలతో కోమన్ ఇప్పటికే ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదని ఫ్రెంచ్‌ఫుట్‌బాల్ ఫెడరేషన్ వెల్లడించింది. మొరాకోతో ఫ్రాన్స్ ఆడిన సెమీఫైనల్‌లోకూడా కోమన్‌ను సబ్‌స్టిట్యూట్‌గా పంపాలని మేనేజర్ డిడియర్ డెస్‌ఛాంప్స్ అనుకున్నాడు. కానీ ఈ సబ్‌స్టిట్యూషన్‌ను ఉపయోగించుకోలేదు. అయితే వరానే కొనాటేల అనారోగ్యం మాత్రం డెస్‌ఛాంప్స్‌కు తలనొప్పిగా మారింది. వీళ్లిద్దరూ ఫ్రాన్స్ మిడ్‌ఫీల్డ్‌లో కీలకమైన ఆటగాళ్లు. మరో ప్లేయర్ డాయట్ ఉపామెకానో కూడా అనారోగ్యంతో జట్టుకు దూరం కావడంతో సెమీఫైనల్‌లో ఆతనిస్థానంలో కొనాటే రంగంలోకి దిగి అద్భుతంగా రాణించాడు. అంతకుముందే ఫ్రాన్స్ మిడ్‌ఫీల్డ్‌లో కీలకమైన ఆటగాడు ఆడ్రియన్ రాబియాట్‌కూడా అనారోగ్యంతో జట్టుకుదూరం అయ్యాడు. దీనిపై ఫ్రాన్స్ ఫార్వార్డ్ రాండల్ కోలోలోమోనీ మాట్లాడుత జట్టు ఆటగాళ్ల మధ్య ఫ్లూ వంటి వ్యాధి వ్యాపిస్తున్నట్లు తెలుస్తోందన్నాడు. కీలకమైన ఆటగాళ్లు అనారోగ్యం పాలుకావడంతో ఫ్రాన్స్ విజయావకాశాలపై ప్రభావంచూపిస్తోంది. అర్జంటీనావంటి బలమైనజట్టుతో ఫైనల్స్‌కుముందు ఫ్రాన్స్‌కు ఈ సమస్య పెద్ద భూతంలా కనిపిస్తోంది.

## భారత్‌నుంచి తరలిపోనున్న వన్డేప్రపంచకప్?

International Cricket Council

**న్యూఢిల్లీ:** వన్డే ప్రపంచకప్ 2023 వచ్చే ఏడాది అక్టోబరు నవంబరుమధ్య జరగాల్సి ఉంది. ఈ మెగా టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. మ్యాచ్‌లను ప్రత్యక్షంగాచూసే అవకాశం లభిస్తోందని ఫ్యాన్స్ హర్షం వ్యక్తంచేస్తుంటే ఐసిసి మాత్రం వన్డేప్రపంచకప్ ఆతిథ్యం భారత్‌నుంచి తప్పిస్తోందని తెలుస్తోంది. భారత ప్రభుత్వానికి పన్నులచెల్లింపు విషయమై ఇందుకు కారణమని తెలుస్తోంది. భారత ప్రభుత్వంనుంచి ఈ టోర్నీకి పన్ను మినహాయింపు పొందాలని ఐసిసిసి భారత్‌లోని బిసిసిఐని కోరింది. టోర్నీకి ఆతిథ్యం ఇచ్చేదేశాలు ఆదేశ ప్రభుత్వంనుంచి పన్ను మినహాయింపులు పొందాలనిగతంలో ఐసిసి నిర్ణయం తీసుకుంది. పన్ను చెల్లింపుల్లో తాము ఏమీ చేయలేమని, అవసరమైతే టోర్నమెంట్‌ను భారత్‌లోకాకుండా ఇతరత్రా నిర్వహించుకోవచ్చని ఐసిసికి బిసిసిఐ తెలియజేసిందని వినిపిస్తోంది. 2016 టి20 ప్రపంచకప్ భారత్‌లోజరిగింది. అప్పుడుకూడా భారత ప్రభుత్వం ఐసిసికి పన్ను మినహాయింపులివ్వడానికి తిరస్కరించింది. భారత్‌లో చివరిగా వన్డేప్రపంచకప్ 2011లో జరిగింది. ధోనీ సారథ్యంలోని టీమిండియా విశ్వవిజేతగా నిలిచింది. ఈ వివాదం సత్వరమే పరిష్కారం జరిగితే భారత్‌లోనే ప్రపంచకప్ జరుగుతుంది. లేదంటే వన్డే వరల్డ్‌కప్‌టోర్నీ మరోచోటికి తరలింపు తప్పదు.

# వాణిజ్యం

# టెక్ కంపెనీల్లో పెట్టుబడులపై ఇన్వెస్టర్ల మీనమేషాలు!

**ముంబై, డిసెంబరు 17:** ఈ ఆర్థిక సంవత్సరంలో అత్యంత గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నది ముఖ్యంగా ఐటి రంగమనే చెప్పుకోవాలి. ఈ రంగంలోని చాలా కంపెనీలు భారీ పతనాన్ని చూస్తున్నాయి. ఉద్యోగుల కోత, రాజీనామాల నుంచి ఆదాయం పడిపోవడం వరకు అనేక కష్టాలు ఒక్కసారిగా చుట్టుముట్టాయి. అయితే ఈ ట్రెండ్ ఎంతకాలం ఉంటుంది, టెక్ కంపెనీల భవితవ్యం ఏమిటీ అనేది ఇప్పుడు ఇన్వెస్టర్ల ముందున్న ప్రశ్న. ఇలాంటి గందరగోళం మధ్య దేశంలోని ప్రముఖ టెక్ కంపెనీలైన విప్రో, ఇన్ఫోసిస్, టిసిఎస్ కూడా ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. విప్రో కంపెనీ షేర్లు గత సంవత్సరం డిసెంబర్ 3న రూ.715.20 వద్ద ఉండగా, వాటి విలువ ఈ సంవత్సరంలో దాదాపు 45 శాతం పడిపోయింది. దీంతో ప్రస్తుతం స్టాక్‌ధర దాదాపుగా రూ.394.95 వద్ద ఉంది. అలాగే టిసిఎస్ షేర్ 11.45శాతం, ఇన్ఫోసిస్ షేరు ధర 18.19శాతం మేర క్షీణించి ఇన్వెస్టర్లకు ఆందోళన కలిగిస్తున్నాయి. టెక్ షేర్లకు అంతర్జాతీయ రాజకీయ గ్రహణం పట్టిందని చెప్పుకోవాలి. దీని కారణంగా ఏర్పడిన ద్రవ్యోల్బణంతో అమెరికా, యూరప్ మార్కెట్లు మాంద్యం బారిపడ్డాయి. ఇది భారత్‌తో పాటు అనేక వర్ధమాన దేశాల అభివృద్ధిని, ఆదాయాలను ప్రభావితం చేసింది. ప్రాజెక్టులు తగ్గడం, అధిక అట్రిషన్ కారణంగా మానవ వనరులపై చేస్తున్న పెట్టుబడులు కంపెనీలకు అధిక భారాన్ని మోపుతున్నాయి. ఇది నేరుగా కంపెనీల ఆదాయంపై ప్రభావాన్ని చూపుతోంది. మరీ ముఖ్యంగా అమెరికా, యూరప్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుత సంవత్సరం ఐటి ఇండెక్స్ చాలా పేలవమైన పనితీరును కనబరిచింది. బిఎస్‌ఇ ఐటి ఇండెక్స్ 22.58శాతం, నిఫ్టీ ఐటి ఇండెక్స్ 24.54శాతం తగ్గడం దాని పనితీరుకు అద్దం పడుతోందని నిపుణులు అంటున్నారు. అయితే ఇలాంటి సమయంలో ఐటి రంగంలోని షేర్లపై అసలు పెట్టుబడులు పెట్టాలా?వద్దా? అనే గందరగోళంలో రిటైల్ ఇన్వెస్టర్లు ఉన్నారు. కానీ చాలా మంది మాత్రం మాంద్యం కారణంగా పడిపోయిన ఐటి షేర్లను తక్కువ ధరలకు కొనుగోలుచేయడంపై నిశితంగా పరిశీలిస్తున్నారు. డాలరుతో మారకంలో రూపాయి విలువ పడిపోవడం ఐటి రంగానికి కొంత ఆర్థికంగా ఆదాయాన్ని పెంచుతోంది. ప్రస్తుతం పరిస్థితులు ఆందోళనకర స్థాయిలకు పడిపోలేదు కాబట్టి దేశీయ ఐటి స్టాక్స్ తిరిగి పుంజుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. అయితే విప్రో, టిసిఎస్, ఇన్ఫోసిస్ కంపెనీలు మంచి పోర్ట్‌ఫోలియో స్టాక్స్ కావడంతో నూతన సంవత్సరం ఇవి తిరిగి గాడినపడవచ్చని ప్రాథమికంగా మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఇన్ఫోసిస్‌కు రూ.1,750 టార్గెట్ ధర, టిసిఎస్‌కు రూ.4,650-5,050వరకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.



# ఫ్లిప్‌కార్ట్‌కు నోటీసులు..

**ముంబై, డిసెంబరు 17:** ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్‌లో యాసిడ్ అమ్మకాలను సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సిసిపిఎ) ప్రశ్నించింది. దీనికి సంబంధించి వచ్చే ఏడు రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని స్పష్టం చేసింది. రెండు రోజుల క్రితం ఢిల్లీలోని ద్వారకలో బాలికపై యాసిడ్ దాడి జరిగింది. యాసిడ్ దాడికి పాల్పడిన యువకుడు ఫ్లిప్‌కార్ట్ నుంచి యాసిడ్‌ను కొనుగోలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. గతంలో ఫ్లిప్‌కార్ట వేదికపై ఓ యువకుడికి యాసిడ్ విక్రయించినందుకు ఢిల్లీ మహిళా కమిషన్ నోటీసులు జారీచేసింది. ఫ్లిప్‌కార్ట్‌లో యాసిడ్ విక్రయిస్తున్నట్లు విన్న ఢిల్లీ పోలీసులు నోటీసు కూడా జారీచేశారు. "ఢిల్లీలో యాసిడ్ దాడి జరిగింది. ఈ దాడి కోసం ఫ్లిప్‌కార్ట నుంచి యాసిడ్ కొనుగోలు చేసినట్లు సమాచారం అందింది" అని నోటీసులో పేర్కొన్నారు. ఫ్లిప్‌కార్ట్‌లో యాసిడ్ తక్షణమే, ఎటువంటి పరిమితి లేకుండా అందుబాటులో ఉందని సమాచారం వెలుగులోకి వచ్చింది. ఈ యాసిడ్ సులభంగా లభ్యం కావడం వినియోగదారులకు చాలా ప్రమాదకరం, సురక్షితం కాదు అని సిసిపిఎ నోటీసుల్లో పేర్కొంది. ఏడు రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని స్పష్టం చేసింది. అందుకు సంబంధించిన పత్రాలను కూడా అందించాలని కోరింది. ముసుగులు ధరించిన ఇద్దరు యువకులు బాలికపై యాసిడ్ దాడి చేసిన ఘటన ఢిల్లీలో చోటు చేసుకుంది. బాలిక ఇంటి నుంచి పాఠశాలలకు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు.




# కళ తగ్గిన బులియన్ మార్కెట్



**ముంబై, డిసెంబరు 17:** వరుసగా రెండో రోజు బంగారం, వెండి ధరలు తగ్గాయి. శనివారం ఉదయం వరకు నమోదైన ధరల ప్రకారం, దేశంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.49,700లుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.54,220గా ఉంది. 22క్యారెట్ల బంగారంపై రూ.290 మేర తగ్గగా, 24 క్యారెట్లపై రూ.310 మేర తగ్గింది. వెండి కిలో ధర రూ.1300 మేర తగ్గి ఊ.72,500లకు చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.49,850లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర 10 గ్రాములకు రూ.54,380గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.49,700, 24 క్యారెట్ల ధర రూ.54,220లుగా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.50,450గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,040గా కొనసాగుతోంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.49,700లు ఉండగా, 24 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.54,220గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.49,750 ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,280గా ఉంది. కేరళలో 22 క్యారెట్ల ధర రూ.49,700లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,220గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.49,700లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,220గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.49,700లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,220లుగా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర రూ.49,700లుగా నమోదు కాగా, 24 క్యారెట్ల ధర రూ.54,220లుగా ఉంది. అదేవిధంగా ఢిల్లీలో కిలో వెండి ధర రూ.69,500లుగా ఉండగా, ముంబైలో కిలో వెండి రూ.69,500లుగా ఉంది. చెన్నైలో కిలో వెండి ధర రూ.72,500, బెంగళూరులో రూ.72,500, హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.72,500, విజయవాడలో 72,500 రూపాయలుగా, విశాఖపట్నంలో 72,500 రూపాయలుగా నమోదయ్యాయి.

# పన్ను పరిమితి పెంచాలన్న అసోచామ్




**ముంబై, డిసెంబరు 17:** మరి కొద్ది నెలల్లో కేంద్రం కొత్తబడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. దీనికి సంబంధించిన పనులు ఆయా విభాగాల అధికారులు ప్రారంభించారు. ఆయా రంగాలు తమ బడ్జెట్ రికమండేషన్స్‌ను తెలుపుతున్నాయి. ఈ క్రమంలోనే ఇన్‌కం టాక్స్ ఎగ్జమ్షన్ లిమిట్‌ను కనీసం రూ.5 లక్షలకు పెంచాలని ఇండస్ట్రీ బాడీ అసోచామ్ తన ప్రీ-బడ్జెట్ రికమండేషన్స్‌లో ప్రభుత్వాన్ని కోరింది. దీంతోప్రజల వద్ద డిస్పోజబుల్ ఇన్‌కం మిగిలిపోతుందని, వినియోగం పెరిగి ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని పేర్కొంది. ప్రస్తుతం యేడాదికి రూ.250లక్షల వరకు మొత్తం ఆదాయంపైఆదాయ పన్ను ఎగ్జమ్షన్ ఉంది. అయితే ఒక సంవత్సరంలో మొత్తం ఆదాయం రూ.5 లక్షల వరకు ఉంటే ఆదాయం రూ.5 లక్షలకుపైగా ఎగ్జమ్షన్ పొందవచ్చు. ఆదాయం రూ.5 లక్షలకు మించితే, రూ.2.50 లక్షలు మినహా మిగతా మొత్తంపై పన్ను విధిస్తారు. అసోచామ్ ప్రెసిడెంట్ సుమంత్ సిన్హా విలేకరులతో మాట్లాడుతూ, ఆదాయ పన్ను ఎగ్జమ్షన్ పరిమితిని పెంచడానికి ప్రభుత్వానికి ప్రత్యక్ష, పరోక్ష పన్నులు రెండింటిలో అవకాశం ఇవ్వాలన్నారు. భారత దేశం మేజర్ ఎనర్జీ ప్రొడ్యూసర్‌గా నిలవాలని చూస్తోందని చెప్పారు. దీంతో గ్రీన్ హైడ్రోజన్ ప్రొడక్షన్‌కు సపోర్ట్ చేసేందుకు ఇతర దేశాలు తీసుకుంటున్న చురుకైన చర్యలను భారత ప్రభుత్వం పరిశీలించాలని సూచించారు. ఉద్యోగాల కల్ప, గ్రీన్ ఎకానమీని ప్రోత్సహించడానికి స్థిరమైన, గ్రీన్ ఇండస్ట్రీలపై దృష్టిపెట్టాలని సుమంత్ సిన్హా అన్నారు. మాన్యుఫాక్చరింగ్ సెక్యూరిటీ కంటే ఎకానమీ సెక్యూరిటీ పెద్దదని తెలిపారు. వినియోగంతోపాటు సుస్థిర వృద్ధికి మరో మార్గం పెట్టుబడులను ప్రోత్సహించడమని ఛాంబర్ పేర్కొంది. మాన్యుఫాక్చరింగ్‌లో కొత్త పెట్టుబడులపై విధిస్తున్న 15శాతం కార్పొరేట్ టాక్స్‌ని అన్ని రంగాలకు విస్తరించవచ్చని అసోచామ్ తెలిపింది. అదే విధంగా జిఎస్‌టి లేట్ పేమెంట్‌పై 18 శాతం వడ్డీని 12శాతానికి తగ్గించాలని పేర్కొంది. జరిమానా కింద 18 శాతం వడ్డీరేటు ఎంఎస్‌ఎంఇలకు చాలా ఎక్కువని అభిప్రాయపడింది. 13 సెక్టార్‌లలో సుమారు రూ.2లక్షల కోట్లతో ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్‌ను 2021లో లాంచ్ చేసినట్లు గుర్తుచేసింది. ఈ స్కీమ్‌పై ప్రభుత్వం దృష్టిసారించాలని సూచించింది.

# సిఎన్‌జి ధర మరోసారి పెంపు




**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** దేశ వ్యాప్తంగా కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సిఎన్‌జి) ధరలను పెంచుతున్నట్లు ఇంద్రప్రస్త గ్యాస్ లిమిటెడ్ పేర్కొంది. పెరిగిన ఈ ధరలు శనివారం నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించింది. పెరిగిన ఇన్‌పుట్ ఖర్చులను భరీ చేయడానికి ఈ ధరల పెంపు నిర్ణయం తీసుకున్నట్లు ఇంద్రప్రస్త గ్యాస్ లిమిటెడ్ ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. దీంతో ఢిల్లీకి కేజి సిఎన్‌జి ధర రూ.78.61 నుంచి రూ.79.56కి చేరింది. రెండు నెలల తర్వాత ధరలు మళ్లీ ఇప్పుడు పెరిగాయి. ఇంతకు ముందు అక్టోబర్ నెలలో సిఎన్‌జి ధర కిలోకు రూ.3 పెరిగింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా పశ్చిమ దేశాల మధ్య భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల వలన ప్రపంచవ్యాప్తంగా గ్యాస్ ధరలు ఎక్కువగా ప్రభావితమవుతున్నాయి. అలాగే నోయిడా, ఘజియాబాద్‌లలో కిలో సిఎన్‌జి ధర రూ.81.17 నుంచి రూ.82.12కి పెరిగింది. గురుగావ్‌లో సిఎన్‌జి ధరలు ప్రస్తుతం కిలోకు రూ.87.89గా ఉంది. హైదరాబాద్‌లో సిఎన్‌జి ధర రూ.95గా ఉంది.

# అక్రమ వ్యాపారాలతో ప్రభుత్వానికి నష్టం

**న్యూఢిల్లీ, డిసెంబరు 17:** అక్రమ వ్యాపారాల వలన కేంద్ర ప్రభుత్వ ఖజానా భారీ ఎత్తున నష్టపోయిందని ఒక నివేదిక పేర్కొంది. ముఖ్యంగా పొగాకు ఉత్పత్తులు, ఆల్కహాల్, మొబైల్ ఫోన్లు, ఎఫ్‌ఎంసిజి మొదలగు కీలక రంగాల నుంచి ప్రభుత్వానికి భారీ ఎత్తున నష్టం వాటిల్లుతుంది. ఈ రంగాల్లో అక్రమ వ్యాపారం కొన్నేళ్లుగా జోరుగా సాగుతోంది. ఫిక్కీ-కాస్కేడ్ 2022 నివేదిక ప్రకారం, ప్రభుత్వానికి పన్ను నష్టాలు మూడు రెట్లు పెరిగాయి. చట్టవిరుద్ధమైన, నిషేధిత సిగరెట్ల వ్యాపారం కొన్ని సంవత్సరాలుగా విపరీతంగా వృద్ధి చెందడంతో పాటు, ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద అక్రమ సిగరెట్ మార్కెట్‌గా మారింది. భారత్‌లో అక్రమ సిగరెట్‌ల మొత్తం మార్కెట్ రూ.22,930 కోట్లుగా ఉంటుందని నివేదిక అంచనా వేసింది. అలాగే పొగాకు పరిశ్రమలో అక్రమ మార్కెట్ల కారణంగా ప్రభుత్వ ఖజానా నష్టం 2012లో రూ.6,240 కోట్ల నుంచి 46శాతం పెరిగి ప్రస్తుతం రూ.13,331కి చేరుకుంది. ఇంతకు ముందు 2019-2020లో కేంద్ర ప్రభుత్వం రూ.58,521 కోట్లు నష్టపోయిందని ఫిక్కీ నివేదిక తెలిపింది. ఫిక్కీక్యాస్కేడ్ సలహాదారు పిసి ఝా మాట్లాడుతూ, అంతర్జాతీయంగా లేదా దేశీయంగా అక్రమ రవాణాలు భారీగా పెరిగాయి. దీంతో జిఎస్‌టి, ఇతర పన్ను చెల్లింపుల నుంచి రాబడులు నష్టపోవాల్సి వస్తుంది. అక్రమ వ్యాపారం వల్ల కలిగే భారీ ఆదాయ నష్టాలను ప్రభుత్వం గుర్తించి త్వరగా చర్యలు తీసుకోవాలన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.